THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Eleventh Day of the Fifth Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 26th July, 1986

The House met at Half-past Eight of the Clock.

(Mr. DEPUTY SPEAKER IN THE CHAIR)

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Mr. Deputy Speaker:–All the Papers are deemed to have been laid on the Table of the House.

The following Papers are laid on the Table.

1. Report of the Commission of Inquiry into the causes of opening fire by police at Thimmaipally Thanda, Wanaparthy Taluk, Mahbubnagar on 15-3-1985.

Copy of the Report of the Commission of Inquiry into the causes of opening of fire by Police at Thimmaipally Thanda, Wanaparthy Taluk, Mahbubnagar District on 15th March, 1985 together with the memorandum of the action taken thereon, as required under sub-section (4) of Section 3 of the Commissions of Inquiry Act, 1952.

2. Report of the Commission of Inquiry into the Circumstances Leading to Assault on Pressmen and Advocates by Police at Hyderabad on 7-3-1985.

Copy of the Report of the Commission of Inquiry into the circumstances leading to assault on Pressmen and Advocates by Police at Hyderabad on 7th of March'84 together with the Memorandum of the action taken thereon, as required under sub-section (4) of section 3 of the Commissions of Inquiry Act, 1952.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

3. Andhra Pradesh Public Employment (Regulation of Conditions of Service) Ordinance, 1983.

Copies of rules issued in :

1. G.O. Ms. No. 213, Fin. & Plng. (Fin. Wing) Deptt. D/13-7-83.
2. G.O. Ms No. 239, Fin. & Plng. (Fin. Wing) Deptt., D/23-8-83.
3. G.O. Ms. No. 261, Fin. & Plng. (Fin. Wing) Deptt., D/5-9-83.

as required under sub-section (4) of Section 3 of the Andhra Pradesh Public Employment (Regulation of Conditions of Service) Ordinance, 1983.

4. Andhra Pradesh Administrative Tribunal.

Copy of the order issued in G.O. Ms. No 215, Fin & Plng. (Fin. Wing) Deptt., D/14-7-86 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal as required under clause (5) of article 371-D of the Constitution of India.

5. ANDHRA PRADESH ADMINISTRATIVE TRIBUNAL

Copies of orders issued in G.O.Ms. No. 172, P.R. and R.D. Deptt., D/ 17-4-86 and G.O.Ms. No. 272, P.P and R.D. Deptt., D/ 13-6-86, annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal as required under clause (6) of article 371-D of the Constitution of India.

6. ANDHRA PRADESH COOPERATIVE SOCIETIES ACT, 1964.

Copy of the amendment to the Andhra Pradesh Cooperative Societies Rules, 1964, issued in G.O.Ms. No. 95, F and A (Coop-IV) Deptt, D/ 22-2-1986, and published in the Rules supplement to Part-II of the Gazette extraordinary of Andhra Pradesh, Dated 6-3-1986 as required under sub-section (2) of section 130 of the Andhra Pradesh Cooperative Societies Act, 1964

7. ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES ACT, 1964.

Copy of the amendment to the Andhra Pradesh Cooperative Societies Rules, 1964 issued in G.O.Ms.No 102, F andA (Coop.IV) Deptt, D/ 27-2-1985 and published in the rules supplement to Part-II of Gazette extraordinary of Andhra Pradesh D/ 10-3-1986, as required under sub-section (2) of Section 130 of the Andhra Pradesh Cooperative Societies Act, 1964.

8. NINTH ANNUAL REPORT OF THE A.P.STATE SEEDS DEVELOPMENT CORPORATION LIMITED FOR 1984-85.

Copy of the Ninth Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation, Ltd, for the year 1984-85 together with Audit Report and the comments of the Comptroller and Auditor-General of India thereon, in compliance with the provisions of section 619-A (3) of the Indian Companies Act, 1956.

9. Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualification Act, 1953

Copy of the notification containing the Andhra Pradesh Medical Attendance Rules applicable to Ministers, Speaker, Deputy Speaker Chief Whip or Whip in the Legislative Assembly or Parliamentary Secretary and members of Legislative Assembly and members of their families which have been re-issued in G.O.Ms.No. 368, G.A. (Elecs.A) Deptt. D/5-7-86 and published in the Andhra Pradesh Gazette, Rules Supplement to Part-I extraordinary, D/8-7-86, as required under sub-section (3) of Section 13 of the Andhra Psadesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953.

10. Annual Report of the A.P. Handicrafts Development Corporation Limited, For 1981-82.

Copy of the First Annual Report of the Andhra Pradesh Handicrafts Development Corporation Limited, for the year 1981-82 in compliance with the provisionrs of section 619-A (3) of the Companies Act, 1956.

11. Andhra Pradesh Administrative Tribunal.

Copies of Orders issued in G.O.Ms.No. 332, M&H. D/15-5-86 G.O.Ms. No. 422, M&H.D/ 1-7-86 and G. O. Ms. No. 423, M&H. D/ 1-7-86, annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of article 371-D of the Constitution of India.

12. A. P. Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.

Copy of the amendment issued to the rules of admission to the Post Graduate Courses in the Medical College in the State, issued in G.O.Ms.No. 104, M & H D/ 6-2-1986, as required under Section 15 (2) of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Act, 1983.

13. A.P. Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act 1983.

Copy of the Revised Rules relating to selection of candidates for admission to first year B.Sc. (Nursing) Course issued in G.O.Ms. No. 759, M&H. D/25-10-84, as required under section 15 (2) of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Act, 1983.

14. A.P. Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.

Copy of the amendment to the rules for admission to the B.Sc. (Nursing) Course as amended in G.O.Ms.No. 466, M&H D/22-8-85, and published in rules supplement to Part-I of the Andhra Pradesh Gazette D/ 17-10-1985, as required under Section 15 (2) of the Andhra Pradesh Educational Institutions (Regulations of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.

## GOVERNMENT BILLS

1. The Andhra Pradesh Vaidya Vidhana Parishad Bill, 1986.

The Minister for Education (Sri G. Muddu Krishnama Naidu):- Sir, with your permission on behalf of Minister for Medical and Health:—I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Vaidya Vidhana Parishad Bill, 1986."

Mr. Dy. Speaker:—Motion moved.

(Pause)

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Vaidya Vidhana Parishad Bill, 1986."

The Motion was adopted and the Bill was introduced.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):—అధ్యక్షా, ఈ హెల్త్ బిల్, వున్నప్పుడు మినిష్టర్ గారు లేకుండా, యింకొక మినిష్టర్ గారు మూవ్ చేయడం, మీరు పర్మిషన్ యివ్వడం అనేది సరికాదు. బిల్ వున్నప్పుడు బిల్లును పైలట్ చేయవలసింది సంబంధిత మంత్రిగారు. లేనిచో సంబంధిత మంత్రి సభను నిర్లక్ష్యం చేసినట్లు అవుతుంది. మీరు పర్మిషన్ యివ్వడం సమంజసం కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—మినిష్టర్ గారు రిక్వెస్ట్ చేసిన దాని మీద నేను పర్మిషన్ యివ్వడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా, బిల్లును మూవ్ చేసేటప్పుడు, రిక్వెస్ట్ అంటే ఎలా ఒప్పుకుంటాము? బిల్లును పెట్టడంలోనే యింత నిర్లక్ష్యం చేయడం అనేది ; బిను నిర్లక్ష్యం చేసినట్లు కాదా?

రెవిన్యూ మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి) :—అధ్యక్షా, ఇది బిల్ ఇంట్రడక్షన్ మాత్రమే. కన్సిడరేషన్ స్టేజిలో మంత్రిగారు వస్తారు.

2. The Andhra Pradesh Medical Pracetitioners Registration (Amendment) Bill, 1986."

The Minister for Education (Sri G. Muddu Krishnama Naidu):—Sir, with your permission on behalf of Minister for Medical and Health:—I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 1986."

Mr. Dy. Speaker :—Motion moved.

(Pause)

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 1986."

The Motion was adopted and the Bill was introduced.

3. The Andhra Pradesh Urban Areas (Development) Amendment Bill, 1986.

The Minister for Commercial Taxes (Sri P. Ashok Gajapathi Raju):—Sir, with your permission, on behalf of Minister for Municipal Administration:—I beg to move :

"That leave be granted to introduce The Andhra Pradesh Urban Areas (Development) Amendment Bill, 1986."

Mr. Dy. Speaker:—Motion moved.

(Pause)

The question is:

"That leave be granted to introduce The Andhra Pradesh Urban Areas (Development) Amendment Bill, 1986."

The Motion was adopted and the Bill was introduced.

4. The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1986.

The Minister For Commercial Taxes (Sri P. Ashok Gajapathi Raju):—Sir, with your permission, on behalf of Minister for Municipal Administration:—I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1986. "

Mr. Deputy Speaker :-Motion moved.

(Pause)

The question is:

"That leave be granted to introduce The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1986."

The motion was adopted and the Bill was introduced.

శ్రీ సి. నర్సిరెడ్డి :—అధ్యక్షా, డిస్క్రిషనరీ పవర్ అంటూ ఆన్ బిహాఫ్ అంటూ ఎంతమందికి పర్మిషన్ ఇస్తారు మీరు. ఏదయినా యివ్వడంలో అర్థం వుండాలి. ఒక మంత్రిగారికి బదులు మరో మంత్రిగారికి, ఇలా అందరికి పర్మిషన్ యివ్వడం అనేది సభను నిర్లక్ష్యం చేసినట్లు అవుతుంది.

(ఇంటరప్షన్స్)

సభ అంటే మంత్రి గారికి గౌరవం ఉందా ? లేదా ? కన్సిడరేషన్ అప్పుడు మంత్రిగారు వుంటారు సరే, ఒప్పుకుంటాము. కానీ..

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్షా, మీరు రూల్స్ చెబుతారు. మొన్న బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో 'శనివారం నాడు వద్దండి, అవసరం అయితే మరొక రెండు రోజులు పెట్టుకుందాము' అని చెప్పాను. చాలామంది మెంబర్స్ శనివారం నాడు సెషన్ వుండదు కాబట్టి తమ కాన్స్టిట్యుయెన్సీలలో ప్రోగ్రామ్స్ పెట్టుకున్నారు. ముఖ్యమంత్రిగారు, శ్రీనివాసులు రెడ్డిగారు శనివారం కూడా వుండాలని పట్టుపట్టారు. అందువల్ల ఒప్పుకోవడం జరిగింది. క్యాబినెట్ మంత్రులందరూ, 'ఓపెనింగ్ లకూ, క్లోజింగ్ లకూ' వారి వారి ప్రోగ్రామ్స్ ప్రకారం దేశం మీదకు పోయినారు. సభ్యులు మాత్రం తమ కాన్స్టిట్యుయెన్సీలలో వున్న ప్రోగ్రామ్స్ మానుకొని సభలో కూర్చోవలసి వచ్చింది. ఇది ఏమి ఔచిత్యం ?

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్) :—అధ్యక్షా, హౌస్ను ఆర్డర్లో చేయండి.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-I) :—అధ్యక్షా, మా కాన్స్టిట్యుయెన్సీలో హాస్పిటల్ను ఓపెన్ చేస్తూ ఉంటే మంత్రిగారు వెళ్ళడం జరిగింది, కానీ నేను మానుకున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మంత్రి గారు మరొక మంత్రిగారిని ఆన్ బిహాఫ్ ఆఫ్ అంటూ డెలిగేట్ చేయవచ్చు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, ఒక మంత్రికి పర్మిషన్ ఇచ్చేది ఎప్పుడంటే, ఎక్స్‌ట్రార్డినరీ సర్కమ్‌స్టాన్సెస్‌లో. ఊరేగింపులకు, ఘన స్వాగతాలకు వెళ్లడానికి కాదు. సెషన్ జరుగుతున్నప్పుడు పర్మిషన్ యివ్వడంలో ఔచిత్యంలేదని అంటున్నాను. ఎమర్జెన్సీ ఏమిటి? గుంటూరు జిల్లాలో హాస్పిటల్‌ను ఓపెన్‌చేస్తూ వుంటే, హౌస్‌ను నెగ్లక్టు చేసి వెళ్ళడానికి ఏ విధంగా అనుమతించారు ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—నా డిస్క్రిషనరీ పవర్స్ మీద యిచ్చాను. The Minister or any other Minister on his behalf can move the Bill.

Sri Kudupudi Prabhakara Rao :—That is 'provided he is absent because of some emergency.' But the Member says, he has gone to Guntur in an 'opening ceremony' of a hospital.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :—అధ్యక్షా, ఇది మొదటిసారి కాదు. ముఖ్యమంత్రిగారి క్వశ్చన్ వుండగా, ఇంతకుముందు కూడా నారాయణగూడాలో యినాగరేషన్ ఫంక్షన్ పెట్టుకొని వచ్చారు. మేము హౌస్‌లో ఆ సందర్భంగా రెయిజ్ చేసిన తరువాత కూడా, యివాళ ఆబ్సెంట్ అయితే ఎలా? మొన్న, ఈరోజు ఆదేరకంగా వారు చేశారు.

శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా, గవర్నమెంట్ బిల్స్ కోసం, మా ప్రతిపక్షాలవారు అందరమూ వచ్చి కూర్చున్నాము. ఈరోజు మా ప్రశ్నలు ఏమీ లేకపోయినప్పటికీ కేవలం బిల్స్ పాస్‌చేయడానికి గాను వచ్చి కూర్చున్నాము. కానీ మంత్రులు లేరు.

శ్రీ యస్. రాఘవరెడ్డి (నక్రికల్) :—అధ్యక్షా, రూల్‌లో వుంది కనుక, చేస్తాము అంటే ఉపయోగం లేదండీ. పరిస్థితులను కూడా తమరు గమనించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మీరు కూర్చొని చెప్పేది వినండి. మాకు వున్న డిస్క్రిషనరీ పవర్స్‌ను బట్టి అలా చేయవచ్చు.

శ్రీ యస్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, మీ పవర్స్‌ను నేను ప్రశ్నించడం లేదు. మీరు శాసనసభ గౌరవం చూడండని అంటున్నాను. వారికి శాసనసభ కంటే ఓపెనింగ్‌లు ఎక్కువ అని సభ్యులు అనుకోవడానికి అవకాశం వుంటుంది. శనివారం శలవు అనుకొని ప్రోగ్రామ్స్ ఫిక్స్ చేసుకున్నాము. తరువాత శలవు లేదు అంటే ఎంతవరకు సమంజసం ?

( ఇంతలో వైద్య శాఖామాత్యులు సభలో ప్రవేశించారు)

శ్రీ నర్రా రాఘవరెడ్డి: మంత్రిగారు ఉన్నారండి తెరనడం విచిత్రం.

8.40 a.m. శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) — మంత్రిగారు హాస్పిటల్ ఇనాగరేషన్‌కి మీ పర్మిషన్ తీసుకొని వెళ్ళారు. ఆ హాస్పిటల్స్ అసలు డాక్టర్స్ లేని హాస్పిటల్స్. గత సంవత్సరం ఓపెన్ చేసిన హాస్పిటల్స్ అన్నీ డాక్టర్స్ లేని హాస్పిటల్సే. డాక్టర్స్ లేని హాస్పిటల్ ఇనాగరేషన్ చేయడానికి మంత్రి గారు వెళ్ళడం ఈ హౌస్‌ని విస్మరించడం అంటే హౌస్‌కి ఇచ్చే ఇంపార్టెన్స్ ఏమిటి?

( ఇంటరప్షన్స్)

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు — గౌరవ వైద్య శాఖామాత్యులు వారు చేసుకొన్న ప్రోగ్రామ్‌కి వెళ్ళడానికి పర్మిషన్ కోరారు. సభా కార్యక్రమాల అజెండా మార్పు జరిగినందువల్ల వారు ఇక్కడ ఉండవలసిన అవసరం ఉంది. ముందు ప్రోగ్రాము వేసుకొని ఉన్నా కేన్సిల్ చేసుకొని ఉండవలసింది. మీ పర్మిషన్ తీసుకోవడం ఇంకొకరిని బిల్లు ప్రవేశపెట్టమనడం వారికి అనుమతి ఇవ్వడం జరిగింది. అందుచేత ప్రోగ్రామ్ కేన్సిల్ చేసుకొని ఉండరు. కాని ఏమాత్రమూ కోఆర్డినేషన్ జరగలేదు. మళ్ళా సాక్షాత్తూ మంత్రిగారు వచ్చారు. ఈ సభ యొక్క కార్యక్రమాల గురించి, మంత్రులు ఇచ్చేటటువంటి నోటీసులు గురించి అంత చులకనగా మంత్రిగారు తెరని క్లియర్ తరపున చెప్పడం, వారి బిల్లు మరొకరికి అనుమతి ఇవ్వడం మళ్ళా మంత్రిగారు సాక్షాత్తూ ప్రత్యక్షం కావడం ఇవి సభా కార్యక్రమాల పట్ల వన సెక్రెటేరియట్ లోనో లేకపోతే మీ దగ్గర ఆఫీసులోనో ఏదో లోపం జరగడం తప్ప ఇది ఏమీ బాగాలేదు.

వైద్యశాఖ మంత్రి (డాక్టర్ ఎమ్.ఎస్.ఎస్. కోటేశ్వరరావు): మా నియోజక వర్గములో ఫైర్ ఏక్సిడెంట్ జరిగింది. ఆ ఫైర్ విక్టిమ్స్‌కి ప్రభుత్వపరంగా ఇచ్చేటటువంటి ధన సహాయం అందించాలని ఈ వేళ ప్రోగ్రామ్ ఉంది. ఇప్పుడు కాదండి. చాన్నాళ్ళ క్రితం ఫిక్స్ చేశాము. శనివారం, ఆదివారం సభా కార్యక్రమాలు ఉండవనే ఉద్దేశముతో చేసుకోవడం జరిగింది. ఈ వేళ హౌస్‌లో నేను బిల్లు మూవ్ చేయవలసిన అవసరం ఉంది. నిన్న స్పీకర్ గారిని అడగడం జరిగింది. రిటెన్‌గా ఇవ్వడం జరిగింది బిల్లు మూవ్ చేయడానికి ముద్దు కృష్ణమ నాయుడు గారిని కోరడం జరిగింది. దీనికి అనుమతి ఇచ్చారు కనుక తొమ్మిది గంటల ఫ్లయిట్‌లో వెడదాము అనుకొన్నాను హౌస్‌లో ఇట్లా అబ్జెక్షన్ రెయిజ్ చేశారు అంటే అది కేన్సిల్ చేసుకొని వచ్చాను.

5. The Andhra Pradesh Prevention of Dangerous Activities of Boot Leggers, Dacoits, Drug Offenders, Goondas, Immoral Traffic Offenders and Land Grabbers (Amendment) Act, 1986.

The Minister for Home (Sri Vasanta Nageshwara Rao):—Sir' on behalf of Chief Minister I beg to move:

"That The Andhra Pradesh Prevention of Dangerous Activities of Boot Leggers, Dacoits, Drug Offenders, Goondas, Immoral Traffic Offenders and Land Grabbers (Amendment) Bill, 1986, be taken into consideration.

Mr. Deputy Speaker :-Motion moved.

శ్రీ సి. నర్సిరెడ్డి:— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. సాధారణముగా అసెంబ్లీ జరుగుతూ ఉన్నప్పుడు గవర్నమెంట్ పైన కాని, మంత్రులపైన కాని ఏవిధమైన ఆరోపణలు వచ్చినా ఆ ఆరోపణలు గురించి సభకు క్లారిఫికేషన్ ఇవ్వవలసిన సాంప్రదాయం మొదటి నుంచి వస్తూ ఉంది. నిన్న, మొన్న పేపర్స్‌లో నిఘా విభాగం వారు జానారెడ్డిగారి పైన, రామచంద్రారెడ్డిగారి పైన ఒక కన్ను వేసి ఉంచారనే వార్త వచ్చింది. మరి అది నిజమేనా? నిజం కాదా అనేటువంటి విషయం ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ద్వారా సభకు క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. ఇది సాంప్రదాయం. లేకపోతే ప్రజలలో అపోహ, అనుమానం కలుగుతుంది. అది నిజమైతే నిజమని చెప్పాలి, లేకపోతే లేదని చెప్పవలసిన సాంప్రదాయం ఉంది. ముఖ్యమంత్రిగారు ఇప్పుడు వెంటనే కాకపోయిన సభ ముగిసేలోపల క్లారిఫికేషన్ ఇవ్వాలి. అది సరయిన సాంప్రదాయం కాబట్టి మీరు తగిన విధమైన ఆదేశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:—రామచంద్రారెడ్డి గారు సభలో కనపడుతున్నారు, సంతోషం కలిగింది. ఈ వేళ రేపు ఎవరిని నమ్మే పరిస్థితులు లేవు. జానారెడ్డి గారు సభలో లేరు. హౌస్ అరెస్టు లేకపోతే ఇంకేమైనా కావచ్చు గౌరవనీయ హోమ్ శాఖామాత్యులు ఉన్నారు. వారికి ఏమీ జరగకూడదు. లాకప్‌లోకి మాత్రము వారు పోకూడదు. హోమ్ మంత్రి గారు క్లారిఫికేషన్ ఇవ్వాలి. నిన్న పేపర్స్‌లో వారిని గురించి వార్త వచ్చింది. జానారెడ్డిగారు సభలో లేరు. ఏ సభ్యుడు అరెస్టయినా సభాపతికి తెలపడం కంపల్సరి. అపోహాలు ఉన్నాయి కాబట్టి దయచేసి హోమ్ మినిస్టర్ గారిని క్లారిఫై చేయమని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—హోమ్ మినిస్టర్ గారు ఎజెండా ప్రకారం బిల్లు మూవ్ చేశారు. డిస్కషన్‌కి నేను రాంభూపాల్ చౌదరిగారి పేరు పిలిచాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— బిల్లును గురించి చర్చిస్తాము. కాని ఇది సాంప్రదాయం. అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పుడు ఇలాంటి వార్తలు ఏమైనా వస్తే వాటి గురించి క్లారిఫై చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇంతకు

ముందు ముఖ్యమంత్రులు అందరూ చేస్తూ ఉన్నారు. ఎప్పుడూ ఇదే అనవాయితీ ఇప్పుడు ఆ వార్త నిజం అనుకోవాలా, అబద్ధం అనుకోవాలా? ఈ విషయములో ఇంత ప్రచారం జరుగుతున్నప్పటికి ఇక్కడ సభలో ఉండే సభ్యులు దీని గురించి ప్రశ్నించకపోతే రేపు సభ్యులను ప్రజలు ప్రశ్నించే సమస్య ఏర్పడుతుంది. ఆ విధంగా జరగకుండా వాస్తవాలు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు లేకపోతే మధ్యాహ్నం క్లారిఫికేషన్ ఇవ్వమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఇది అవనివ్వండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- గౌరవసభ్యులు పాపం అని ఈ విషయాన్ని సభా దృష్టికి తీసుకువచ్చారు. చాలా ఆవేదన వ్యక్తపరిచారు. అలాంటి అవసరం లేదు. మా మంత్రివర్గములో సీనియర్ మంత్రి అయినటువంటి జానారెడ్డిగారు గాని అదే రకంగా రామచంద్రారెడ్డిగారి పైన కాని ఎలాంటి నిఘా లేదు. మా మంత్రులు చేసే పని మీద ప్రభుత్వానికి, ముఖ్యంగా మాకు ఏ రకమైన ఇబ్బంది లేదు, మేమంతా ఒక కుటుంబ సభ్యులం.

( ఈ దశలో ముఖ్యమంత్రిగారు సభలో ప్రవేశించారు )

వారికి ఏమైనా నీలి వార్తలు ఉంటే అవి పూర్తిగా సత్యదూరం. దీనికి ఆధారాలు లేవు కనుక ఇందులో అంత ఆతృత, ఆందోళన చెందవలసిన అవసరం లేదు. మా మంత్రులందరూ బాగానే ఉన్నారు. వారిపైన నిఘా వేసిన పరిస్థితి ఎక్కడా లేదని ఈ సభకు నేను తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—వారి ప్రాణానికి భయం ఉందని సెక్యూరిటీ పెంచారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అలాంటిది ఏమి లేదు. మా ప్రాణాలకు అంత ఇబ్బంది పడవలసిన అవసరం లేదు. అంతా సక్రమంగానే ఉంది. అంత కంగారు పడవలసిన అవసరం లేదు.

8.50 a.m. ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :—అధ్యక్షా, ఇది అనవసరమైన ఆందోళన అని మీ ద్వారా మనవి చేస్తున్నాను. వారి మీద ఏ నిఘా లేదు. వారికి రక్షణ ఇవ్వవలసిన అవసరం లేదు. ఎవరికీ ప్రాణభయం లేదు. అందరూ వారి వారి బాధ్యతలని వారు చక్కగా నిర్వహించుకొంటున్నారు ఈ విషయంలో ఏ విధమైన ఆందోళనా చెందవలసిన అవసరం లేదని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—అధ్యక్షా, గత సమావేశంలో మనం ఈ యొక్క బిల్లుని తయారు చేసుకోవడం జరిగింది. అయితే ఆ బిల్లులో, 1980లోని బిల్లులో ఉన్న దానిని పెట్టుకొన్నాము. ఈ యొక్క డ్రగ్స్‌కి సంబంధించి

కేంద్రప్రభుత్వం 1985లో ఒక సవరణ తెచ్చింది. కనుక 1930 సంవత్సరపు బిల్లులో ఉండేది 1985 సంవత్సరపు బిల్లులో తీసుకోవడం కరెక్టు కాదు అని, కేంద్రప్రభుత్వం 1985లో తెచ్చిన సవరణతో దీనిని పొందుపరచడం జరిగిందని తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) :—మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లులో సెక్షన్ 2 లో ఎమెండ్మెంట్ క్రింద "1930, అపాయకరమైన ఔషధాల చట్టం" అనే దానికి బదులు '1985' మత్తు కలిగించు ఔషధాలు, మానసిక ఆందోళనను రేకెత్తించే పదార్థాల చట్టం, అని ఉండాలన్నారు.

తరువాత సెక్షన్ 2లోని రెండవ ఉప విభాగంలో "1930లో 2వ కేంద్ర చట్టం" అనే పదానికి బదులు "1985లో 61వ కేంద్ర చట్టం" అనేది ఉండాలి అని వుంది.

అసలు సెంట్రల్ యాక్టు ఏమిటి? దాని గురించి సభ్యులకు తెలిస్తే తరువాత ముందుకు పోవచ్చు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—గత శాసన సభలో మనమంతా ఆమోదించి, తెచ్చుకొన్న బిల్లులో ఒక అంశంపై సవరణ. "1930, డేంజరస్ డ్రగ్స్ యాక్ట్"కి బదులు "ది నార్కొటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్‌స్టాన్స్‌సెస్ యాక్ట్, 1985"అని ఉండాలి. 1930లో తెచ్చిన యాక్ట్‌లో, కేంద్రం 1985లో సవరణ చేసింది. ఆ సవరణనే మన బిల్లులో కూడా తెచ్చాము.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—అదేనండీ, ఏమి యాక్ట్ అది ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— సేం యాక్టు. 1930 అనే బదులు 1985 అని చేర్చాము. ఈ బిల్లుపై గత శాసనసభలో కూలంకషంగా చర్చించాము. రాష్ట్రపతి ఆమోదం వచ్చింది. అప్పుడు తెచ్చినదే. సభ్యులందరి ఆమోదంతోనే బిల్లు పాస్ చేసినది నేనే.

శ్రీ ఎం. బాగారెడ్డి:—మంత్రిగారు ప్రతిపాదించిన బిల్లును గురించి అప్పుడు చెప్పడం జరిగింది కనుక ఇప్పుడు చెప్పనక్కరలేదు అనడం అసమంజసంగా ఉంది. చెప్పవలసిన బాధ్యత ఆయనకు ఉంది. సభ్యులు అడిగినది. ఏ బిల్లుని పాస్ చేస్తున్నాము. దేని నుండి సబ్‌స్ట్యూట్ చేస్తున్నాము, దాని అర్థం ఏమిటి అనే విషయాలకు సమాధానం వివరించవలసిన అవసరం, బాధ్యత మంత్రిగారికి ఉంటుంది.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, సెంట్రల్ యాక్ట్‌లో ఉన్న ఎక్స్‌ప్రెషన్ "ది డేంజరస్ డ్రగ్స్ యాక్ట్, 1930" అనే బదులు "ది నార్కొటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్‌స్టాన్‌సెస్ యాక్ట్, 1985"

అని ఉండాలి. 1985 లో కేంద్రప్రభుత్వమే ఈ సవరణ చేశారు. లేనిది కాదు. క్రొత్తది కాదు. వారు చేసిన సవరణ ప్రకారమే మనం కూడా చేసుకొన్నాము. ప్రత్యేకంగా ఏమీ లేదు. ఈనాడు ఉన్నటువంటి విషయాలకు సంబంధించినంత వరకు, 1985 లో కేంద్రప్రభుత్వం వారు కూడా మార్చుకొన్నారు. సవరణ తెచ్చారు. దాని ప్రకారం మనం కూడా చేసుకొన్నాము. మారుతున్న సమాజానికి, ఈనాడు ఎక్కడికక్కడ భిన్నమైన నేరస్థులు తయారు అవుతుండడం వల్ల, మార్ఫియా కానీ మరొకటి కానీ ఎన్నో విధాలైనటువంటి విషతుల్యమైన మందులు వస్తున్నాయి. సమాజానికి హానికరంగా కూడా వారు ప్రవర్తిస్తున్నారు. కేవలం స్వార్థంతో ఇతర దేశాల నుంచి మందులు తెచ్చి, స్మగ్లింగ్ చేసి, ఇక్కడ సమాజానికి విద్రోహకరంగా ప్రవర్తిస్తున్నారు కాబట్టి వారి విషయంలో తగినటువంటి కట్టుదిట్టాలు చేయడానికి, వారు చేసినటువంటి ఆ చట్టంలో ఉన్నటువంటి మార్పులకు, కేంద్రప్రభుత్వం చేసిన చట్టంలోని మార్పులకు అనుగుణంగా చేయడం జరిగింది. ప్రత్యేకంగా సృష్టించడం లేదని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి:— మేము అడిగితే సమాధానం చెప్పవలసిన బాధ్యత, అర్థం అయ్యేటట్లు వివరించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

శ్రీ ఎన్. టి. రామారావు:— గౌరవనీయులైన సభ్యులకు అనుమానాలు వస్తే తీర్చడానికి సిద్ధంగా ఉంటామని సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:— ఇది చిన్న బిల్లు. సభకు వివరించి చెబితే అర్థం అవుతుంది కదా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— 1986వ సంవత్సరంలో మనం ఆమోదించుకొన్న బిల్లులో, 1980 సంవత్సరపు బిల్లులో చేసిన సవరణను చేర్చుకోమని రాష్ట్రపతిగారి ఆమోదం వచ్చింది. ఆ నాడు మన బిల్లులో 1980 వ సంవత్సరపు చట్టంలో ఉన్న సెక్షను పెట్టుకొన్నాము. 1985 లో కేంద్రం దానికి సవరణ తెచ్చింది. ఆ సవరణనే మనం ఇప్పుడు తెచ్చాము.

శ్రీ ఎన్. టి. రామారావు:— గౌరవనీయులైన సభ్యులకు అనుమానం వస్తే తీర్చడానికి సిద్ధంగా ఉంటామని, దయచేసి మరొక విధంగా అనుకోవద్దని, సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):— గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా వినయ పూర్వకంగా మనవి చేశారు. ఈ చిన్న బిల్లు ఏ ఉద్దేశంతో పెడుతున్నారో స్వయంగా వ్రాశారు కదా ? దానిని వివరించి చెబితే సభ్యులకు అర్థం అవుతుంది కదా ? స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్సులో

The Andhra Pradesh Prevention of Dangerous Activities of Boot Leggers, Dacoits, Drug Offenders, Goondas, Immoral Traffic Offenders and Land Grabbers (Amendment) Bill, 1986. (Passed)

" 1986, ఆంధ్రప్రదేశ్ అక్రమ సారా తయారీదార్లు, బందిపోట్లు, ఔషధ అపరాధులు, గుండాలు, వ్యభిచార అపరాధులు, భూ ఆక్రమణదార్ల, అపాయకర కార్యకలాపాల నివారక చట్టం 2 వ విభాగంలో పేర్కొనిన 1930, అపాయకరమైన ఔషధాల చట్టం, 1985, మత్తు కలిగించే ఔషధాలు, మానసిక ఆందోళనను రేకెత్తించే పదార్థాల చట్టం ద్వారా రద్దు అయింది. సదరు చట్టానికి రాష్ట్రపతి ఇచ్చిన ఆమోదాన్ని తెలియచేస్తూ కేంద్రప్రభుత్వం, 1930 వ సంవత్సరానికి సంబంధించిన రిఫరెన్సుకు బదులు 1985 వ సంవత్సరపు చట్టాన్ని ఆ చట్టం 2 (ఎఫ్) విభాగంలో సూచించడం జరిగింది. అందువల్ల పై చట్టాన్ని తగిన విధంగా సవరించాలని నిర్ణయించడమయింది " అని వుంది. ఆ మాత్రం రిఫరెన్స్ ఇదివరకే ఉంది కదా ? అది వరకే గెజిట్ చేయబడింది. చట్టాన్ని ఆమోదించడం జరిగింది. 1985 యాక్టు తొలగించినట్లు సవరించడం జరిగిందన్నారు. 1985 డిసెంబరులో చేసిన చట్టంలో, 1930 కేంద్ర చట్టానికి 1985 లో కేంద్రమే సవరణ చేసింది కనుక 1930 చట్టం రద్దు అయింది. కనుక 1985 కేంద్రప్రభుత్వ సవరణని మన దానిలో చేసుకోమని రాష్ట్రపతి సలహా ఇచ్చారు ఇది చిన్న బిల్లు. చర్చనీయాంశం కాదు. ఈ విషయం ప్రభుత్వం స్పష్టంగా చెబితే బాగుండేది కదా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు:—1930 సంవత్సరంలో కేంద్రం వద్ద ఒక బిల్లు ఉండేది. 1985 లో ఒక సవరణతో ప్రెసిడెంటు ఆమోదంతో ఒక బిల్లు వచ్చింది. కనుక మార్చుకొని పెట్టుకోండి అన్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, ముందే ఏనవి చేశాను గౌరవ సభ్యులకు. అనుమానాలుంటే తీర్చడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:—హోం శాఖ మంత్రిగారు చెబుతూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటామని అన్నారు. ఏ చర్యలు తీసుకొంటారు అని తెలపాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—వారికున్న అనుమానాలు అడిగితే చెప్పడం జరుగుతుంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—అధ్యక్షా, పంజాబ్ రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకొని చేసినది ఇప్పుడు ఈ రాష్ట్రానికి పంపారా ? పంజాబులో ప్రస్తుతం తీవ్రవాదులను అణచివేయాలనే ఉద్దేశంతో చేశారు. అదే యాక్టుని మన రాష్ట్రంలోని గుండాల పేరుతో, డ్రగ్ అఫెండర్స్, బూట్ లెగ్గర్స్ లాండ్ గ్రాబర్స్ అనే సాకు పెట్టి. ఈ పేర్లతో రాజకీయంగా కొందరిని వేధించడానికా ?

ఏమైనా కానీ పోలీసులకు ఎక్కువ అధికారాలు ఇచ్చి, రాజకీయంగా ఉపయోగించుకోవడానికి చర్యలు తీసుకోడానికి దీనిని సవరణ చేస్తున్నారా అనేది మంత్రిగారు వివరించాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—రాజకీయ కార్యకలాపాలను కట్టడి చేయాలని కాదు. పంజాబు టెర్రరిస్టుల విధానాన్ని దృష్టిలో పెట్టుకొని చేసింది కాదు. హైదరాబాదులో ఎదురవుతున్న పరిస్థితులు, గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మనం వాటన్నిటిని అధిగమించడానికి ఈ బిల్లును పాస్ చేయడమైనది. ఆ రోజున సభ ఆమోదించింది. రాజకీయంగా కక్ష సాధించడానికి ఈ బిల్లు ఉద్దేశం కాదని, దుర్వినియోగం చేయడానికి కాదని మనవి చేస్తున్నాను. ఒక రకమైన అల్లర్ల కార్యక్రమాలకు పాల్పడే వారిపై చర్య తీసుకోడానికి వీలుగా ఈ బిల్లు తెచ్చాము. మతపరమైన లేదా మరో రకమైన అల్లరికి పాల్పడే వారిపై, సంఘ వ్యతిరేకులపై చర్య తీసుకొనే నిమిత్తం తేవడం జరిగింది. అంతే కానీ పోలీసులకు అధికంగా అధికారాలు ఇవ్వడానికి కాదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—బిల్లులో ఇటువంటి చర్యలకు తీసుకొంటారో అనేది ఇప్పటికీ కూడా చెప్పలేకపోయారు.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, చర్యలు చట్టబద్ధంగా తీసుకోబడతాయి కాని బిల్లులో ఏ చర్యలు తీసుకొంటారో వివరించలేదు. వివరించని దాని విషయం ప్రస్తావనకు తెస్తే గౌరవ ప్రదం కాదని మనవి చేస్తున్నాను.

9-00 a.m. శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :—అధ్యక్షా, గతంలో ప్రవేశ పెట్టిన దానికి కొద్ది మార్పులు చేశాము అంటున్నారు. చాలా సంతోషం. కానీ యిక్కడ 1980, అపాయకరమయిన, ఔషధాల చట్టం అన్నారు. ఏ ఏ ఔషధాలు అపాయకరం అదే విధంగా దీనిని ఈ చట్టంలో ఇప్పుడు మానసిక ఆందోళనను రేకెత్తించే పదార్థాల చట్టం అన్నారు. అంటే ఏవేవి ? ఇది చాలా ముఖ్యమయినది. దీనిని దుర్వినియోగం కాకుండా చూడాలి. గతంలో మనం పాస్ చేసినప్పుడు అపాయకరమయిన ఔషధాల చట్టంలో ఏ ఏ పదార్థాలు నిషేధం అనేది ఉంది. ఇప్పుడు ఎక్స్‌టెన్షన్‌గా మనం దీనిని తీసుకొన్నప్పుడు 1986 1వ చట్టంలోని నిబంధనను మార్చినందువల్ల, ఎక్కువ పదార్థాలు మత్తు కలిగించేవి కానీ, అపాయకరమయిన ఔషధాలను కానీ ఏమయినా వీటిలో చేర్చారా ? ఈ చట్టం యొక్క ప్రాధాన్యత ముఖ్యంగా చెప్పవలసిన అవసరం ఉంది. ఆనాడు పాస్ చేసినప్పుడు ఏ ఏ పదార్థాలు దీని క్రిందికి వస్తాయో విశదీకరించారు. ఇప్పుడు కేవలం పేరు మార్చి మిస్‌యూజ్ చేసే అవకాశం ఉంది కాబట్టి ఏవేవి ఈ చట్టం క్రిందికి వస్తాయో వివరించాలి. ఇప్పుడు గంజాయి కానీ అనేక మత్తు

పదార్థాలు ఇతర దేశాల నుంచీ మనకూ, మన దేశం నుంచీ పాకిస్థాన్‌కూ, అదే విధంగా పాకిస్థాన్ నుంచీ అనేక మత్తు పదార్థాలు మనకు వచ్చి, మానవ రక్షణకు ఉపయోగించే ఔషధాలు కూడా కల్తీ అవుతున్నాయి. గతంలో సుదీర్ఘంగా చర్చించాము. అందువల్ల ప్రాణం పోయవలసిన మందులే ప్రాణం తీసే మందులుగా వస్తున్నాయి. ఏ ఏ మందులు ఏ విధంగా కల్తీ అవుతాయి, ఏ చట్టం క్రిందకు చేస్తారు, అన్నీ వివరంగా చెబితే ఈ చట్టంయొక్క ప్రాబల్యం ఉంటుంది, మనకు లాభం ఉంటుంది కానీ కేవలం పదాలు మార్చి 1980 నుంచీ 1985 చట్టం చేసినంత మాత్రాన ఉపయోగం లేదు కేవలం పోలీసులే కాకుండా, ప్రజలు కూడా దీనిని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. అందువల్ల ముఖ్యంగా ప్రజలకు కావలసిన వాటిలో ఏ ఏ పదార్థాలు మత్తు కలిగిస్తాయి, వాటిపై ఏ చర్య తీసుకొంటారు, అదే విధంగా మానసిక ఆందోళన కలిగించే ఔషధాలు అనారోగ్యం కల్గించే వాటిపైన ఏ విధంగా కల్తీ చేస్తున్నారు చెప్పాలి. వీరిపైన ఏ చట్టం క్రింద, ఏమి యాక్షన్ తీసుకొంటారో తెలియజేయాలి.

శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా, దీనిలో మాట్లాడేది ఏమీ లేదు. గత శాసన సభలో కూడా చర్చించడం జరిగింది. ఈ బిల్లులో ఉన్న ఒక విషయాన్ని గురించి ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేయడం జరిగింది. భూ ఆక్రమణదారులు అన్న విషయం మీద ల్యాండు గ్రాబర్స్ మీద మీరు చర్యలు తీసుకొంటే మాకు అభ్యంతరం లేదు. కానీ ఇళ్ళు లేని పేద కార్మికులు పోరంబోకులు కానీ, అనేక చోట్ల 10 గజాలు, 20 గజాలు ఆక్యుపై చేసుకొన్న వారి పైన ఈ బిల్లు ప్రభావం ఉండకూడదని గత శాసన సభలో అన్ని పక్షాల సభ్యులు కోరడం జరిగింది. దయచేసి ఈ బిల్లును ఇంప్లిమెంటు చేసేటప్పుడు అలాంటి పేద కార్మికుల, నిరుపేదల, ఇళ్ళు లేని వారి యొక్క ఆక్రమణ భూములనుంచీ తొలగించడానికి ఈ యాక్టును ఇంప్లిమెంటు చేయవద్దని ఈ సందర్భంగా రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ బి. సుందర రామిరెడ్డి (ఆత్మకూరు) :—అధ్యక్షా, ఈ బిల్లు గురించి ఇక్కడ డ్రగ్ అఫెండర్స్, నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ దీనిలో పొందుపరచామన్నారు. దీనిలో అభిప్రాయ బేధాలు ఉండవలసిన అవసరం లేదు ఈనాడు ముఖ్యంగా విద్యార్థులలో ఈ డ్రగ్ అడిక్షన్ విపరీతంగా ఉన్న విషయం అందరికీ తెలుసు. దేశం మొత్తం మీద ఈ నాడు నాలుగు లక్షల పైన విద్యార్థులు ఈ డ్రగ్ అడిక్షన్ వల్ల బాధపడుతున్నారని గవర్నమెంటు లెక్కల ప్రకారం నమోదు కాబడింది. జీవితాలు కూడా నాశనం చేసుకొంటున్నారు. అనధికారంగా ఇంకా ఎక్కువ నెంబరు ఉండవచ్చు. దాని కొరకు మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. బిల్లు పాస్ చేసినంత మాత్రం చేత సరిపోదు. దానిని సరిగా అమలు చేయవలసిన పరిస్థితి ఉంది. నార్కోటిక్ డ్రగ్స్. మత్తు

పదార్థాలు, ముఖ్యంగా ఔషధాలలో వాడే పదార్థాలు సహజంగా మార్కెట్లో అవైలబుల్‌గా ఉన్నాయి. ఎక్కడ పడితే అక్కడ, ఎవరు అనుకుంటే వారు ఆ మందులు అంగట్లోకి పోయి తెచ్చుకొంటున్నారు. మార్ఫియా, పెథడిన్, బార్బిట్యురేట్స్, ట్రాంక్విలిన్, కంపోజ్ టాబ్లెట్స్ కొనుక్కు. నేరానికి అవకాశం ఏర్పడింది. ఈ మందులు స్టూడెంట్లకు అందుబాటులో లేకుండా చేయవలసిన అవసరం ఉంది. కట్టుదిట్టమయిన చర్యలు తీసుకోవలసిన పరిస్థితి ఉంది. డ్రగ్ కంట్రోలింగ్ యాక్ట్ ఉంది. డ్రగ్ ఇన్స్పెక్టర్స్ ఉన్నారు. దానికి సంబంధించిన సిబ్బంది ఉన్నారు. వారంతా ఏమి చేస్తున్నట్లు? ఏ విద్యార్థి అయినా, అంగట్లోకి పోయి ట్రాంక్విలిన్ టాబ్లెట్స్, మార్ఫియా ఇంజక్షన్స్ పెథడిన్ కొనుక్కొని వాడే పరిస్థితి ఏర్పడింది. నేను మీ ద్వారా ప్రభుత్వానికి ముఖ్యంగా మనవి చేసేది చిన్న చిన్న గ్రామాలలో, చిన్న చిన్న పట్టణాలలో ఉండే విద్యార్థులకు కూడా ఈ అలవాటు ఏర్పడే పరిస్థితి ఉంది కనుక ఈ ఔషధాలను వారికి అందుబాటులోకి రాకుండా కట్టుదిట్టమయిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. డ్రగ్ కంట్రోలింగ్ ద్వారా చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. కేవలం చట్టాలు పాస్ చేసినంత మాత్రాన సరిపోదు కాబట్టి ఏ విధంగా కూడా ఈ మత్తు పదార్థాలు అనేవి ప్రజలకు అందుబాటులోకి లేకుండా, ప్రభుత్వ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ మీద ఇచ్చే పద్ధతిని ఖచ్చితంగా అమలు పరచవలసిన పరిస్థితి ఉంది. ఎవరయినా ఇన్‌వాలిడ్ చేసే వారిని కఠినంగా శిక్షించవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా ఈ డ్రగ్ అడిక్షన్ విద్యార్థులలో విపరీతంగా ఉంది. ఇతర రాష్ట్రాలలో కొటికి డీ అడిక్షన్ సెంటర్స్ ఉన్నాయి. బెంగుళూరు, మద్రాసు వంటి పట్టణాలలో ఈ మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారికి ఈ వ్యాధినుండి తప్పించేదానికి, మానసిక పరివర్తన తీసుకు వచ్చేదానికి డీ అడిక్షన్ సెంటర్స్ ఉన్నాయి. దురదృష్టవశాత్తు మన రాష్ట్రంలో ఈ డీ అడిక్షన్ సెంటర్స్ లేవు. హైదరాబాదు, విశాఖపట్నంలో ఉన్న మెంటల్ హాస్పిటల్స్‌లో కూడా డీ అడిక్షన్ సెంటర్స్ లేవు. దానికి ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకొని చేయాలి. విద్యార్థులు తప్పు చేయవచ్చు. అలవాటు పడవచ్చు. కానీ మార్పు చెందాలి అనుకొన్న వారికి మార్పు తెచ్చేదానికి కావలసిన వైద్య చికిత్స చేసే పరిస్థితి లేదు కాబట్టి, ఈ విధానాన్ని మన మెంటల్ హాస్పిటల్స్‌లో, మానసిక ఆరోగ్య కేంద్రాలలో ఖచ్చితంగా అమలు పరచవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. దీనిని గురించి పెద్దగా చర్చించవలసిన అవసరం లేదు. ప్రెసిడెంటు గారి యొక్క కేంద్ర ప్రభుత్వం యొక్క ఆదేశం మేరకు పేరు మారుస్తున్నాము. ఇదివరకటి కంటే డేంజరస్ డ్రగ్స్ ఉన్నాయి. ఇదివరకటి కంటే మానసిక ఆందోళన చెందే మత్తు పదార్థాలు వచ్చాయి. వైద్యశాస్త్ర కొన్ని మార్పుల

వచ్చాయి. అందరికీ అందుబాటులోకి లేకుండా ప్రభుత్వ డాక్టర్లు ప్రిస్క్రిప్షన్ ఇస్తేనే ఇచ్చే పరిస్థితి కట్టుదిట్టంగా అమలు పరచినప్పుడు ఈ బిల్లువల్ల ప్రయోజనం ఉంటుందని నా అభిప్రాయం.

శ్రీ బద్దం బాల్ రెడ్డి (కారవాన్):— అధ్యక్షా, ఈ నాడు ఈ బిల్లు ప్రవేశ పెట్టడానికి 1980 దగ్గర 1985 సంవత్సరం అని తీసుకువచ్చి పెడుతున్నాము అన్నారు. హైదరాబాదు నగరంలో 30, 25, 10 సంవత్సరముల నుంచీ ప్రభుత్వ స్థలాలలో ఇళ్లు కట్టుకొని, స్లమ్స్ కట్టుకొని, స్లమ్స్ ఇంప్రూవ్ చేసుకోవడం, గుడిసెలు వేసుకోవడం జరిగింది. అలాంటి పేద కార్మికులు, పేద ప్రజానీకం ఉన్న భూ ఆక్రమణదారుల గురించి ఈ చట్టం తీసుక రామని చెప్పి ప్రభుత్వం హామీ ఇస్తుందా? రెండవ విషయం. ఈ రోజు హైదరాబాదు నగరంలో హోం మంత్రిగారికే ప్రాణ రక్షణ లేకుండా పోయింది. వారి ఇంటి దగ్గర ఒక ప్లాటూన్ పెట్టుకోవడం జరిగింది. అయితే హైదరాబాదులో ఉన్నటువంటి రాజకీయ కార్యకర్తలపైన, రాజకీయ నాయకులపైన గుండా అనేటటువంటి నెపంతో అలాంటి వారిపైన చర్య తీసుకోవడానికి దురుద్దేశంతో ఈ యాక్ట్ ఉపయోగించకుండా ఏమయినా సభకు హామీ ఇస్తారా? ఎందుకంటే ఈ మధ్య కాలంలో కార్పొరేషన్ ఎలక్షన్స్ జరిగినప్పుడు మాయొక్క బి.జె.పి. కార్యకర్తలను, ఇన్నోసెంట్సును, సామాన్య ప్రజానీకాన్ని ఎంతో మందిని తీసుకుపోయి పోలీసు స్టేషనులో పెట్టి కొట్టారు. జైళ్లలో బంధించారు. కార్యకర్తలను ఎంతో మందిని విచక్షణా జ్ఞానం లేకుండా అరెస్టు చేయడం జరిగింది. కేవలం అధికారం దుర్వినియోగం పరచడానికి వారిని అధికారంలోకి తీసుకురావడానికి, ఆ నాడు రాజకీయంగా పోలీసులు దుష్ప్రవర్తనతో, రాక్షసత్వంగా మా పైన దౌర్జన్యం చేయడం జరిగింది. అలాంటి గుండా ప్రయత్నాలు మా రాజకీయ కార్యకర్తల పైన జరక్కుండా చేస్తారా? అలాంటి హామీ ఇవ్వాలని కోరుతున్నాను. అధ్యక్షా, మేము ఈ బిల్లును మేము వ్యతిరేకించడం లేదు. సపోర్టు చేస్తున్నాము. రాజకీయ కార్యకర్తలపైన, రాజకీయనాయకులపైన దురుద్దేశంతో నెపం మోపకుండా ఈ యాక్ట్‌ను అమలు చేస్తామని హామీ ఇస్తారా?

Sri K. Bapi Ruju (Kaikalur) :— Sir, a simple and straight 9-10 a.m.
question to the Hon 'ble Home Minister is : ఇప్పుడు 5, 6, మాసాల నుంచి వున్న చట్టం వల్ల వచ్చిన ఫలితాలు ఏమిటి? కాబట్టి రాష్ట్రంలో ఈ 5, 6, మాసాలలో How did you benefit and what are the advantages and disadvantages he has faced in implementing ? Can he kindly answer me ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ బిల్లుపట్ల అసలు మేము ప్రవేశ పెట్టినటువంటిది మామూలుగా అప్పీల్ చేయడం కోసం బాపిరాజుగారు తెచ్చిన

మరొక ఆసక్తికరమైన విషయంలో చాలా మంది గౌరవ సభ్యులు పాల్గొన్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాను. ఈ బిల్లును మేము రాజకీయపరంగా కానీ, ఇంకే విధంగా కానీ లబ్ధి సాధించడం కోసం వుపయోగించుకోము. ఈ నాడు సమాజంలో వున్న పరిస్థితుల దృష్ట్యా భూ ఆక్రమణకు సంబంధించిన విషయాలలో పెద్ద భూ ఆక్రమణదారులు ఎంత మంది వున్నారో అలాంటి వారిని ఎలాంటివారు ప్రోత్సహిస్తున్నారో మన అందరికీ తెలుసు. ఆ భూ ఆక్రమణదారులనుంచి అనేక సంఘ వ్యతిరేక శక్తులవారినుంచి సమాజాన్ని కాపాడడానికి ఈ బిల్లు పెట్టడం జరిగింది. ఈ బిల్లును దుర్వినియోగం చేయమని మనవిచేస్తున్నాను. ఇందులో పాల్గొన్న సభ్యులు సుందర రామిరెడ్డిగారు నార్కోటిక్ మరియు సైకోట్రోపిక్ డ్రగ్స్ విషయంలో జాగ్రత్తగా చూడాలని చెప్పారు. ఈ విషయాలను జాగ్రత్తగా పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు బాపిరాజుగారు మాట్లాడుతూ ఈ బిల్లు వచ్చిన తరువాత మీకు వచ్చిన అడ్వాంటేజ్, డిస్ అడ్వాంటేజ్ ఏమిటి అని అంటున్నారు. ఈ బిల్లు అమలులో సత్ఫలితాలనే ఇస్తున్నాయనే విషయం గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. అదే రకంగా శ్రీ బాల్ రెడ్డిగారు, ఆందోళన పడవలసిన, ఇబ్బందిపడవలసిన అవసరం లేదు. ఈ సమాజంలో మంచి వాళ్లు ముత్తం ఈ బిలును ఆహ్వానించే పరిస్థితులలో వున్నారు. ఎవరు కూడా ఈ బిల్లును వ్యతిరేకించడంలేదని మనవిచేస్తున్నాను. ఈ బిల్లు మంచి వారికి రక్షణగా వుండి, చెడ్డవారిని శిక్షించడంకోసం అది దృష్టిలో పెట్టుకొని చేసిన బిల్లు అని మనవి చేస్తున్నాను. దీనిని పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు :- ఉదాహరణకు వారు సాధించిన సత్ఫలితాలు ఏమిటో సెలవివ్వమని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇప్పుడు బిల్లును ఇంట్రడ్యూస్ చేస్తే సత్ఫలితాలు ఎలా తెలుస్తాయి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—5, 6 మాసాలనుంచి ఈ బిల్లును అమలు పరచడంకోసం నగరంలో వున్న సంఘ వ్యతిరేక శక్తులను పట్టుకోవడంకోసం మా కృషి విజయవంతంగా సాగుతున్నదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—ఇప్పుడు పెథడిన్ లాంటి డ్రగ్స్‌ను ఈ డ్రగ్స్ అడిక్ట్స్‌కు, జనరల్ ప్రాక్టీషనర్స్‌కు ప్రైవేట్ కోటాలోనుంచి సప్లయి చేస్తున్నారు. వాళ్ళు జెన్యూయిన్‌గా వుపయోగించకుండా డ్రగ్స్ అడిక్ట్స్‌కు ఎక్కువ లాభాలకు అమ్ముకొనే పరిస్థితి చాలాచోట్ల జరుగుతున్నది. కాబట్టి దీనిని కంట్రోల్ చేయడానికి ఏదయినా పద్ధతి ఆలోచించారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— తప్పకుండా వారి సూచనను దృష్టిలో పెట్టుకొంటాము.

Mr. Deputy Speaker :—The Question is:

"That the Andhra Pradesh Prevention of Dangerous Activities of Boot Leggers, Dacoits, Drug Offenders, Goondas, Immoral Traffic offenders and Land Grabbers (Amendment) Bill, 1986" be taken into consideration.

The Motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker :—There are no amendments to Clauses 2, 1, Enacting Formula and Long Title.

The Question is:

"That Clauses 2, 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(pause)

The Motion was adopted and Clauses 2, 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri Vasantha Nageswara Rao:—I beg to move:

"That the Andhra Pradesh Prevention of Dangerous Activities of Boot Leggers, Dacoits, Drug Offenders, Goondas, Immoral Traffic Offenders and Land Grabbers (Amendment) Bill, 1986" be passed.

Mr. Deputy Speaker:–Motion moved.

The question is:

"That the Andhra Pradesh Prevention of Dangerous Activities of Boot Leggers, Dacoits, Drug Offenders, Goondas, Immoral Traffic Offenders and Land Grabbers (Amendment) Bill, 1986 be passed.

(pause)

The Motion was adopted and the Bill was passed.

The Andhra Pradesh Commissionerate of
Higher Education Bill, 1986.

The Minister for Education (Sri G.Muddu Krishnama Naidu):– Sir, I beg to move:

"That the Andhra Pradesh Commissionerate of Higher Education Bill, 1986" be taken into consideration.

Mr. Deputy Speaker :– Motion moved.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—ఇప్పుడు ఈ బిల్లు పాస్ అయింది. మేము దానికి అభ్యంతరం తెల్పడం లేదు. ఒకే ఒక్క కారణం మంత్రిగారు

చెప్పడం లేదు. ఈ ఒమిషన్స్ మన లా డిపార్టుమెంట్ ఎందుకు చేసింది? 1930 యాక్టును రిపీల్ చేయకుండా, 1980 వ సంవత్సరంలో రిపీల్ చేయకుండా 1985 వ సంవత్సరంలో కూడా రిపీల్ చేయకుండా ఎందుకు లా డిపార్టుమెంట్ పొరపాటుగా, గ్రహపాటుగా దొర్లించినది. అందుకేగదా ఈ చర్చంతా వచ్చినది. అందుకే ప్లీను చి యిక్కడవరకు శాసన సభలో చర్చకు వచ్చింది ఇది రాష్ట్ర ప్రభుత్వంయొక్క, లా డిపార్టుమెంట్ యొక్క పరిశీలనలో లోపాలను స్పష్టంగా ఎత్తి చూపిస్తున్నది. అది గ్రహించాలి. ఆ బాధ్యతను స్వీకరించాలి. కాబట్టి యికముందు యిలాంటి పొరపాట్లు రాకుండా సరిచేయవలసిన అవసరం వున్నది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— ఈ బిల్లును నిన్ననే ప్రవేశపెట్టారు. ఈ వాళ పరిశీలనకు తీసుకోబోతున్నారు. ఈ బిల్లు ఆంధ్రప్రదేశ్‌లో వున్న యూనివర్శిటీల సర్వాధికారాలని స్వాహా చేస్తున్నది. అదే రకంగా వున్నత విద్యా రంగంలో ఎన్నో మార్పులు తీసుకురావడానికి దాని యొక్క పరిపాలనా విధానాన్ని, ఇప్పుడున్న విధంగా డైరెక్టరేట్ రెండింటికి ఒకేరకంగా అధికారాలు ఇస్తున్నది. అదేవిధంగా ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులను బదిలీచేసే అధికారం కమీషనరేట్‌కు యిస్తున్నది. అలాగ యూనివర్శిటీలో వాళ్ళు నిర్ణయించే పాఠ్య అంశాలతో సహా అన్నిటిని నిర్ణయించే విధంగా ఎన్నో రకాల అధికారాలు ఈ కమీషనరేట్ యిస్తున్నది. మరి యిలాంటి ప్రాముఖ్యత గల బిల్లు కనీసం ప్రజాభిప్రాయానికి పెట్టవలసిన బిల్లు. త్వరగా ఈ బిల్లు పాస్ చేయకపోతే మనకు మునిగిపోయేది ఏమీ లేదు. ప్రజాభిప్రాయానికి పంపి వారి అభిప్రాయం తీసుకొంటే బాగుంటుంది. కనీసం సెలెక్టు కమిటీకయినా పంపి అక్కడ చర్చించినతరువాత కన్సిడరేషన్‌కు తీసుకొంటే మంచిదని సూచిస్తున్నాను. ఎందుకంటే బిల్లులో విద్యా సంబంధమైన చాలా అంశాలు యిమిడి వున్నాయి. అందుకొరకు దయచేసి విద్యామంత్రిగారు త్వరపడి ఈ బిల్లును పెట్టవద్దు. అలాగే దీని ఎయిమ్స్ మరియు ఆబ్జెక్ట్స్‌లో ఒక విషయం చెప్పారు. సమ్మె చేశారు అని. నలుగురు వైస్ ఛాన్సలర్స్‌తో యింకా యితరులతో ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ రిపోర్టు యిచ్చిందని చెప్పారు. ఆ రిపోర్టు ఎలా వుందో సభ చూడలేదు. స్పష్టంగా చెప్పలేదు. ఆ రిపోర్టు ఆధారంగా ఈ బిల్లును తయారుచేశామన్నారు. సభకు యివ్వలేదు. ఇంకొక విషయమేమనగా దీనివలన రెండు లక్షల రూపాయలు ఖర్చు కావచ్చు. అంతేకాకుండా యింకా ఎక్కువ ఖర్చు అవుతుందేమో అనేది యిప్పుడే అంచనా వేసి చెప్పలేము. ప్రభుత్వానికే ఒక స్థిరమైన అభిప్రాయం కలుగలేదు. ఇలాంటి అస్థిరమైన పరిస్థితులలో ఈ బిల్లును పెట్టడం సమంజసం కాదు. అందుకొరకు దయచేసి దీనిని సెలెక్టు కమిటీకి, వీలైతే పబ్లిక్ ఒపీనియన్‌కు పంపడం మంచిదని మనవి చేస్తున్నాను.

Sir, I beg to move the following amendments:

(1) That the Bill be referred to a Select Committee.

(2) That the Bill be circulated for the purpose of eliciting Public opinion.

Mr. Deputy Speaker:- Amendments moved.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— అధ్యక్షా, ఈ కమీషనరేట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ పెట్టాలని ముఖ్యమంత్రిగారు ఎప్పుడో ప్రకటించడం జరిగింది. దాని కమిటీ రిపోర్టు వచ్చింది. ఆ కమిటీ రిపోర్టు అందరికీ సర్క్యులేట్ చేయడం కూడా జరిగింది. అలాగే, ప్రిన్సిపాల్స్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది, పబ్లిక్ ఒపీనియన్ సేకరించడం జరిగింది. అన్ని వివరాలూ సేకరించి, అభిప్రాయాలు సేకరించి, అన్ని విషయాలూ గమనించి కుణ్ణంగా బిల్లును తయారు చేయడం జరిగింది. ఇది ఎవరికీ ఇబ్బందిగా వుండేదేమీ కాదు. ఉన్నత విద్యను ఆదర్శప్రాయంగా, దేశం మొత్తంలోనే ఇది ఒక ఆదర్శవంతమైనదిగా రూపొందాలని ముఖ్యమంత్రిగారు కోరుతున్నారు. దీనికొక స్వయంప్రతిపత్తి గల సంస్థను ఏర్పాటుచేసి, ఉన్నత విద్యను సమగ్రమైన, మంచి విధానంతో ఏర్పాటు చెయ్యాలని మన ముఖ్యమంత్రిగారు గవర్నమెంటుకు వుండే అధికారాలను కూడా వీరికి యిచ్చి ఒక సెపరేట్ బాడీగా ఏర్పాటు చెయ్యాలని అనుకుని, డెమొక్రటిక్ సెటప్‌లో ఒక మంచి విధానంగా, ఏర్పాటు చెయ్యడం జరుగుతున్నది. ఉన్నత విద్యలో రాజకీయాల జోక్యం వుంటున్నదని సభ్యులు అంటుండే వారు. అటువంటి దానికి తావు లేకుండా, రాజకీయాలతో ప్రమేయం లేకుండా, ఉన్నత లక్ష్యాలతో ఒక ప్రత్యేక సంస్థగా యిది నడిపించాలని గత ఆరు నెలలుగా దీని గురించి చర్చలు జరుగుతున్నవి, ప్రిన్సిపాల్స్ కాన్ఫరెన్స్ జరిపాము; కమీషనరేట్ రిపోర్టు గౌరవసభ్యులందరికి పంపించాము. దీని గురించి ఓపెన్‌గా అన్ని పేపర్స్‌లోనూ వచ్చింది. ఆ రిపోర్టు అంతా పేపర్సులో వచ్చింది. దీనిపై ప్రెస్‌లో చర్చ కూడా జరిగింది. అటు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇటు ప్రిన్సిపాల్స్, వైస్ ఛాన్సిలర్స్ అందరూ డిస్కస్ చేశారు. ఇవాళ కొత్తగా ఏమీ లేదు. ఇది ఇప్పుడు మనం ఆమోదిస్తే-గౌరవసభ్యులకు తెలుసు, ఇప్పుడు ఎకడమిక్ ఇయర్ ప్రారంభమవుతున్నది. వారు ఒక స్కీమ్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకుంటారు. సిలబస్ తయారు చేసుకుంటారు. అలాగే, కొత్తగా కాలేజెస్ పెట్టే విషయాలన్నీ వారికి అప్పగిస్తున్నాం. రాజకీయంగా అక్కడ పెట్టలేదు, ఇక్కడ పెట్టలేదు అనే విమర్శ లేకుండా వుండడానికి, స్వయం ప్రతిపత్తి గలిగిన సంస్థతో యివన్నీ యిచ్చి ఏర్పాటు చేస్తున్నాం కాబట్టి, ఇందులో అభ్యంతరకమైన వేమీ లేవని, దీనిని ఆమోదించ వలసిందిగా నేను తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఇది సెలెక్టు కమిటీకి పోవలసిన అవసరం లేదు. కుణ్ణంగా ఇక్కడ చర్చించి ఆమోదిస్తే బాగుంటుందని మీ ద్వారా వారిని కోరుతున్నాను. 9-30 a.m.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, కమిషనరేట్ పెట్టడానికి మేము వ్యతిరేకం కాదు. కమిషనరేట్‌కు యిచ్చిన అధికారాలు యూనివర్సిటీస్ యొక్క అటానమీ పోగొట్టే విధంగా వున్నాయి. ఏదయినా విద్యా విభాగాన్ని వారు తెరవదలచుకుంటే దానికి యీ కమిషనరేట్ పర్మిషన్ కావాలి. లేకపోతే, వారు ప్రారంభించడానికి వీల్లేదు. అలాగే సిలబస్, ఏ పాఠ్యాంశమైన నిర్ణయించదలచుకుంటే దానికి కూడా వీరి అనుమతి కావాలి. ఇట్లా ప్రతి ఒక్క విషయంలోనూ, యీ కమిషనరేట్ డైరెక్టు చేస్తుండే స్థితిలో యిది వుంది. దీనిలో తగిన నిపుణులు కూడా లేరు. సెక్రటరీస్, కమిషనర్లు సభ్యులు తప్ప ఎకడమిక్ కౌన్సిల్ నుంచి వున్నవారెవరూ లేరు. మొత్తం పాఠ్యాంశాలు, కాలేజెస్ యొక్క అర్హతలు, అన్నీ కూడా వాటినీ వీరే నిర్ణయించే పద్ధతిలో పెట్టారు. ఇటువంటి కీలకమైన దానిని యిలా తీసుకువస్తున్నప్పుడు - మేము పత్రికలద్వారా యిచ్చాము మీరు చదువుకుని వుండవచ్చు, దానినిబట్టి కమిషనరేట్ పెడతాము — అనడం సరి కాదు. మేము ఈ కమిషనరేట్ ఏర్పాటు చెయ్యడానికి వ్యతిరేకం కాదు. కాని, దానికి యిచ్చే అధికారాల గురించి కూర్చుని చర్చించకుండా, చేయడం సరి కాదు. సమగ్రంగా చర్చించుకుంటే ఎక్కువ ప్రయోజనకరంగా, పరిపుష్టిగా వుంటుందని నా వుద్దేశం. అందుకే, దీనిని పటిష్టవంతంగా చెయ్యాలనే మా వుద్దేశం. అంతేగాని, యీ కమిషనరేట్‌కు మేము వ్యతిరేకం కాదు. దీని గురించి యిదివరకే చెప్పాము అంటున్నారు. మీరు చెప్పింది కమిషనరేట్ ఏర్పాటు చేస్తామని, అంతేగాని, దాని అధికారాలేమిటో మాకు తెలియదు. మీరు అందరితో చర్చించామంటున్నారు; ఎవరితో చర్చించారో మాకు తెలియదు. నలుగురు వైస్ ఛాన్సలర్స్, ఇద్దరు ప్రొఫెసర్సును వేశాము, వారి కమిటీ రిపోర్టు పెట్టారు. ఆ కమిటీ రిపోర్టు పత్రికలలో వచ్చింది, అది చూసే 'వుంటారు' అంటున్నారు. అది ఎంతవరకు సమంజసమో మంత్రిగారినే ఆలోచించమంటున్నాను. శాసనసభ ముందుకు తీసుకువచ్చిన బిల్లు, ప్రధానంగా ఆ కమిటీ రిపోర్టుపై ఆధారపడి తయారు చేసిన బిల్లు, కమిటీ రిపోర్టు సభ ముందుకు రాకుండా, పత్రికలలో మీరు చూసే వుంటారనే పద్ధతిలో చెప్పి, ఆమోదించమనడం - యిదలా వుందో మీరే ఆలోచించాలి, నాకు అర్థం కావడం లేదు. అందువలన, దయచేసి దీనిని సెలెక్టు కమిటీ ఒపీనియన్ కొరకు రిఫర్ చెయ్యడం మంచిదని చెబుతున్నాను. దీనిని పరిపుష్టం చెయ్యడానికి యిది అవసరమని నేను అభిప్రాయపడుతున్నాను. అంతేగాని, వేరే వుద్దేశమేమీ లేదు, దీనిని మీరు తీవ్రంగా ఆలోచించాలి. దీనికి కొంత టైము తీసుకోవడం వలన వచ్చే నష్టమేమీ లేదు. మండలాల లాంటిది రేపు ఎన్నికలు వున్నాయి కాబట్టి వెంటనే కన్సిడర్ చెయ్యడం అవసరం అనుకోవచ్చు; కాని, దీనికి కొంచెం టైము తీసుకోవడం వలన నష్టమేమీ లేదు, ఇంకా పరిపుష్టి అవుతుంది. అందువలన మంత్రిగారు ప్రతిష్టకుపోకుండా, దీనిని సెలెక్టు కమిటీకి పంపిస్తే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— అధ్యక్షా, గౌరవసభ్యులు రాఘవ రెడ్డిగారు చెప్పినట్లుగా యూనివర్సిటీస్ ఆటానమీ తీసివెయ్యడం లేదు, ఇప్పుడు యూనివర్సిటీలు కొత్తగా కోర్సులేమైనా పెట్టాలనుకుంటే గవర్నమెంటు పర్మిషన్ తీసుకోవాలి. ఆ అధికారాన్ని గవర్నమెంటు వదులుకుని కమీషనరేట్‌కు యిప్పుడు యివ్వడం జరుగుతున్నది, అంతేగాని, యూనివర్సిటీస్‌కుగల ఆటానమీపై దీని ప్రభావమేమీ వుండదు. రెండవది - అక్కడక్కడా కొత్తగా కాలేజీలు పెట్టమని మన గౌరవసభ్యులు కోరుతున్నారు. ఎక్కడ పెట్టాలో, దానికి సంబంధించిన నిర్ణయం చెయ్యడానికి కమీషనరేట్‌కు అధికారం యిస్తున్నాం. నీడ్స్‌ను బట్టి, వెరిఫై చేసి, తుణ్ణంగా, సైంటిఫిక్‌గా డెవలప్ చెయ్యడానికి అవసరమైన అవకాశాలు కలిగిస్తున్నాం ఇప్పుడు ఎకడమిక్ ఇయర్ బిగిన్ అయింది కాబట్టి త్వరగా కమీషనరేట్ ఏర్పాటు చేస్తే వారు మొత్తం తిరిగి అవసరమైనచోట్ల కాలేజెస్ ఏర్పాటు చెయ్యడానికి వీలవుతుంది. అందుకని, అప్పుడే మనం ఆగస్టులోకి వచ్చేస్తున్నాం కాబట్టి దీనిని త్వరగా పాస్ చేసుకుంటే మంచిది. రాఘవరెడ్డిగారు రిపోర్టు గురించి చెప్పారు. కమిటీ రిపోర్టు అందరికీ పంపించాము. పేపరులో చూడమని నేను చెప్పలేదు, దానిపై చాలా చర్చలు జరిగాయని చెప్పానుగాని, పేపర్లో చూడమని నేను చెప్పలేదు. గౌరవ సభ్యులు పొరబాటుగా అర్థం చేసుకున్నారు, సభ్యులందరికీ రిపోర్టు మేము పోస్టు ద్వారా పంపించాము. యూనివర్సిటీస్‌కు పంపించాము. టీచర్సు అసోసియేషన్సుకు, ప్రిన్సిపాల్స్ కాన్ఫరెన్స్‌కు, వైస్ ఛాన్సిలర్సుకు పంపించాము, పబ్లిక్ ఒపీనియన్ గాదర్ చేశాము, వచ్చిన ఒపీనియన్ బట్టి బిలు తయారు చెయ్యడం జరిగింది. గౌరవసభ్యులు అన్నీ చర్చించి, బిల్లు పాస్ చేస్తే, ఎకడమిక్ ఇయర్ బిగినింగ్‌లోనే వారు ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకోవడానికి వీలవుతుంది. దీనిని సెలెక్టు కమిటీకి పంపించవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు ప్రతి యూనివర్సిటీలో ఎకడమిక్ కౌన్సిల్ వుంది. ఈ ఎకడమిక్ కౌన్సిల్—కోర్సులు ఏమీ వుండాలి, సిలబస్ ఏవిధంగా వుండాలి, మొదలైన విషయాలు ఇయర్ ఎండింగ్‌లో, ప్రతి సంవత్సరం, కూర్చుని డిసైడ్ చేస్తారు. ఇప్పుడు యీ కమీషనరేట్ స్టేట్ లెవల్‌లో యీ విషయాలు నిర్ణయించిన తరువాత, కౌన్సిల్ యొక్క బాధ్యతలు వాటి నుండి తీసివేయడం జరుగుతున్నది కాబట్టి ఆ కౌన్సిల్సును కూడ తీసివేస్తారా ? ఇది వున్నప్పుడు వాటి అవసరం యింక ఏమిటి ? ఆ విషయం చెబుతారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :— ఎకడమిక్ కౌన్సిల్స్ వుంటాయి. తీసివేయవలసిన అవసరం లేదు. యూనివర్సిటీస్ కోఆర్డినేషన్‌తో కామన్ కోడ్ ఆఫ్ సిలబస్ తయారవుతుంది. పోస్టుగ్రాడ్యుయేషన్ లెవెల్‌లో—ఎం.ఎ; ఎం.ఎస్‌సి; ఎం.కాం—వీటి లెవెల్‌లో యూనివర్సిటీ వారి యిష్టం వచ్చినట్లుగా నిర్ణయిస్తాయి గ్రాడ్యుయేషన్ లెవెల్‌లో—బి.ఎ., బి.ఎస్‌సి., బి.కాం. — ఆ స్థాయిలో

కామన్ కోర్స్ సిలబస్ కావాలని సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు; అది ఎకడమిక్ కౌన్సిల్ కోఆర్డినేషన్‌తో ఏర్పాటు చేసుకుంటారు. అందువల్ల, ఎకడమిక్ కౌన్సిల్ అట్లానే వుంటాయి.

Mr. Deputy Speaker: The Question is:

(1) "That the Bill be referred to a Select Committee,"

(2) "That the Bill be circulated for the purpose of eliciting
9-30 a.m. Public opinion."

The motion was negtived.

(Sri N. Raghava Reddy pressed for division)

The House divided thus: -

| | | |
|---|---|---|
| Ayes | .... | 34 |
| Noes | .... | 85 |
| Neutrals: | | Nil |

The Motion was declered lost.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) :— అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రెడ్‌టేపిజమ్ తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తూనే వున్నాయి. ఆ డైరెక్షన్‌లో అనేక కమిటీల నియామకం, వారి సలహాల మేరకు కొంత సవరణ చేయడం జరుగుతున్నది. అలాగే ఇటీవల మన రాష్ట్ర ప్రభుత్వం కూడా రుస్తుంజీ కమిటీని ఏర్పాటు చేసింది. ఆ దాని పైన ఒకటి నంబర్ ఆఫ్ పోస్ట్సు పెట్టకుండా తగ్గించాలని రుస్తుంజీ కమిటీ సజెస్టు చేసినట్లు చూశాం. నంబర్ ఆఫ్ అథారిటీస్ తగ్గించి ప్రజలకు దగ్గరగా డెసిషన్ తీసుకునే అథారిటీ వుండాలనుకునే రోజులలో ఉన్న అథారిటీస్ చాలక కొత్త దానిని సృష్టించి రెడ్ టేపిజమ్‌ని ఎక్కువ చేయడానికి, నిర్ణయాలు ఆలస్యం కావడానికి, ప్రజలను ఇంకా కొన్నాళ్ళు చోటుకు తిప్పడానికి ఈ బిల్లు దోహదం చేస్తున్నది కనుక నేను ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను. తక్కువ అథారిటీస్ వుండాలనే ఉద్దేశ్యముతోనే రెవిన్యూ బోర్డును రద్దు చేయడం జరిగింది. అలాంటి సందర్భంలో క్రొత్త సంస్థ కమిషనరేట్ పెట్టడం సమంజసం కాదు. ఆరోగ్యకరమైన ప్రభుత్వవిధానానికి మంచిది కాదు. 4 మ్యాన్ కమిటీని ఏర్పాటు చేశామని వారిచ్చిన సూచనలప్రకారం ఈ బిల్లును తెచ్చామని ఈ బిల్లుయొక్క ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్ట్స్‌లో చెప్పారు. కమీషనరేట్ ఏర్పాటు చేయాలనే అభిప్రాయం వున్నట్లుగా ముఖ్యమంత్రిగారు ప్రకటించినట్లు విద్యా మంత్రి గారు చెప్పారు. ఈ అభిప్రాయం వారికి గతములోనే వుంటే దానికనుకూలంగా సూచనలు తీసుకొనడానికి కమిటీని ఏర్పాటు చేసినట్లు కన్పిస్తున్నది. కాని 4 మ్యాన్ కమిటి అడ్వైజరీ కమీషన్‌ను నియమించాలని సూచించారు తప్ప ఈ పవర్స్‌తో వున్న బాడీ నెత్తిన కూర్చోబెట్టాలని సూచన చేయలేదు. దానికి విరుద్ధముగా ఈ బిల్లును తీసుకు వచ్చారు.

(శ్రీ సి. ఆనందరావు ఇన్ ది చెయిర్)

ఈ బిల్లు కంటె [illegible]లోకి వద్దాము. ఇది యూనివర్శిటీల అటానమీని పూర్తిగా హరించి వేస్తున్నది అనడంలో సందేహం లేదు. ఇప్పటికే సిండికేట్లను రద్దు చేయడం ద్వారా యూనివర్శిటీల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను హరించి వేయడం జరిగింది. ఛాన్సలర్‌గా గవర్నరు కాకుండా ముఖ్యమంత్రిని పెట్టుకొన్నారు, వైస్ ఛాన్సలర్, సిండికేట్ మెంబర్స్ నియామకానికి సంబంధించి యూనివర్శిటీకి స్వేచ్ఛ లేకుండా గవర్నమెంటు గుప్పెట్లో పెట్టుకొనడం జరిగింది. ఆ ఉన్న స్వేచ్ఛను ఈ బిల్లు హరించి వేస్తోంది. యూనివర్శిటీలకు అటానమీ అనేది మన రాష్ట్రానికి సంబంధించినదే కాదు ప్రపంచ వ్యాప్తముగా వున్న ట్రెండ్ అది అని మనవిచేస్తున్నాను. ప్రజాస్వామిక దేశాలలో వుంది. సోషలిస్టు దేశాలలో వుంది. నియంతృత్వ దేశాలలో వుంది. యూనివర్శిటీలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను తీసివేయకుండా వుంచుతున్న ఉత్తమ సంప్రదాయం ప్రపంచమంతటా వుంది. కొన్ని పవర్స్ లాగివేయడమే కాకుండా గవర్నమెంటు గుప్పిట్లో పెట్టుకోడానికి దారి తీస్తున్నది. యూనివర్శిటీలో ఏదైనా పోస్ట్ శాంక్షన్ చేయవలసివస్తే కమీషనరేట్ శాంక్షన్ చేసిన తరువాత యూనివర్శిటీలో ఫిల్ అప్ చేయాలి. యూనివర్శిటీ డిపార్టుమెంటును కమీషనరేట్ అధికారులు వెళ్లి ఇనస్పెక్ట్ చేయవచ్చునట. ఏమైనా లోపాలు డిటెక్ట్ చేయవచ్చునట. వారు డైరెక్షన్ ఇస్తే యూనివర్శిటీ తప్పకుండా అమలు జరిపి తీరాలట. నా చిన్నతనంలో చూశాను. ఎలిమెంటరీ స్కూల్స్‌ని స్కూల్స్ ఇనస్పెక్టరు ఇనస్పెక్ట్ చేసి డైరెక్షన్స్ ఇచ్చేవారు. అప్పుడప్పుడు డి.ఇ.ఓ. వచ్చి డైరెక్షన్స్ యిచ్చేవారు. ఉపాధ్యాయులు చిత్తం, చిత్తమంటూ వాటిని అమలు జరుపుతూ వుండేవారు. అలా ఈ యూనివర్శిటీలను ఎలిమెంటరీ స్కూల్స్ స్థాయికి రెడ్యూస్ చేసినట్లు కనిపిస్తున్నది. ఆ ఇనస్పెక్టింగ్ బాడీ డైరెక్షన్స్‌ని యూనివర్శిటీలు అమలు చేయాలని దీనిలో వుంది. అంటే యూనివర్శిటీల అటానమీ ఏమయిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఇండిపెండెంటు బాడీగా చేశామని మంత్రిగారన్నారు. యూనివర్శిటీ నెత్తిన కమీషనరేట్‌ని కూర్చోబెడుతున్నారు. కమీషనరేట్ జుట్టు గవర్నమెంటు చేతిలో పెట్టుకుని వుంటారు. ప్రభుత్వం తన ఉద్దేశాన్ని నెరవేర్చుకొనడానికి ఈ బిల్లును తీసుకువస్తున్నారని మనవి చేస్తున్నాను, గవర్నమెంటు గుప్పెటలో పెట్టుకొన్నారనేదానికి ఉదాహరణ చెబుతాను 3 సంవత్సరాలకు కమిటీ నియామకం జరుగుతుందన్నారు. క్లాజు 6లో Appointments have to be made "for such term as may be specified in the order of appointment which shall not exceed three years. ....." అన్నారు. అంటే ఆ కమిటీ టరమ్ 3 సంవత్సరాలు కాదు. కొందరు 3 నెలలు వుండవచ్చు. కొందరు వారికి విధేయులుగా వుంటే 6 మాసాలు ఉండవచ్చు. సంవత్సరం యివ్వవచ్చు. ఇలా వైడ్ పవర్స్ తీసుకొనడమంటే కమిటీని తన గుప్పెట్లో పెట్టుకొనడమన్న మాట. అటువంటి ఉద్దేశ్యం లేకపోతే కమిటీ టరమ్ 3 సంవత్సరాలు అని పెట్టవచ్చు. 3 సంవత్సరాలకు

లోపల ఎంతకాలానికయినా పెట్టవచ్చునంటే వాటి లొంగుబాటుగా వుంటారా లేదా అని చూస్తారు. కాబట్టి [illegible] క్లాజు 16 చూడండి. పాలసీ మేటర్స్ పైన ఎమర్జెన్సీ సమయంలో కమీషనరేట్‌కు గవర్నమెంటు డైరెక్షన్స్ ఇవ్వవచ్చు. అవును కాదు అని నిర్ణయం చేసే అధికారం గవర్నమెంటుకు వుంది అని చెప్పారు. Under the guise of policy and emergency, the Government can give any direction and get them implemented by this Commission. That is the purpose and object of
9-40 a.m. this Bill. తరువాత యీ కమీషనరేట్‌కు సంబంధించి తన ప్రొసీడింగ్స్, బిజినెస్, కండక్ట్ ఆఫ్ రూల్స్ యివి అన్నీ కూడా ప్రభుత్వ అప్రూవల్ అయితేనే దే విల్ కమ్ ఇన్‌టూ ఫోర్స్ అన్నారు. అన్ని రకాల కమీషనరేట్‌ను ప్రభుత్వం తన చేతిలో పెట్టుకున్నది. దానికి స్వేచ్ఛ లేదు. అధికారం లేదు. క్రింది వాటి మీద దానికి అధికారం ఇచ్చారు. ఇంతకని మినిస్టరుగారు చెప్పిన వుద్దేశం సరైనదిగా లేదు. పోతే క్రింద కాలేజీలకు యూనివర్శిటీలకు సంబంధించి సాంక్షన్ ఆఫ్ న్యూ పోస్ట్స్ కమీషనరేట్ యిస్తుందట. అంటే యీ సాంక్షన్ పోస్టులు మూడు అంతస్థులు దాటి రావాలి. యూనివర్శిటీ దాటి కాలేజీలకు, యింటర్మీడియేట్ బోర్డుకు రావాలి. ఇన్ని అంతస్థులు దాటి ఒక్కొక్క పోస్టుకు తిరగడం, సాంక్షను చేయించుకోవడం అంటే దానిలో వున్న ఆంతర్యం ఏమిటో అర్థం చేసుకోవాలి అంతకంటే విచిత్రమేమిటంటే, ప్రైవేటు కాలేజీలలో ట్రాన్స్‌ఫర్ ఆఫ్ లెక్చరర్స్ యీ డైరెక్టరేట్‌కు వుంటుంది, డైరక్టరు ఆఫ్ ఎడ్యుకేషను చేయలేదా, జూనియర్ కాలేజీలకు యింటర్మీడియేట్ బోర్డు సెక్రటరీ చేయలేడా? ఇంత పెద్ద [illegible] బాడీ దానికి వుండాలా? అంటే ఇది ప్రభుత్వానికి దగ్గరగా వుంటుంది, కాబట్టి దానిచేత చేయించడానికి యీ పనులు యిస్తున్నారు. ఈ సుబ్బారావు ఎక్స్‌పర్టు కమిటీని వేశామంటున్నారు. ఆ కమిటీ చెప్పినట్లుగా అడ్వయిజరీ బాడీని పెట్టుకోవచ్చు ఈ రకంగా ట్రాన్స్‌ఫర్సు చేయడానికి ఒక బాడీని సృష్టించవలసిన అవసరం లేదు. దానివలన ప్రభుత్వ యింటర్‌ఫియరెన్స్ వుండి వారి అబ్జక్టివ్, పొలిటికల్ పర్పస్ నెరవేరుతుందని దీనిని సృష్టిస్తున్నారని అర్థం అవుతుంది కమీషనరేట్‌లో వున్న సభ్యులు చూస్తే ప్రెసిడెంటు, ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ గాకుండా యింకా పది మంది సభ్యులను పెట్టారు. ఎక్స్‌అఫిషియో సెక్రటరీ, అఫిషియల్స్ అంటే అర్థం చేసుకోవచ్చు. అట్లాగే ఎడ్యుకేషనిస్ట్సను నలుగురిని యూనివర్శిటీ నుండి నామినేట్ చేస్తారట. 18 మందితో కూడిన బాడీ డిసిషను తీసుకొని పని చేయడం చాలా కష్టం అవుతుంది. నెంబరు ఆఫ్ మెంబర్సును తగ్గించాలని మనవి చేస్తున్నాను. ఒక ప్రక్కన అఫిషియల్ మెంబర్సు యింత మంది వుండగా నాన్ అఫిషియల్స్‌ను మరో ఆరుగురిని దానిలో పెట్టవలసిన అవసరం లేదు. అందులో ఛైర్మన్ ఎడ్యుకేషనల్ ఎక్స్‌పెర్ట్, వైస్‌ఛైర్మన్, మెంబర్సు కూడ అందరు ఎడ్యుకేషనల్ ఎక్స్‌పెర్ట్స్. వారుగాక పైగా ఒక ఎడ్యుకేషనల్ ఎక్స్‌పెర్ట్ అని యింకొక అతనిని ప్రత్యేకంగా తీసుకురావలసిన అవసరం లేదు.

ఇది కేవలం పొలిటికల్ రిహాబిలిటేషనుకొరకు పనికివస్తుందితప్ప మరొకటి కాదని, మంది ఎక్కువ అయి పని తక్కువ అవుతుంది తప్ప మరొకటి వుండదని మనవి చేస్తున్నాను. ఇకపోతే దానివల్ల, ప్రభుత్వ ఫైనాన్సియల్ పొజిషన్ చూస్తే – ఒక ప్రక్క సొంతను అయిన పోస్టులకు యిచ్చిన జి. ఓ ప్రకారము డబ్బు యివ్వడం లేదు. జూనియర్ కాలేజీలలో పది నెలలుగా లెక్చరర్సుకు జీతాలు లేక నానా అవస్థలు పడుతున్నారు. తిండి లేక కొంత మంది కాలేజిల వద్ద పస్తులు పడి వున్నటువంటి పరిస్థిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఒక ప్రక్క ఎడ్యుకేషను డిపార్టుమెంటులో డబ్బు లేని అవస్థలు పడుతూ మరో ప్రక్కన యిటువంటి వాటిని సృష్టించి బోలెడు డబ్బు ఖర్చు పెట్టడం న్యాయం కాదు. ప్రభుత్వం కాన్షియస్‌తో దీనికి యింత ఎక్స్‌పెండిచరు అవుతుందని చెప్పకుండా, యిప్పటికిప్పుడె చెప్పడానికి వీలు లేదని సుమారు రెండు లక్షలు అవుతుందని చెప్పడం ఎంత అబ్జర్డ్‌గా వుందో ఆలోచించండి. వారు కాంటెంప్లేట్ చేసిన బాడిని ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్‌గా తీసుకువస్తే కనీసం ఎస్టాబ్లిష్‌మెంటు చార్జెస్ సంవత్సరానికి రెండు కోట్లు అవుతుంది. రెండు లక్షలు, చైర్మన్, వైస్ చైర్మన్, ఆఫీసు అద్దెలకు చాలవు. తాత్కాలికంగా అనుకున్నామని చెబుతున్నారు. అది మిస్ లీడింగు అని మనవి చేస్తున్నాను. కనీసం రెండు కోట్లు అయినా దీని మీద ఖర్చు అవుతుంది, వృధా అయిపోతుంది సొమ్ము దానికి బదులుగా ఎంతో అవస్థ పడుతున్న కాలేజీలకు గ్రాంటు యిస్తే మరింత ఎక్కువ వుపయోగం వుంటుంది. ఎడ్యుకేషను యొక్క ఎక్స్‌పాన్షన్ కొరకు యీ నాడు ప్రభుత్వం కొత్త కాలేజీలను తెరిచే పరిస్థితిలేదు. అట్లాగే మెడికల్, యింజనీరింగు, సైన్స్, ఆర్ట్సు కాలేజీలను తెచ్చే పరిస్థితి లేదు. ఉన్న డిమాండును మీట్ కావడానికి పరిస్థితి లేదు. ప్రైవేటువ్యక్తులు తెరువడానికి అవకాశం లేకుండా అనేక రిస్ట్రిక్షన్సు యింపోజ్ చేశారు. అవి చాలవా అన్నట్లు అదనమైనటువంటి రిస్ట్రిక్షన్సును యింపోజ్ చేస్తూ అదనమైనటువంటి అథారిటీని సృష్టించడం వల్ల ఎక్స్‌పాన్షన్ ఆఫ్ ఎడ్యుకేషనుకు అది హిండ్రన్స్‌గా పని చేస్తుంది. అడ్మినిస్ట్రేటివ్ డిసిషన్సు తీసుకోవడములో రెడ్‌టేపిజంను పెంచడానికి దోహదం చేస్తుందని మనవి చేస్తున్నాను. కాకపోతే ఒక అడ్వైయిజరీ బాడీని పెట్టుకోవచ్చు. దాని ద్వారా డైరక్టరేట్, ఇంటర్మీడియేట్, యింజనీరింగు లాంటి కాలేజీల యాక్టివిటీస్‌ను కోఆర్డినేట్ చేసుకోవచ్చు. అది తప్ప ఒక స్టాట్యూటరీ బాడీని క్రియేట్ చేయవలసిన అవసరం లేదు. అది క్రియేట్ చేసినప్పటికీ మెడికల్ యూనివర్శిటి బయటనే వుండిపోతున్నది. దీని కొరకు యింత ఖర్చు పెట్టడం మంచిది కాదు. ప్రభుత్వం అవసరమైన వాటికి డబ్బు లేదంటూ దీని మీద ఖర్చు పెట్టడం వేస్ట్ అని పబ్లిక్ ఒపీనియన్ ఎలిసిట్ చేయడానికి దీనిని సెలక్ట్ కమిటికి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వర రావు :—అధ్యక్షా, మేము యిదివరకు అభిప్రాయపడినట్లు యీ బిల్లు చాలా మౌలికమైనటువంటి సాంఘిక విజ్ఞాన సమస్యలపైన ఒక నిర్ణయాత్మకమైన మలుపును త్రిప్పే సమస్యను గురించి

ప్రవేశ పెట్టడం జరిగింది. దాని పైన పరిశీలన గావించినా, అనుభవజ్ఞుల అనుభవాలను ఎంత ఎక్కువ సేకరించినా అంత ఉపయోగం వుంటుంది, ఆ దురా నష్టం ఏమీ లేదు. విద్యామంత్రి గారు చ [illegible] యున్నారు [illegible] కమిటీని వేసి పరిశీలన చేసి చర్చలు జరిపి సెమినారు జరిపి, అందరి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. అదే విధంగా మన విధంగా రాష్ట్రములో గత 30, 40 సంవత్సరాల అనుభవాన్ని బట్టి మానవ విద్యను సంబంధించిన విధానం గురించి యీ ప్రభుత్వం ఈ ప్రయత్నం చాలా సక్రమ మార్గములో సక్రమ త్రిదిష్ట, ప్రయోజనకరం చేసి సాంఘిక పరిణామాలను దృష్టిలో పెట్టుకొని యీనాటి యువతరము బాధ్యతలను బాగా పరిశీలన చేసి వారి శక్తి యుక్తులను సరైన మార్గములో మళ్ళించడానికి పా [illegible] కంగా వు యుక్తమైనటువంటి ఫలితాలను సాధించడానికి, వారి సేవ ద్వారా వారి ఉపాధి కల్పించే కుండా, వారు స్వయంగా విజ్ఞాన సంపన్నలు కావడానికి — ఎ [illegible] వైతే [illegible] — రెండు కూడ సమకాలములో [illegible] చడమనేది నిజంగా అభినందించ వలసిన మంచి ప్రయత్నం, మంచి ప్రక్రియ అని మనవి చేస్తున్నాను. అయితే యిది మన రాష్ట్రం వరకే పరిమితం కాదు. ఈ విద్యా విధానం గాని యిలాంటి కొన్ని విధానాలు గాని యావత్తు భారత దేశములో వస్తే తప్ప ఒక రాష్ట్రములో విడదీసి చేయడానికి వీలు లేదు. దురదృష్టవశాత్తు, నూతన విద్యా విధానం అంటూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా విధానాన్ని పరిశీలిస్తే అది ఏ మాత్రం కూడ మన రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన నూతన విద్యా విధానానికి సమతూకానికి గాని పోల్చడానికి గాని అనుకూలంగా కనపడడం లేదు. ఏమైనా స్కూల్సు ఎక్కడ పెట్టాలి, విద్యార్థులలో టాలెంట్ ఎక్కడ వుంటుంది, ఎవరి వద్ద వుంటుంది, సెలక్టివ్ పాఠశాలలు పెట్టాలి, మిగతా వారందరిని సామాన్య ప్రజలుగా నడిపించాలనే పద్ధతిలో అక్కడక్కడ ప్రయోగాలు చేసే పద్ధతిలో వుంది తప్ప ఒక నిశ్చయమైనటువంటి దృక్పథం అవసరమని ఆ దృక్పథాన్ని అచరించడానికి కృతనిశ్చయముతో చేసిన ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం యింకా చేయలేదు. కేంద్ర ప్రభుత్వం అటువంటి ప్రయత్నం చేయనప్పుడు విద్యా విధానం యావత్తు భారత దేశములో విడదీయరానిదిగా వున్నప్పుడు ఒక రాష్ట్రము తనయొక్క మంచి ఆలోచనను తన రాష్ట్రం వరకు పరిమితం చేసి ఏ విధంగా ప్రయోజనం సాధించగలుగుతుంది లేకపోతే అదొక ప్రయోగముగా మిగిలిపోయి కొన్ని సత్ఫలితాలు ఎక్కువ దుష్ఫలితాలు యిచ్చి మళ్లీ తిరిగి పునరాలోచన చేయడానికి వుపయోగపడుతుందేమోననే భయం మాలాంటివారికి కలుగక మానదు. బహుశః ప్రభుత్వానికి కూడ ఆ భయం లేకపోలేదు. అటువంటి పరిస్థితులలో విద్య గురించి — యిది ఏమైనప్పటికీ — ఉన్నత విద్య గురించి అది ప్రయోజనకరం కావాలని సాంఘిక ఉపాధికి, విజ్ఞానాభివృద్ధికి దోహదం కావాలని, ప్రభుత్వము వారు చేసే ఆలోచనతో, ఆ ధ్యేయముతో, ఆ లక్ష్యముతో నేను నా పార్టీ నూటికి నూరు పాళ్లు ఆమోదాన్ని ప్రకటిస్తున్నామని మనవి చేస్తున్నాను. అయితే యితర రంగాలలో లాగానే ఒక బృహత్తర

మైనటువంటి, వున్నతమైనటువంటి ఆలోచన వస్తే ఆ ఆలోచనను సాధించడానికి అందులో విద్యా విషయకంగా వున్న దానిని - ఏదో సులభతరంగా కొన్ని చట్టాలు చేసి కొన్ని రూల్సు చేసి ఒక చట్టం పాసు చేస్తే చాలు అయిపోతుంది అని నేను అనుకోవడం లేదు. కనీసం విద్యామంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా ఈ లోటుపాటులను ఆలోచిస్తే వారికే అర్థము అవుతుంది. ఒకటి- 9-50 a.m.
కేంద్ర ప్రభుత్వంతో ముడిపడి ఉంది. రెండవది - మన రాష్ట్రంలో, మన సమాజంలో దశాబ్దాలుగా ఉన్నటువంటి విద్యా విధానం ప్రొడక్టివ్ కాదు ఈనాడు ఉన్నటువంటి విద్యా విధానం ప్రొడక్టివ్ కాదు. ఈ వేళ తలపెడుతున్నది ప్రొడక్టివ్ విద్యా విధానం. ఈ నాడు అమలులో ఉన్నది కౌంటరు ప్రొడక్టివ్. నా కుమారుడిని నేను చదివిస్తే వాడు ఉపయోగపడేవిధంగా ఉండడం లేదు. సమాజంపైన భారంగా తయారవుతున్నాడు. సమస్యలను పరిష్కారం చేయలేకుండా పోతున్నాడు. సంఘానికి, సమాజానికి కొత్త సమస్యలు సృష్టించి అందజేస్తున్నాడు. అటువంటి పనికిరాని తిరోగమన పూర్వకమైన, దేశ అవసరాలకు విరుద్ధమైనటువంటి విద్యా విధానంలో ఈనాడు మనం ఉన్నాము. ఏ పరిస్థితులలో కూడా ఉత్పాదనకు తోడ్పడడం లేదు. ఈ వేళ లక్షలాది గ్రాడ్యుయేట్సు - ఆర్ట్సు, సైన్సు చదివిన వారు, ఎమ్.ఎస్‌సి, ఎమ్.ఎ, చదివిన వారు, డబుల్ గ్రాడ్యుయేట్సు స్వయం ఉపాధి కల్పించుకునే శక్తిలో లేరు. వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడే శక్తిలో లేరు. సాంఘిక సమస్యల పరిష్కారానికి ఏమాత్రం దోహదం చేసే పరిస్థితులలో లేరు. గవర్నమెంటు ఉద్యోగాలు దొరికితే, ప్రయివేటు సంస్థలలో ఉద్యోగాలు దొరికితే, కార్పొరేషన్సులో ఉద్యోగాలు దొరికితే బ్రతుకుతాము లేకపోతే మీ ప్రభుత్వాలను, మిమ్ములను, మీ రాజకీయాలను సర్వనాశనం చేస్తాము అని మాట్లాడుతున్నారు తప్ప ఒక ప్రయోజనకరమైన క్రియేటివిటీతో ఆలోచించడం లేదు. కారణం ఏమిటో ఆలోచించడం లేదు. మెకాలే నాటి బూజుపట్టిన విద్యా విధానం యొక్క బంధనాలలో ఈనాటికి కూడా మన యువతరం ఇంకా ఉంది. యువతరం అందులో ఉండడం అది దాని తప్పు కాదు ఈ సమాజంలో ఆ విధానం తప్ప ఏమాత్రం మార్పు లేదు. నేను 40 సంవత్సరాలనుంచి చూస్తూన్నాను. ఎప్పుడు బిల్లు వచ్చినా, ఎప్పుడు విద్యా మంత్రి మాట్లాడినా ఇప్పుడు బ్రహ్మాస్త్రం ప్రయోగం చేస్తున్నాము, ఈ విద్యను మార్చి వేస్తున్నామని చెప్పి ప్రయోగాలు చేసారు ప్రయోజనం ఏమీ లేదు. ఈ వేళ మళ్లీ ప్రయోగం చేస్తున్నారు. నమ్మాలని చెబుతున్నారు, నేను సంపూర్ణంగా నమ్ముతున్నాను. నమ్మడానికి

(Sri C. Ananda Rao in the Chair)

నాకేమి అభ్యంతరం లేదు. మీ సిద్ధాంతం బాగా ఉంది, అభిప్రాయాలు బాగా ఉన్నాయి, ఉత్పాదకంగా ఉండాలని అంటున్నారు, నాకేమి అభ్యంతరం లేదు. కాని దానిని అమలు చేసేటప్పుడు ఈనాడు కమీషనరేట్ అనే వ్యవస్థను సృష్టిస్తే ఈ సమస్యలన్నింటికీ పరిష్కార మార్గం అనుకుంటే నేను దానిని నమ్మడానికి వీలు లేదు. మీ లక్ష్య శుద్ధి, చిత్త శుద్ధి ఆచరించడానికి ఈ కమీషనరేట్ మాత్రమే

సరిపోదు. కమీషనరేట్ అనే సూపర్వైజరీ ద్వారా మొత్తం సెక్రటేరియట్‌ను, డైరక్టరేట్‌ను, యూనివర్శిటీ గ్రాంట్సు కమీషన్‌ను, యూనివర్శిటీలను అన్నింటిపైన చెలామణి చేయాలనుకొంటే కాదు. ఆ విధంగా చెలామణి చేసే శక్తి ఈ కమీషనరేట్‌కు లేదు. మొత్తం వ్యవస్థలో, మొత్తం విద్యా ప్రణాళికలో ఈ కమీషనరేట్ చిన్న సూపర్వైజరీ మాత్రమే. మీరు అనుకున్న నిర్ణయాలను అమలు పరచే శక్తి, సామర్థ్యాలన్నీ దీనికి లేవు. దీని గురించి సుదీర్ఘంగా ఆలోచించే సమస్య కాదు. ఈ సమస్యను ఈ బిల్లు ద్వారా పరిష్కరించగలుగుతాము అంటే నేను నమ్మలేను. ఇప్పటికే నాకు విశ్వాసం ఎక్కువగా ఉంది, నా ఆశ ఎక్కువగా ఉంది, అనుభవం ఎక్కువగా ఉంది. కాని ఈ ప్రయత్నం సరిపోతుందని, ఈ ప్రయత్నం ఫలిస్తుందని నాకు నమ్మకం, విశ్వాసం లేనందుకు విచారం ప్రకటించవలసి ఉంటుంది. నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. యూనివర్శిటీస్‌తో అటానమీ ఉండాలని అనుకుంటున్నాము. అటానమీ అనేది నేను అంగీకరిస్తున్నాను. దీనిలో అటానమీ పోగొడుతుందని గౌరవ సభ్యులు చెప్పారు, నిజమే. అటానమీ ఉన్నప్పుడు కూడా విద్య నడవలేదా? Autonomy, by itself, is not a golden principle. అటానమీ అవసరమే కాని ఈ నాటి విద్యావిధానంలో, ప్రయోజనం లేని విద్యా విధానంలో అటానమీ యూనివర్శిటీలు ఏమి పని చేసాయి? వైస్ ఛాన్సలర్లు, ప్రొఫెసర్లు, వారి ఏకడమిక్ కౌన్సిల్సు... ఎంతో చేసిన తీర్మానాలు, వారు నడిపించిన విద్యావిధానం దేనికి తోడ్పడింది? ఈ వేళ మంత్రిగారు కమీషనరేట్ అనే బిల్లుకు బదులుగా నూతన విద్యావిధానాన్ని ఈ విధంగా పొందుపరుస్తున్నామని చెప్పి ఒక సమగ్రమైన బిలు పెడితే బాగుంటుంది. ప్రాథమిక స్థాయినుంచి సెకండరీ స్టేజి, ఇంటర్మీడియట్ స్టేజి, ఆ తరువాత పోస్టుగ్రాడ్యుయేషన్ స్టేజి-2, 3 దశలలో నూతన విద్యావిధానాన్ని, ప్రయోజనాత్మకమైన విద్యావిధానాన్ని, ఉరుకులు పరుగులు తీస్తున్న సాంఘికావసరాల పరిష్కారాలకు ఉపయోగ పడే విద్యావిధానాన్ని నేను సూత్రప్రాయంగా ఉద్దేశాన్ని బలపరుస్తూ - ఈ బిల్లును, విధానాన్ని, నిర్వచనాన్ని, సూత్రాలను వ్యతిరేకిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

10-00 a.m. డా. కె. వీరయ్య (వేమూరు):- అధ్యక్షా, విద్యా రంగాన్ని ఆవరించి నటువంటి నిశీధిని తొలగించి, జాగృతం చేసి, పదును పెట్టాలనే ఉద్దేశంతో తెచ్చిన ఈ బిల్లును సమర్థిస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి విద్యా రంగంలో చాలా మార్పులు వచ్చాయి. బ్రిటిష్ వారి కాలం నాటి కానిస విద్యా విధానం నుంచి ఎన్నో మార్పులు తెచ్చారు. నెహ్రూ కాలం నుంచి కూడా నూతన విద్యా విధానం తీసుకురావాలనే ప్రయత్నంలో లక్ష్మణస్వామి మొదలియార్, రాధాకృష్ణ, కొఠారి కమిటీలను వేసి వారి సలహాలు తీసుకోవడం జరిగింది. జాతీయ రంగంలో ఈ నిర్ణయాలు అన్నిటినీ తీసుకుని, వాటిలోను మంచిని సేకరించి, ఒక నూతన విద్యా విధానం ఇంతవరకు తీసుకురాలేదు. దేశం మొత్తం దృష్టిలో పెట్టుకుని నూతన విద్యా విధానం తీసుకురావడం గాని

మార్పులు తీసుకురావడం గానీ జరగలేదు. ఈ రోజు రాజీవ్ గాంధీగారు నూతన విద్యా విధానం ఒకటి చెప్పారు గానీ అది నూతన విద్యా విధానం లాగా లేదు - ఇంకా వెనక్కు తీసుకు వెళ్ళేదిగా ఉంది దేశ వ్యాప్తంగా ఏమీ జరుగుతోంది అని కాకుండా – ఈ రాష్ట్రంలో విద్యా విధానంలో మార్పు జరగాలని విద్యా మంత్రి, ముఖ్య మంత్రి ఆలోచించి - వివిధ దశలలో, ప్రాథమిక విద్య, స్కూల్ ఎడ్యుకేషన్, హాయ్యర్ ఎడ్యుకేషన్ దశలలో మార్పులు తీసుకురావడం అనే దృక్పథంతో ఈ కమీషనరేట్ బిల్లు తీసుకు వచ్చారు. ఈ సందర్భంలో ముగ్గురు, నలుగురు వైస్ ఛాన్సలర్లతో కమిటీ వేయడం, వారు తమ రికమండేషన్సు ఇవ్వడం జరిగింది. అందులో కమీషనరేట్ ఆఫ్ హాయ్యర్ ఎడ్యుకేషన్ ఒకటి. ఈ సదుద్దేశంతో పెట్టిన ఈ కమీషనరేట్‌కు త్రీ టైర్ సిస్టం ఒకటి ఉంది. ఈనాడు కాలేజీలలో సీట్లకు రద్దీ ఎక్కువ అయిపోతున్నది ఇంకా కాలేజీలు ఇవ్వాలంటే ఆ అధికారం ఈ కమీషనరేట్ గుప్పెట్లో పెట్టుకుంటుందనే భయం వ్యక్తపరిచారు. కొత్త కాలేజీలు అవసరం లేదు. రామకృష్ణరావు కమీషన్ ఒక రిపోర్టు ఇచ్చారు. హాయ్యర్ ఎడ్యుకేషన్‌లో ప్రతిభావంతులైన వారు ఉంటే వారికి ప్రభుత్వ ఖర్చుతో విద్యనిస్తుంది. రెండవ వర్గం ప్రతిభావంతులు కాని వారు. ఆర్థికంగా వెనుకబడిన వారు, అట్టి వారికి ఓపెన్ యూనివర్శిటీ ద్వారా విద్య ఇప్పిస్తున్నారు. ఆర్థికంగా కలవారైతే ఇతర యూనివర్శిటీల ద్వారా విద్య నేర్చుకోవచ్చు. ఈ పద్ధతి ద్వారా కాలేజీలలో రద్దీ తగ్గించవచ్చు. నేటి సమాజ అవసరాలు తీర్చేందుకు కొత్త కోర్సులు పెట్టాలి. ఇంతవరకు ఈ విషయంలో సరైన చర్యలు ఏమీ జరగలేదు. లెరన్ వైల్ ఎర్నింగ్ విషయంలో కూడా ఈ కమిటీ రికమండ్ చేసింది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ఈ బిల్లు పెట్టారు. విద్యా మంత్రి చాలా త్యాగం చేశారనిపిస్తున్నది. విద్యా శాఖా మంత్రి అధికారాలు డైరక్టరేటు ఉంటేనే ఎక్కువ ఉంటాయి గానీ ఈ కమీషనరేట్ చేసినప్పుడు ఉండవు. కమీషనర్‌ను నియమించే విషయంలో ఒక సంవత్సరమా, రెండు, మూడు సంవత్సరాలా అనే విషయంలో వేరే దృక్పథం లేదు. వారు పదవీ విరమణ చేసేప్పుడు 62 సంవత్సరాలు మించి ఉండకూడదు అంటే ఒకటి, రెండు సంవత్సరాలు మాత్రం ఉంటారు. ఇది దురుద్దేశంతో కూడింది కాదు. యూనివర్శిటీలను ఇన్స్‌పెక్ట్ చేయాలి అనే దాని విషయంలో యూనివర్శిటీలకు ఎకడమిక్ కౌన్సిల్స్ ఉంటాయి – వారు సిలబస్ నిర్ణయించుకుంటారు. రాష్ట్రం అంతా ఒకే కోర్సులు ఉంటే విద్యార్థులు అవసరమైనప్పుడు ఒకచోటి నుంచి మరొకచోటికి మారడానికి అవకాశం ఉంటుంది. ఒకే కోర్సులు లేకపోతే ఈ ఎంట్రెన్స్ టెస్టులు బెడద ఎక్కువైపోయింది. పరీక్షల విధానంలో సంస్కరణలు బాగా జరిగితే ఆనాడు ఈ ఎంట్రెన్స్ టెస్టుల బెడద ఉండదు. కుక్క గొడుగుల్లా ట్యుటోరియల్ కాలేజీలు ఉండవు. యూనివర్శిటీలలో ఒకప్పుడు అటానమస్ ఉండేది. కాంగ్రెసు ప్రభుత్వం అంచెలు అంచెలుగా అటానమస్ తీసివేస్తూ వెంకటాద్రింగారు విద్యామంత్రిగా ఉన్నప్పుడు యూనివర్శిటీల అటానమస్

పూర్తిగా హరించారు. ఇప్పుడు ఇంక ఎవరు హరించడానికి ఏమీ లేదు. కనుక యూనివర్శిటీల అటానమస్ హరించేది ఏమీ లేదు ప్రభుత్వం కాబట్టి కొన్ని అధికారాలు చేతిలో పెట్టుకున్నా — కమీషనరేట్ ను స్థాపించి వారికి విస్తృతమైన అధికారాలు ఇచ్చి, వారికి ఇంకా స్వతంత్ర ప్రతిపత్తి కల్పిస్తుందని ఆశిస్తున్నాను. ఇటువంటి మార్పులతో బిలు తీసుకువచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ పరీక్ష, మెడికల్ ఎంట్రెన్స్ పరీక్ష చూస్తుంటే వీటిని ఎట్లా అడ్జస్టు చేయాలి అనిపిస్తున్నది. వీటిని ఏ విధం మార్చాలి? యెట్లా
10 10 a. m. ఆపివేయాలి? ఎంట్రెన్స్ టెస్టు అవసరం ఉందా? లేదా? అవసరం లేకపోతే యే విధంగా ఉండాలి? దీనికి పరిధులు యెట్లా ఉండాలి? వీటన్నింటిని చక్కగా క్షుణ్ణంగా ఆలోచించి చేయడానికి యింటలెక్చువల్స్‌తో ఒక సంఘాన్ని నియమించడం చాలా సంతోషించదగిన విషయం. ఆ మేరకు యీ బిల్లును తెచ్చినందుకు పూర్తిగా బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో దీనికి సంబంధం ఉన్నా లేకపోయినా నేషనల్ లెవెల్ లో రాష్ట్ర లెవెల్ లో వచ్చే తేడాను గురించి యిది ప్రస్తావనకు వస్తున్నాను. ఇప్పుడు నవోదయ స్కూల్స్ కేంద్ర ప్రభుత్వం పెట్టబోతోంది. ఈ నవోదయ స్కూల్స్, ఉత్తర దేశంలో ఉండే నవోదయ స్కూల్స్‌లో కేవలం హిందీ, ఇంగ్లీషు రెండు భాషలే ఉంటాయి. వారు ఆర్ట్సు హిందీ భాష లోనే నేర్చుకుంటారు. సైన్సు ఇంగ్లీషులో నేర్చుకుంటారు. వారి భాష హిందీ ఉంటుంది. కాని దక్షిణ దేశంలో కాని, బెంగాలులో కాని వచ్చేప్పటికి— మనకు తెలుగు భాష ఉంటుంది. వారు యేమి చెప్పినారంటే మన ఆర్ట్సు హిందీలో నేర్చుకోవాలి. మన సైన్సు ఇంగ్లీషులో నేర్చుకోవాలి. తమిళనాడు వారికి తమిళ భాష ఉంటుంది. వారి ఆర్ట్స్ తమిళంలో ఉంటుంది. కాని వారి ఆర్ట్సు హిందీలో నేర్చుకోవాలి. సైన్సు ఇంగ్లీషులో నేర్చుకోవాలి. ఇటువంటి దానివల్ల 6, 7 తరగతులు పూర్తయిన 8 వ తరగతిలో స్టాండర్డు వచ్చేప్పటికి ఒకే విధమైన విద్యా విధానం ఉండడానికి లేకుండా పోతుంది. ఈ ఆంధ్ర ప్రాంతంలో ఉండే విద్యార్థులు మూడు భాషలు నేర్చుకొని యింతకన్నా తక్కువ మేధావులయిన వారితో పోటీ చేసే పరిస్థితి వస్తున్నది. అందువల్ల 3 భాషలు ఉండే అన్ని చోట్ల 3 భాషలు ఉండాలి. కాని మెచ్యూరిటీ లేదనుకుంటే అక్కడ 2 భాషలే చాలు. ఒక భాషను తగ్గించండని మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి చెబుతున్నారు. కొంతమంది సభ్యులు చేసిన సూచనలు యిందులో మెన్షన్ చేసినారు. అనేక సమస్యలు కేంద్ర రాష్ట్రాల మధ్యన వచ్చినప్పటికీ వాటిని సమన్వయపరచుకొని ఒక నూతన విద్యా విధానాన్ని రూపొందించుకోవాలని, యింతకన్నా మార్గం లేదనే ఉద్దేశ్యంతో అందరి విద్యావేత్తల అభిప్రాయాలు స్వీకరించి యీ విధంగా విద్యామంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బిల్లును పూర్తిగా బలపరుస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి —అధ్యక్షా, విద్యామంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బిల్లులో యీ ధనార్జన, విద్యార్జన యెట్లా కన్పిస్తున్నదో నాకు అర్థం కావడం లేదు. మనకు స్వతంత్రం వచ్చి 38 సంవత్సరాలు దాటిపోయినా కూడా యీ నాటికి

60 కోట్ల మంది భారతదేశంలో నిరుద్యోగులుగా ఉండడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గుచేటు అని మనవిచేస్తున్నాను. ఈ విధంగా చదువుకొనే అవకాశాన్ని కత్తిరించబడుతోందని చెప్పడానికి చాలా నిదర్శనాలు ఉన్నాయి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పెట్టి, తద్వారా నవోదయ స్కూల్స్‌ను పెట్టి, అందులో పేదవారిని చేర్చి, అందులో ఉత్తీర్ణులయిన వారిని యీ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్‌కు వదిలి నీ దారి నీవు తీసుకో అని అంటే వారెట్లా సెలక్ట్ అవుతారు? రాష్ట్ర ప్రభుత్వం కూడా అటు వైపే ప్రయాణం చేస్తోంది అనిపిస్తున్నది. ఎందుచేతనంటే యిప్పుడు మన బిల్లులో యే కమిటీ రిపోర్టును పేర్కొన్నారో ఆ కమిటీ రిపోర్టు యేమి చెబుతున్నదంటే మన రాష్ట్రంలో మూడు రకాల ఉన్నత విద్య ఉండాలట. ఇప్పుడు నేను చెప్పినట్లుగా కొంతమందిని ఎంపిక చేసి ఆ మేరకు ఉద్యోగం యిచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ మేరకు కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్ పెట్టి వారిని ఎంపిక చేసి ఆ విధంగా వారికి మనము విద్యకు అవకాశం కల్పించాలని ఉంది. రెండవది దీనికి డబ్బులు చెల్లించుకోగలిగిన వారందరికీ అవకాశం యిచ్చి ఆ ఫీజులు అధికంగా పెట్టి ప్రయివేటు కళాశాలలు పెట్టి తద్వారా చదువు చెప్పాలట. మూడవ పద్ధతి యేమిటంటే దిక్కులేని వారు పేదవారు యెవరయితే ఉన్నారో వారికి శ్రవణం, దృశ్యం రెండూ పెట్టాలని యీ విధంగా వారికి యీ రెండూ పెట్టి, అందులో మీరు చూసి నేర్చుకుంటే నేర్చుకోండి లేకపోతే లేదు. మీ కర్మాన మీరు పోండి అని చెప్పి, యీ మూడు పద్ధతులు అప్పుడు కమిటీ వారు వారి రిపోర్టులో పెట్టినారు. ఈ మూడవ పద్ధతి ప్రకారం మీరు అందులో చూసి నేర్చుకొండని యే విధంగా పెట్టినారో నాకు అర్థం కావడం లేదు మంత్రిగారికి అర్థం అయితే వివరిస్తే తెలుసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. మొదటి పద్ధతి యేమిటంటే ఉద్యోగాలు యెన్ని ఉన్నాయో ఆ మేరకే చదువు చెప్పిస్తారట. రెండవది యేమిటంటే వీధి బడిలో చదివిన ఆయన యీ ఉద్యోగానికి పనికి వస్తారా? ఆయన యేమి అవుతారనేది మంత్రిగారు చెప్పాలి. ఫీజు యిచ్చి చదువుకున్న వీరు పలుకుబడి సంపాదించుకొని సీటు సంపాదిస్తారు. కాని మొట్టమొదట మీరు చదివించిన ఆయన సీటు రాక యింటికి పోతారు. అందువల్ల నిరుద్యోగం యెట్లా రాదో నాకు అర్థం కావడం లేదు. దానిని గురించి చెప్పాలి. ఎక్కడయినా కాంపిటీటివ్ పరీక్షలలో హిందీ పాఠశాలల్లో చదువుకున్న వారు పేదవారు యెట్లా సక్సెస్ అవుతారనేది మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను ఈ నాడు మనకున్న హైస్కూల్స్‌లో కాని అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో కాని అక్కడ చదువు చెప్పే వారు లేరనేది శాసన సభ్యులందరికీ తెలిసిన విషయమే. అటువంటప్పుడు ఆ విధంగా చదువుకొని వచ్చిన ఆయన కాంపిటీటివ్ పరీక్షలలో కూర్చుని యెట్లా ఉద్యోగం పొందుతాడనేది సమస్య. కేవలం కాన్వెంటు స్కూలులో చదువుకున్నవారు, ప్రత్యేకంగా ట్యూషన్ చెప్పించుకొని చదివిన వారే పొందగలరు. ఈ విధానం వల్ల పేదవారికి చదువుకోవడానికి అవకాశం లేకుండా పోతోందని చెప్పదలచుకున్నాను. దీనివల్ల ధనార్జనా, విద్యార్జన అనేది చెప్పుకోవడానికే

పనికి వస్తుంది, వాస్తవానికి పనికి రాదు. ధనార్జన సాధనంగా చేస్తున్నామని మనకు తెలుసు. పారిశ్రామిక రంగంలో ఉన్న పరిశ్రమలు మూతపడి పోతున్నాయి. ఒక వేపు పరిశ్రమల్లో [illegible] పెరుగుతూ ఉన్న [illegible] ప్రయోజనం చేయలేకపోతూ ఉంటే యిటువంటి విద్య ద్వారా జ్ఞానం కల్పిస్తామని అంటే హాస్యాస్పదంగా ఉంది. అసలు మనకు [illegible] నిరుద్యోగం పోవాలి, కాని సంపాదించి మనము ఉపయోగించుకోలేని స్థితిలో ఉంటే ఉపాధి యింకా పెరుగుతుంది. దీనికి యిది పద్ధతి కాదు. ఇప్పటికే కళాశాలలు ఎక్కువ అయినాయని ఆ కమిటీ సూచన చేసింది. మొత్తం 344 కళాశాలలో 3 లక్షల 18 వేలు చదువుతున్నారు. 1992కు యింకా 10 సంవత్సరములకు 4 లక్షలకు మించకుండా ఉండాలట. 3 లక్షల 88 వే మంది అంటే యింకా 4 లక్షల సుమారు 85 వే మంది పెరగవలసి వుంది. ఈ సంఖ్యాత్మకానికి [illegible] 4.8 పర సెంటు యిది పెరగకూడదని ఆ కమిటీ రిపోర్టు చెబుతుంది. అసలు ఈ విద్య మనకు ఎక్కువ అయిందా? 7–28 వయస్సు గ్రూపులో ఉన్న విద్యార్థులు 3 పర్సెంటు మంది మన రాష్ట్రంలో చదువుతున్నారు. ఈ 3 పర్సెంటు మంది ఉన్నత విద్యను అభ్యసించి ఉంటే యిది ఎక్కువ అయిందా? అసలు నిరుద్యోగుల సంఖ్య ఎక్కువ అయిందని అంటున్నారు.

10-20 a. m. కాదు. మేధాశక్తి ఉన్నప్పటికి మనకు రావలసినటువంటి శాస్త్రవేత్తలు సృష్టించబడుతూ ఉన్నా కూడా విదేశాలకు వెళ్ళిపోయి బ్రిటిష్ వారి పద్ధతిలాగ వారికి ఉపయోగపడే విధంగా గుమాస్తా పని చేసేందుకు ఉపయోగపడే విధంగా వారి మనకు విద్య నేర్పించారో అదే విధంగా మనం కూడా బ్రిటిష్ వారి పద్ధతిలాగ వ్యవహరిస్తున్నాము. ఆ విధంగా జరుగుతూ వస్తున్నాదని నేను చెప్పదలచుకున్నాను. కేంద్ర ప్రభుత్వము ఒక స్థితిలో ఉందని మొదట్లో చెప్పాను. కేంద్ర ప్రభుత్వము మొదటి పంచవర్ష ప్రణాళిలో విద్యకు 7.3 శాతము ఖర్చు పెడితే ఇప్పుడు విద్య మీద కేంద్ర ప్రభుత్వము ఒకటి శాతము ఖర్చు పెడుతున్నది. "నానాటికి తీసికట్టు నాగంభొట్లు" గా ఉంది కేంద్ర ప్రభుత్వము విద్య మీద ఖర్చు పెడుతున్న విధానం చూస్తే. కమిటీ రిపోర్టు చాలా బ్రహ్మాండంగా ఉందని చెప్పారు. ఇప్పుడు కమీషనరేట్ ఏర్పాటు చేస్తే ప్రస్తుతం ఉన్న డైరక్టరేట్ కన్నా ఎక్కువగా అదనంగా ఏమి విధులు నిర్వహిస్తుందో నాకు అర్థము కావడము లేదు. యూనివర్సిటీ అటానమీ ఉన్నప్పుడు బాగుగా విద్య నడవలేదా అని ఇందాక రాజేశ్వరరావు గారు ప్రశ్నించారు. కమీషనరేట్ ఉన్న సంస్థల కంటె ఎక్కువగా విద్య గురించి ప్రయత్నం చేయగలదా? ప్రభుత్వము డైరక్షన్సు యిస్తే యూనివర్సిటీలు సక్రమంగా వాటిని అమలు జరపడానికి సిద్ధంగా ఉంటుందా? మనం యింకా బానిస విద్య నుంచి బయట పడలేదు. మన భాష గురించి మనం పట్టించుకోవడం లేదు. యిప్పటికీ ఎసెంబ్లీలో బిల్సు పాసు చేసేటప్పుడు నోక్ హేవ్ ఇట్, నోస్ హేవ్ ఇట్, ఏస్ హేవ్ ఇట్, ఏస్ హేవ్ ఇట్, అని యిప్పటికి యింగ్లీషులోనే ప్రొసీడింగ్సు జరుపుతున్నారు. అవును, కాదు అని ఎందుకు ప్రొసీడింగ్సు జరుపరు? తెలుగులో ప్రొసీడింగ్సు నడవడానికి

బిల్లు పాసు చేసేటప్పుడు అవకాశం ఉన్నా మనం ఆ విధంగా ప్రొసీడింగు జరిపే స్థితిలో ఉన్నామా? యూనివర్సిటీలు పాలిన విద్య నుంచి బయట పడందే మనం బయట పడలేదు. యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి ఉందా? వాటికి స్వయంప్రతిపత్తి గుర్తిస్తే గాని ఈ అరిష్టాలు పోవు. అది ఉపయోగకరంగాలేని పరిస్థితులలో పలానా ప్రభుత్వం చేసింది అనే పేరు మిగిలిపోతుంది. మనము ఎల్లకాలం అధికారంలో ఉండము. ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. మనది ప్రజాస్వామ్య వ్యవస్థ. మన ప్రయోజనాలు కాపాడవలసిన బాధ్యత ఉంది. యూనివర్సిటీలు కూడా కమీషనరేట్ క్రిందకు తీసుకుని వస్తామని అంటున్నారు. యిదివరకే యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిని హరించి వేసింది ప్రభుత్వము. యూనివర్సిటీలలో డెమాక్రటిక్ ఫంక్షన్స్ లేకుండా పోయింది. కమీషనరేట్ క్రిందికి యూనివర్సిటీలను తీసుకుని వస్తే వాటికున్న స్వయం ప్రతిపత్తిని హరించి వేస్తాయి. బిల్లులో ప్రతి విషయానికి "ప్రభుత్వానికి లోబడి" అనే పదము ఉపయోగించారు. దీని గురించి మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను. దానికి స్వంత నిర్ణయాలు తీసుకునే అధికారములేదని దీనిని బట్టి అర్థమవుతున్నది. యిప్పుడున్న పరిస్థితి ఏమిటి? క్రింద లెవలులో ఉన్న ఒక క్లర్కు వ్రాసినది పై లెవలులో ఉన్న సెక్రటరి సంతకం పెట్టే విధానము జరుగుతున్నది. యూనివర్సిటీలలో చాన్సలర్లు, వైస్ చాన్సలర్లు చేయగలిగేది ఏమీ కన్పించడం లేదు. కమీషనరేట్ ఏర్పాటు వలన ప్రత్యేకమైన ప్రయోజనం చేకూరేది ఏమీ లేదు. కమీషనరేట్ క్రింద ప్రయివేటు కాలేజీలలో పని చేసే లెక్చరర్సును ట్రాన్సుఫర్ చేసే అధికారం యిచ్చారు. యిదివరకు డైరెక్టరేట్ కు ఉండేది. దాని క్రింద ఉన్నటువంటి అధికారము కమీషనరేట్ కు యిచ్చారు. రెడ్ టేపిజం పెరుగుతుంది తప్ప మరొకటి ఏమీ లేదు. ఇది ట్రాన్సుఫరు చేసే సంస్థగా మారిపోయే ప్రమాదం ఉంది. ఇటువంటి చట్టము సరియైనది కాదు. కమీషనరేట్ నిర్మాణము సరిగా లేదు. సిండికేట్ కు ఎకడమిక్ కౌన్సిలు నుంచి ముగ్గురినో, నలుగురినో ఎన్నుకునే పద్ధతి ఉండేది. కాని యిప్పుడు నామినేషను పద్ధతి ఉంది. దీనికి ఎన్నుకునే పద్ధతి పెట్టండి. యూనివర్సిటీలలో ఉండే ఫేకల్టీస్ కు కూడా వర్తించే విధంగా ఉండేటట్లు దీని నిర్మాణము రూపొందించండి. పాఠ్య ప్రణాళికలు, సిలబసు నిర్ణయించడానికి అవకాశం ఉంటుందని చెప్పదలచుకున్నాను. యిప్పుడు కమీషనరేట్ ఉపయోగము ఏమిటో కన్పించడం లేదు. మీరు ఏర్పాటు చేయడానికి అభ్యంతరం లేదు గాని దీని వలన ఏమిటి ప్రయోజనమో నాకు అర్థము కావడం లేదు. యు జి సి కొన్ని గ్రాంటుస్ యిస్తుంది. గవర్నమెంటు పాసు చేసి యూనివర్సిటీస్ కు డబ్బు కేటాయిస్తుంది. ఇప్పుడు ఆ ప్రొసీజరు అంతా కమీషనరేట్ ద్వారా జరుగుతుంది. దీని పరిధి ఏమిటో నాకు అర్థము కావడం లేదు. యూనివర్సిటీ గ్రాంటున్ను కమీషనరేట్ కోయడానికి పనికి వస్తుందేమో. కమీషనరేట్ వలన లెక్చరర్సు జీతాలు రేటు తగ్గించడానికి పనికి వస్తే పనికి రావచ్చునేమో. ఇది ఎందుకు పనికి వస్తుందో నాకు అర్థము కావడం లేదు. మంత్రిగారు దీని గురించి వివరంగా చెప్పవలసి ఉంటుంది. ఈ బిల్లును నేను

బలపరచడం అనేది స్పష్టముగా ఉంది. విద్యార్జన, ధనార్జన అనేది ఈ బిల్లులో ఎక్కడ చూసినా కన్పించడం లేదు. బిల్లులో ఉద్దేశాలు కారణాలలో విద్యార్జన, ధనార్జన అవకాశాలు సమకూర్చడానికి బిల్లుగా, రాష్ట్రంలోని ఉన్నత విద్యా విధానంలో మార్పులు తీసుకుని రావాలని ప్రభుత్వము ఉద్దేశిస్తున్నదని" వివరించారు. కాని దానికి దీనికి పొంతన లేదు కాబట్టి నేను ఈ బిల్లును బలపరచడం లేదు.

శ్రీ ఎస్. జైపాల్ (పరకాల్):--అధ్యక్షా, ముగ్గురు వైస్‌ఛాన్సలర్లతోను, ఒక సంయుక్త కార్యదర్శితోను ఒక కమిటీ ఏర్పాటు అయినది. కమిటీ యొక్క సిఫార్సుల మేరకు బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. కమిటీ సలహా సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సలహా సంఘం సిఫారసుల మేరకు కమీషనరేటు ఏర్పాటు చేయబడుతున్న బాడీ. ఆ బాడీ విస్తారమైన అధికారాలతో కూడుకుని ఉన్నది. ఈ బిల్లువలన ప్రస్తుతం విశ్వవిద్యాలయాలకున్న అధికారాలన్నింటిని హరింప చేయడమే ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యము. ఉదాహరణకు బిల్లులో చూస్తే -- క్రొత్త కాలేజీలు, క్రొత్త యూనివర్సిటీలు స్థాపించాలన్నా, ఎక్కడ స్థాపించాలన్నా ఈ కమీషనరేట్ చే నిర్ణయించబడుతుంది. పుస్తకాలు, పాఠ్య ప్రణాళికలు నిర్ణయము చేసే అధికారము కమీషనరేట్
10-30 a.m. పరిధిలోనికి వస్తున్నది. తరువాత విశ్వవిద్యాలయాలలో ఇదివరకే అక్కడ ఎకెడమిక్ కౌన్సెల్, సిండికేట్ అనేవి బాడీస్ వున్నాయి. ఈ బాడీస్‌పై వున్న అధికారాలు వుంటాయో పోతాయో వాటిని గురించి ఈ బిల్లులో ఏమీ లేదు. బోర్డాఫ్ ఇంటర్మీడియట్, ఉన్నత విద్యాశాఖ మరియు సాంకేతిక విద్యా శాఖ ఈ మూడు కమీషనరేట్ ఆధిపత్యములోకి వస్తాయి. ఈ బిల్లు యొక్క కాన్‌స్టిట్యూషన్ చూస్తే, ఉన్నత విద్యా శాఖ నుండి ఒక అధికారి, సాంకేతిక విద్యా శాఖ నుండి ఒక అధికారి వైస్‌ఛాన్సలర్, ఆర్థిక శాఖ, లీగల్ లేక మెడికల్ ప్రొఫెషన్ నుండి, ఇంజనీర్సు సెక్షన్ నుండి వీళ్ళందరిని ప్రభుత్వమే నియమిస్తుంది. ఈ ప్రభుత్వ అధికారులు ఈ ప్రభుత్వము ఏమి చేయాలని ఉద్దేశిస్తున్నదో, వారు అది చేయడం తప్ప, వారు స్వతహాగా నిర్ణయం తీసుకొని పబ్లిక్‌నకు ఉపయోగకరమైనవి చేసేదానికి అవకాశమేమీ లేదు. ప్రభుత్వము ఏమి చేస్తుందో, అది శాసన సభకు లోబడి వుండాలి. కాని ప్రభుత్వ జి.ఓ. ఏమి చెబుతున్నదంటే, ఈ విద్యా విధానంలో తప్పు జరిగితే, దాన్ని శాసన సభ ప్రశ్నిస్తే, అపుడు ఏమంటారు? "అదేముంది, మీరు యిచ్చిన బాడీయే కదా, మీరే కమీషనరేట్‌ను ఒప్పుకున్నారు, ఆ కమీషనరేట్ చేసిన నిర్ణయం ప్రకారం మేము చేశాము" అని చెప్పి శాసన సభకు జవాబుగా చెప్పి, తప్పించుకొనే అవకాశములు ఎక్కువగా వున్నాయి. కానీ ఈ కమీషనరేట్ కొంత కాలానికి పెనుభూతం అయ్యే అవకాశముంది. మారేటట్లుంది.

Sri Mohd. Mukaramuddin (Charminar):—Point of order, Sir. If the Members want the House, they should hear the speaker. Instead of listening to the speaker, speaking amongst themselves making noise

in the Assembly—it is derogatory to the House. All the Members should be attentive to the speaker. After all when a speaker makes his speach and expresses his thought, they should not fall a deaf ear. Members should be silent and hear the speaker.

Chairman:—They are doing it now.

Sri Mohd. Mukaramuddin:—No, Sir.

Chairman:—Come on proceed.

శ్రీ వి. జయపాల్ :— ఈ బిల్లు ప్రభుత్వానికి విస్తృత అధికారాలు ఇచ్చి, ఈ ప్రజాస్వామ్య హక్కులను హరింపజేసే అవకాశాలు ఎక్కువగా వున్నాయి. అందువల్ల ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపితె బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను.

శ్రీ సి.హెచ్. రామచంద్రరావు (తాళ్ళరేవు) :—అధ్యక్షా, ఈ విద్యా శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ కమీషనరేట్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ బిల్లును సమర్థిస్తున్నాను. తెలుగు దేశం ప్రభుత్వము వచ్చిన తరువాత విద్యా విధానలో అనేక మార్పులు తేవడం జరిగి ది. మొట్టమొదటిసారిగా క్యాపిటేషన్ ఫీజు రద్దు చేయడం, వృత్తి విద్యా విధానము ప్రారంభించడం, ఒకేషనల్ కోర్సు, మహిళా విశ్వవిద్యాలయం వగయిరా అనేకం కొత్త మార్పులు తీసుకొని రావడం జరిగింది. అయితే సమాజం మారుతున్న సందర్భంలో ప్రస్తుత విద్యా విధానంలో అనేక లోపాలున్నాయి కాబట్టి అవి పోవడానికి ఈ కమీషనరేట్ ఎంతో దోహదపడుతుందని మనవి చేస్తున్నాను. ఈనాడు ఉన్నత విద్యకు సాంకేతిక విద్యకు కోఆర్డినేషన్ లేక, అనేక లోపాలున్నాయి. అందువల్ల క్రింది స్థాయినుండి పైస్థాయి వరకు న్యాయం చేయలేకపోతున్నాము. అందువల్ల, ఇటువంటి ఆలోచన గత 30 ఏండ్లుగా కాంగ్రేసు ప్రభుత్వములో లేనిది ఈ ప్రభుత్వానికి రావడం—ఎడ్యుకేషన్ మినిష్టరు గారికి వచ్చిందో, ఎన్. టి. రామారావుగారికి వచ్చిందో గాని, ఈ విద్యావిధానాన్ని సరిదిద్దాలనే ఆలోచన రావడం సంతోషించవలసిన విషయం, అందుకు మరొకసారి నా అభినందనలు తెలుపుతున్నాను. నేటి విద్యా విధానానికి ముందు రీసర్చి కావలెను. ప్లానింగ్ కావలెను. రీసర్చిచేసి, లోపాలను సరిదిద్దాలి. సమాజం మారుతున్న తరుణంలో సరియైన ప్లానింగ్ జరగాలంటే కమీషనరేట్ చాలా అవసరం. ఈ నూతన విద్యా విధానంద్వారా సమాజంలో అందరికి న్యాయం కలుగజేసే అవకాశముంది. కాలేజీల స్థాపన విషయంలో అనేక అవకతవకలు జరుగుచున్నాయి. వెనుకబడిన ప్రాంతాలలో కాలేజీలు లేవు డబ్బు వెచ్చించిన చోటనే కాలేజీలు వస్తున్నాయి. ఈ అవకతవకలు పోడానికి కమీషనరేట్ ఎంతో అవసరంగా కనబడుతున్నది. ఈ కమీషనరేట్ అవసరమనుకున్నచోట కాలేజీల ఏర్పాటుకు రెకమెండ్ చేస్తుంది. సాంకేతిక విద్యలో గాని, బి.ఇడి., ఇంజనీరింగ్‌లో గాని, మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షలలో ఎంతో ఆలస్యము జరుగుచున్నది. ఎవరు

ఏ సబ్జెక్టు డీల్ చేయాలో తెలియని పరిస్థితి వుంది. దానివల్ల జాప్యము జరుగుచున్నది. దీన్ని పోగొట్టుటకు ఒక కేంద్రకమైన ఎంట్రెన్స్ టెస్ట్ పెట్టి, దాన్ని ఏ విధంగా ప్లాన్‌గా చేయాలో, కమీషనరేట్ చాలా ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. ఇపుడు మన విద్యావిధానంలో యూనివర్శిటీ లెవెల్ స్టాండర్డ్ సరిగ్గా లేదు. స్టాండర్డ్ సరిగ్గా లేనందువల్ల ఇంటర్మీడియట్‌లో పాసయిన తరువాత ఐ.ఐ.టి. వెళ్ళితే, మన రాష్ట్రమునుండి వెళ్ళిన వాళ్ళలో ఎంట్రన్స్ టెస్టులో ఇతర రాష్ట్రాల కంటే చాలా తక్కువ మంది పాసవుతున్నారు. దీనికి కారణం ఇంటర్మీడియట్‌లో స్టాండర్డ్ సరిగ్గా లేదు. మొదటిగా ప్రాథమిక విద్యలో మంచి స్టాండర్డ్ లేదు. అంతేకాకుండా యూనివర్శిటీలో యూనివర్శిటీ లేదు. ఇప్పుడున్న విద్యావిధానము సమాజానికి ఉపయోగపడే లా లేదు. ప్రయివేటు సంస్థలవల్ల, ప్రయివేటు కాలేజీలవల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. స్ట్రయికులు, బదిలీలు, అక్రమాలు, రాజకీయం విద్యార్థులను ఉపయోగించుకోవడం, జీతాలు సరిగ్గా ఇవ్వకపోవడం, ఇవన్నీ లోపాలున్నాయి. కమీషనరేట్ వల్ల ఇటు విద్యార్థులకు, అటు ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుంది ఇది మంచి ఆలోచనయని మనవి చేస్తున్నాను అడ్మినిస్ట్రేటివ్ పరీక్షలను పెడతామని బిల్లులో అన్నారు. ఆ పరీక్షలను ఏవిధంగా పెడుతున్నారో ఈ బిల్లులో లేదు పరీక్షల వ్యవధి 7 గంటలు పెడతారా? పరీక్షలు పుస్తకాలు ఇచ్చి నిర్వహిస్తారా? లేక అవి లేకుండా నిర్వహిస్తారా ఇందులో ఏమీ లేదు. ఏ రకంగా పెడతారు? కమీషనరేట్‌ను మనము పెట్టినప్పుడు అది ప్లాన్ విషయంలో గాని, ఎడ్యుకేషన్ డిసిప్లిన్‌లో గాని సక్రమంగా ఫండేటట్లు చేసి, లోపాలు లేకుండా చేసి, ఏ విధంగా వనరులు కల్పించాలో దానికి ఎంత వెచ్చించాలో, ఎంత స్టాఫు వేయాలో, మనము ఏవిధంగా మార్పులు తేవాలని న్యాయం అనుకుంటున్నామో దానికి అనుగుణంగా సమాజంలో ఏదానికి ఈ కమీషనరేట్ పని చేస్తుందని మనవి చేస్తూ, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

Sri Mohd. Mukaramuddin (Charminar): -Mr. Speaker, Sir, here are two provisions in the Constitution-art. 45 which is in the Directive Principles of State Policy and art. 350 A which in Special Directives. Art. 45 says:

"The State shall endeavour to provide....for free and compulsory education for all children until they complete the age of fourteen years."

Arts. 350-A says: " It shall be the endeavour of every State and of every local authority within the State to provide adequate facilities for instruction in the mother tongue at the primary stage of education to children belonging to linguistic minority groups..."

How far have we achieved this? Sir, you know that in Andhra Pradesh and practically in every part of India, in every village there are muslims whose mother-tongue is Urdu. Has the State taken action to provide free education at Primary level in the mother tongue of the students? In every village there should be Urdu classes. Is this being done? Having failed in this what is the State is doing is, the State has created Directorate of Education, Directorate of Higher Education, Directorate of Intermediate Education and now this Commissionerate of Higher Education. What is this all for? Certainly this is not correct. The State should endeavour to provide basic education to the students of the State.

Now, so far as this Bill is concerned, all right it is the Government's policy to have this Act to have a Commissionerate of Higher Education. I see from the Bill, the provisions which are made-all appointments are to be by the Government "Four shall be appointed by the Government to represent Professors or Vice-Chancellors of any of the Universities in the State. This is provided for in Sec. 4 (d). How these four persons have to be chosen is not mentioned in the Bill itself. There is absolutely no provision for this. All the others are appointed by the Government and how can persons appointed by the State Government carryout the objects of the Bill? The Commissionerate is supposed to be an independent body to administer the policy of education. The basic policy of education is there. Whatever is the basic policy of education, the State Government is bound to follow.

Then Section 11 (1) (c) says that the Commissionerate can decide on the need for, and location of, new Colleges and courses of study including Engineering Colleges, subject to general guidelines issued by Government from time to time. This is a provision which is certainly injurious to the cause of education itself. Who should decide whether there should be colleges or not ? Certainly, it is not for the Government to decide whether there should be colleges or not. Supposing private individuals want to impart training to their children, they can form themselves into a group and organise a college. Why should government stop it and why should Commissionerate stop it ? I submit this is a provision contrary to the very purpose of the Constitution. The Constitution aims at getting proper education for the children of India.

Then ten Members are provided for in the Commissionerate and a Chairman and Vice-Chairman. The total population in our State according to the 1981 Census is 5.35 crores out of which muslims are a sizeable minority comprising 485 lakhs. The muslims should

also be adequately represented on this Commissionerate if it is the intention of the Government not to neglect muslims. Therefore, I suggest that atleast one member should be from the religious minority so that the sizeable majority of muslims also can be represented to look after their needs.

> Sec. 9 says " .....the Director of Higher Education, the Secretary, Board of Intermediate Education, the Director of Technical Education and the Secretary to the Board of Technical Education shall function under the administrative control of the Commissionerate."

And Sec. 11 (1) (b) says: The Commissionerate shall have power to "administer and release grants-in-aid to Universities and private colleges in the State and report the same to the Government." What is the object in providing for this ? Will the budget of the Commissionerate come before the Assembly, whether the Members of the Legislative Assembly have an opportunity to express their opinion ? After all, if we are not in a majority we can atleast express our opinion which the Government is bound to consider. Do we have that opportunity ? This is not provided for. So far as the budget is concerned, let the budget to be utilised by the Commissionerate come before the Assembly and let there be a provision for that so that the Legislative Assembly can also have its say which the Commissionerate should taken into the account.

There is one more aspect which I want to touch upon. Art. 29 and 36 of the Constitution provide for any minority whether based on religion or language freedom or right to establish their institutions of their choice. And 'their choice' has been interpreted by the Supreme Court to be of wide import. But such of the colleges which are not exclusively imparting religious institutions are also brought within the purview of this Bill. Very good. But it should be amplified, it should be specified that such colleges, the Commissionerate will function subject to provisions of Art. 29 and 30. And the object to be achieved is better education.

So far as need is concerned, why should government assess the needs at all. Technical education or any other education may be had by the students desiring to have that branch of education as education and not to take up in their vocation. For instance, I can study engineering. I am an Advocate but I have an aptitude for learning and I can study engineering. It is not necessary that I should take up that vocation. Therefore, that should not be restricted at all. Similarly, I am an Advocate, if I am qualified to join M.B., B.S., course

I will join but I may not practise Medicine but I am at liberty to learn that branch of education. Therefore, there should not be any check. My submission to the House is that Sec 11 (1) (c) provides for the Commissionerate to decide the need for, and location of new Colleges and courses of study including Engineering Colleges, subject to general guidelines issued by Government from time to time. This provision is contrary to the basic concept of the Constitution which provides for education to all citizens of India. Therefore, my submission is this clause needs deletion.

Then Sec. 16 (1) says: "In the discharge of its functions under this Act, the Commissionerate shall be guided by such directions on questions of policy relating to State purposes or in case of any emergency as may be given to it by the Government." Sec. 16 (2) says: "If any dispute arises between the Government and the Commissionerate as to whether a question is or is not a question of policy relating to State purposes, or whether an emergency has arisen, the decision of the Government thereon shall be final." This is unguided power given to the Government to veto the policies of the Commissionerate. The very object of forming a Commissionerate is to have an independent body to administer the educational needs of the citizens. And this power is reserved with the Government to give any direction and if the Commissionerate does not agree then whatever directive is given by the Government should prevail. This will also be contrary to the objectives to be achieved by this Act. There is absolutely no nexus between the objects of the Act and the Section. So, this provision also, I submit is unconstitutional. If the Government wants to have this Commissionerate, another body, let us have a super body of all Opposition Members of the Legislative Assembly to see whether various institutions, various directions and now the Commissionerate whether they are functioning properly to impart education to students. It should not simply to go on creating one body after another just to provide jobs opportunities to those who can do nothing.

I would once again request the Government to provide for at least one Member from religious minorities to muslims in this. Thank you.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి:—అధ్యక్షా, గౌరవనీయులైన విద్యాశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా పరిషత్ బిల్లును 10-50 a. m. చూసినట్లయితే వారు యీ బిల్లుద్వారా లెర్నింగు మరియు ఎర్నింగు కాలేజీ విద్యార్థులకు ఉంటుందని చెప్పినారు కాని అది ఏ విధంగా ఉంటుదో వివరించలేదు. అంతేకాకుండా యీ కమీషనరేట్ నియామకం జరిగినపుడు ప్రొఫెసర్

కోఆర్డినేషన్, యూనివర్శిటీలకు, స్టేట్ గవర్నమెంటుకు యూనివర్శిటీ గ్రాంట్సు కమిషనుకు యీ సంస్థలకు ఉండాలని అన్నారు. కాని యీ కమిషనరేట్ ద్వారా యూనివర్శిటీస్‌కు, ప్రభుత్వానికి కోఆర్డినేషన్ లేకపోగా యూనివర్శిటీలకు యిప్పుడు వున్న అటానమీ దెబ్బతింటున్నది. ఎందువల్లనంటే నిబంధనల ద్వారా యీ కమిషనరేట్‌కు తీవ్రమైన అధికారాలు యిచ్చారు. ఈ కమిషనరేట్‌ను తెలుగు విద్యా చక్రవర్తి అని నామకరణం చేసి పెడితే బాగుంటుంది. ఈ కమిషనర్ ఏర్పాటు చేసిన తరువాత యీ హయ్యర్ ఎడ్యుకేషన్ డైరెక్టరు, యూనివర్శిటీ వైస్ చాన్సలర్ల ఫంక్షన్స్ ఏమిటో కూడా చెబితే బాగుంటుంది. వారు యీ నిబంధనలు, డాక్యుమెంటరీలు వ్యాఖ్యానాలు యివ్వడానికి ఉపయోగిస్తారా అని అడుగుతున్నాను. ప్రభుత్వం యీ పరిపాలన యంత్రాంగాన్ని మార్పులు చేయాలని పదేపదే చెబుతున్నారు. ఇపుడు సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరీ, డైరెక్టరు వీరందరూ ఫైలు చూసినపుడు జాప్యం జరుగుతున్నపుడు యీ కమిషనరేట్ ద్వారా యింకా జాప్యం చేయడానికి యింకా యీ ద్వారా ఏర్పాటు చేస్తున్నారా? నేను విద్యాశాఖామంత్రిగారు యిచ్చిన యీ బిల్లులోని కొన్ని అంశాలతో ఏకీభవిస్తున్నాను. సెక్షను 11 లో క్లాజు సి. లో చెప్పినట్లు యీరోజు పుట్టగొడుగుల్లా వచ్చే కాలేజీలు ఎక్కడ పెట్టాలనేది, వాటిలో విద్యా బోధన ఏ విధంగా ఉండాలి అనేవాటిని తెలుపడానికి, స్క్రూటినైజ్ చేయడానికి అధికారాలు యీ కమిషనరేటుకు యిస్తున్నారు. ఇపుడు కాలేజీలు కళాశాలలు ప్రారంభించడానికి ముందే వాటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విద్యావిధానం నిర్ణయించి అన్నీ సరిగా ఉంటేనే వాటిని ప్రారంభించాలనేది ఉంది. కాని యిపుడు జరుగుతున్నది ఏమిటంటే ప్రారంభించడానికి పర్మిషన్ యిస్తూ జి. ఓ లు యిస్తున్నారు. ఈ కాలేజీలకు, కళాశాలలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనేది ఉండడం లేదు కాబట్టి అట్లా పర్మిషన్ యిచ్చిన అధికారుల మీద చర్యలు తీసుకోవడానికి యీ కమిషనరేట్‌కు అధికారాలు యివ్వాలి. అపుడే ఈ అవకతవకలు లేకుండా విద్యా సంస్థలు ఏర్పాటు అవుతాయి. ఇక అధ్యాపకుల ట్రాన్స్‌ఫర్ విషయం ఉంది. ఈ రాష్ట్రంలో ఉన్న లయోలా కాలేజి, విజయవాడ, శివశాల యోగి కాలేజి, కర్నూలు లాంటివి ప్రయివేటు యాజమాన్యాలలో ఉన్నాయి. వారు యీ అధ్యాపకులకు జీతాలు యివ్వకుండా రోడ్ల పాలు చేస్తున్నారు. కాబట్టి యీ ప్రయివేటు మేనేజిమెంట్ల మీద కూడా వారి ఆటలు కట్టించడానికి గాను మంత్రిగారు శ్రద్ధతీసుకొని యీ బిల్లులో పొందుపరచవలసిన అవసరం ఉంది తరువాత మంత్రిగారు చెప్పినట్లు యీ ఎంట్రెన్స్ టెస్టును వెల్‌కమ్ చేస్తున్నాను ఈ విద్యావిధానం బలపరచడానికి గాను ప్రభుత్వం తీసుకున్న యీ చర్యను నేను బలపరుస్తున్నాను. ఇపుడు యీ విద్యా డైరెక్టరేట్స్‌కు యిబ్బంది రాకుండా యీ కమిషనరేట్‌ను ఏర్పాటు చేయాలని, యిందులో ఉన్న లోపాలను సవరించి మంచి విద్యావిధానాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. గోపాలకృష్ణ (కాకినాడ):— అధ్యక్షా, యీనాడు మన ఎడ్యుకేషన్ మినిష్టరుగారు ప్రవేశపెట్టిన యీ బిల్లును నేను పూర్తిగా

సమర్థిస్తున్నాను మాకందరకూ తెలుసు. 40 సంవత్సరాల స్వాతంత్ర్యము తరువాత యీ విద్యా పద్ధులకు కొన్ని కోట్ల రూపాయలు కేటాయించుకున్నా యీ విద్యాభివృద్ధికి మనం ఏమీ చేయలేకపోతున్నాము ఈ విషయంలో విద్యా విధానంమీద ప్రతిసారీ మన ఆవేదనను, విచారాన్ని వ్యక్త పరుస్తున్నాము. ఈ విద్యా వ్యవస్థ యీ రకంగా ఉండడానికి కారణం సరైన విద్యావిధానం లేకపోవడమేనని మేధావులు చెబుతున్నారు. అంతేకాకుండా సంవత్సరానికి ఒక విధానాన్ని సమయానికి ఒక ఆలోచనలతో యీ విద్యా విధానాన్ని అస్తవ్యస్తము చేస్తున్నారు. ఇవన్నీ సరిచేయడానికి యీ డైరెక్టరేట్ యూనివర్శిటీలను కోఆర్డినేట్ చేయడానికి ఒక కొత్త విధానాన్ని తీసుకువచ్చి విద్యావిధానంలో రిఫారమ్స్ తీసుకురావాలని మంత్రిగారు ఒక మంచి ఉద్దేశంతో యీ పరిషత్తును ఏర్పాటు చేస్తూ బిల్లు తీసుకు వచ్చినపుడు దీనిని అంగీకరించక పోవడం అర్థంలేదని మనవిచేస్తున్నాను, ఈనాడు యీ కోఆర్డినేషన్ లేకపోవడం జరుగుతున్న సందర్భంలో యీ కాలేజీలు, కళాశాలలు వారు పర్మిషన్ తెచ్చుకొని స్టూడెంట్సును ఎడ్మిట్ చేస్తున్నారు. యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ వారు అటువంటపుడు వారి గ్రాంట్స్ యివ్వడంలేదు. అటువంటి సందర్భంలో విద్యార్థులు ఏమి అవుతారు. ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి యీ పర్మిషన్ తెచ్చుకున్నపుడు యీ కాలేజీలను నడుపుతున్నపుడు వాటిని రన్ చేయకపోతే విద్యార్థులు ఏమి అవుతారు? అటువంటి పరిస్థితులలో యీ కమీషనరేట్ ఉపయోగపడుతుంది. కాని ఈ ప్రయివేటు కాలేజీలను కూడా యీ కమీషనరేట్ పరిధిలోనికి తీసుకువస్తున్నారా లేదా అనేది మంత్రిగారు చెప్పాలి. ఎన్నో ఎండోమెంట్స్ ద్వారా నడపుతున్న కాలేజీల్లో అనేక రకాల అవక తవకలు జరుగుతున్నాయి. అక్కడ ప్రభుత్వం ఏ రకంగానూ వాటిని సరిదిద్ద 11-00 a.m.
డానికి చర్యలు తీసుకోవడం లేదు. ఈ పరిషత్ నిర్మాణంలో కూడా చాలా చక్కటి ఆలోచనా విధానాన్ని అవలంభించినందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఫైనాన్స్ సెక్రటరీ నుంచి ఎన్నో రకాల కేటగిరీస్‌ను ఇందులో ఏర్పాటు చేయడం జరిగింది, మనకు కావలసిన విధానమేమిటి? ఎటువంటి రిఫారమ్స్ తీసుకురావాలి? అటువంటి ఆలోచన, మార్గదర్శక సూత్రాలను ఏర్పాటు చేయాలనే విషయాలను కూడా ఈ మేధావులకు అప్ప చెప్పి కొన్ని లాంగ్ టరమ్ పాలసీలను ఏర్పాటు చేసి వాటిని ఇంప్లిమెంట్ చేయడంలో వారు సూపర్‌వైజ్ చేయాలనే చక్కటి ఆలోచన ఇది అని మీ ద్వారా మనవి చేస్తున్నాను, నిజానికి మాకు తెలుసు. ఈనాడు డైరెక్టోరేట్ పూర్తిగా విఫలం అయింది. అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా విఫలం అయింది ప్రభుత్వ ఆలోచనలను ఏ మాత్రం కూడా ఆచరణలో పెట్టలేని స్థితిలో ఉన్నారు. ఇటువంటి సమయంలో కంట్రోలు చేయడానికి ఇది చాలా చక్కటి ఆలోచన అని చెప్పి ఇందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను, అంతేకాకుండా, ప్రైవేట్ కాలేజీల్లో ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి, లెక్చరర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడంలో ఏ రకమైన అభ్యంతరం ఉండకూడదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే, అనేక

సంవత్సరాల నుంచి కాలేజీలో పని చేస్తున్న ఈ లెక్చరర్స్ మరియు మేనేజ్‌మెంట్ కలసి విద్యాలయాన్ని వాని స్వంత ఆస్తిగా, స్వంత ఆస్తిగా పరిగణిస్తూ ప్రభుత్వం రూపొందించిన కార్యక్రమాలను అమలు జరుపకుండా అనేక అటంకాలను కల్పిస్తూ వ్యవహరిస్తున్న ఈ విద్యాలయాలకు ఇవి ట్రాన్స్‌ఫర్స్ చేస్తేనే గాని అక్కడి పరిస్థితులు బాగుపడవు. అప్పుడే ప్రభుత్వ ఆలోచనా విధానాన్ని అమలు చేయడానికి వీలు పడుతుందని మనవి చేస్తున్నాను. ఈ నాడు ప్రభుత్వం చేస్తున్న రిజర్వేషన్ కార్యక్రమం కూడా ఈ కమీషనరేట్ సూపర్‌విజన్‌లో జరగాలని అవసరమైతే ఈ రిజర్వేషన్ సీట్లు ఖాళీగా ఉండకూడదని, ఏదో విధంగా భర్తీ చేయడానికి ఈ కమీషనరేట్ ఆలోచించాలని చెప్పి మనవిచేస్తూ. ఈ చక్కటి బిలును ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని, మంత్రిగారిని అభినందిస్తు సెలవు తీసుకుంటున్నాను.

చైర్‌మెన్:— టి బ్రేక్ వర్ 15 నిముషములు వాయిదా వేస్తున్నాను.

(సభ టీ బ్రేక్ కొరకు ఉ. 11–03 ని. లకు వాయిదా పడినది).

The House re assembled at 11–15 a. m

(Mr. Deputy Speaker in the chair)

11–15 a.m. శ్రీ కె. వి సుబ్బారెడ్డి :—అధ్యక్షా, ఈ నాడు విద్యాశాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ విద్యా విధానపరిషత్ బిల్లులోని లోటుపాట్లను గురించి అనేక గౌరవ శాసన సభ్యులు చెప్పడం జరిగింది. ముఖ్యంగా భారత దేశం లాంటి పేద దేశం బ్రిటిష్ పరిపాలన క్రింద వున్న తరువాత, విద్యావిధానం నిర్దుష్టంగా లేక కొన్ని యిబ్బందులు పడిన మాట వాస్తవం. అందువల్లనే ఈ రోజు కేవలం క్లరికల్ పోస్టులకు తగినట్లు విద్యా విధానం వుంటూ వచ్చిన మాట మనం కాదన లేము. అందువల్లనే భారతదేశంలో ఈ నాడు విద్యపై ఎంత ఖర్చు చేస్తున్నా, నిరక్షరాశ్యత, నిరుద్యోగం వుంటున్నది. ఈ నిరుద్యోగం విద్యార్థులలో అశాంతిని రేకెత్తిస్తున్నది. మనం ఎన్నో యిబ్బందులు పడుతున్నాము. ఇది ఉన్నత విద్యకు సంబంధించిన కమిషనరేట్ కాబట్టి పరిషత్‌ను ఏర్పరుస్తున్నాము కాబట్టి దీని వుద్దేశాలు- ఆశయాలు చూసినట్లయితే విద్యావిధానంలో ఒక అనుసంధానతకోసం విశ్వవిద్యాలయాలు, ఉన్నత డైరెక్టరేట్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మధ్య సమన్వయం ఏర్పరచి, దీన్ని విద్యార్జన లేదా ధనార్జన పేరుతో తీసుకువస్తున్నట్లు వుంది. కాని ఈ రోజు ఉన్నత విద్య కోసం అవసరాలకు తగినట్లుగా కాలేజెస్ ఉన్నాయా లేదా అని, కాలేజెస్‌లో పాస్ అయిన విద్యార్థులకు తగిన ఉద్యోగ అవకాశాలు వున్నాయా అనేది ఆలోచించాలి. విద్య యొక్క లక్ష్యం కేవలం విజ్ఞాన ఆర్జనే అని అనుకున్నప్పటికీ, ఉద్యోగ అవకాశాలు కూడా విద్యార్జనవల్ల ఏర్పడతున్నాయి. కానీ చదువుకునే వారి పర్సెంటేజ్‌కి తగిన వసతులుకల కాలేజెస్ తక్కువగా వున్నాయి ఉన్న కాలేజెస్‌లో కూడా సైన్స్ ఎక్విప్‌మెంట్ కానివ్వండి, ఇతర పరికరాలు కానివ్వండి, తగినంతమంది, లెక్చరర్స్ కానివ్వండి, విద్యను అభివృద్ధి చేసుకోన

డానికి, సమన్వయపరచుకోవడానికి వసతులు కాలేజెస్‌లో లేవు. ఈ రోజు వున్న ఉన్నత విద్యా డైరెక్టరేట్‌ను, విశ్వవిద్యాలయాలను, అదే విధంగా సాంకేతిక విద్య, ఇంటర్‌మీడియేట్ బోర్డు, వీటన్నింటినీ సమన్వయపరుస్తాము అనే పేరుతో ఒక ఆశయాన్ని మీరు తీసుకువస్తున్నప్పటికీ, దీనికి యిప్పటికే ఉద్యోగ భారంతో, ఉద్యోగస్తులు ఎక్కువై, విద్యకు ఖర్చు పెట్టే డబ్బులో ఎక్కువ భాగం వాటిని మెయిన్‌టెయిన్ చేయడానికి ఉపయోగిస్తున్నారు. అందువల్లనే ఈ కాలేజెస్ ఎక్కడ పెట్టాలన్నది ఆలోచించినప్పుడు, మీరు చెప్పినట్లుగా కాలేజ్ అవసరాలు ఎక్కడ వుంటాయో, వాటిని ఈ పరిషత్ గమనించి, కాలేజెస్ పెడుతుందని అన్నారు. కాలేజ్ పెట్టడానికి కావలసిన కనీస సూత్రాలు అయిన 5 ఎకరాల భూమి, 5 లక్షల రూపాయలు అన్న సూత్రానికి తిలోదకాలు యిచ్చి, గవర్నమెంట్ వారు ఎక్కడ కాలేజ్ అవసరమో అక్కడ—ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ కాలేజెస్—పెట్టడానికి అవసరమైన స్థోమత కలిగివున్నారా ?

అదేవిధంగా ఎయిడెడ్ కాలేజెస్ వున్నాయి. కొన్ని ఎయిడెడ్ కాలేజెస్ తగిన సంఖ్యాబలం లేకుండా, తగిన వసతులు లేకుండా, కేవలం జీతాలు యిస్తూ, చదువు మాత్రం లేకుండా వున్నాయి వీటిని ప్రభుత్వం తీసుకునే ప్రతిపాదన ఏదయినా వున్నదా ? విద్య సమానస్థాయిలో లేకుండా వుంటే, ఏమైనా చర్యలు గైకొనడానికి తగిన పరిశీలన ఈ బిల్లులో వున్నదా ? ముఖ్యంగా గమనించినట్లయితే విశ్వవిద్యాలయాలు తమ ప్రతిపత్తిని కోల్పోయే విధంగా, వాటిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసేదిగాను, ఉద్యోగ నియామకాలు, క్రొత్త పదవులు, ఉన్నత విద్యా సంస్థలు మొదలగు వాటిమీద అధికారం ప్రభుత్వానికి ఎంతవరకు వున్నది ? మీరు కేవలం కుడి చేతితో యిచ్చి ఎడమ చేతితో తీసుకుంటున్నారు. ఒకవైపు అధికారాలను యిస్తూ, యిచ్చే సంస్థ ద్వారా ప్రభుత్వం గుత్తాధిపత్యం వుంచుకోవడానికి, ప్రభుత్వం పని సులువు కావడానికి ఒక నియంత్రిత ధోరణిలో వున్నదే కాని, మీరు అనుకున్న ఆశయం నెరవేర్చడానికి డబ్బు ఏమీ లేదు. కేవలం వారికి యిస్తున్న గ్రాంట్స్ ఎయిడెడ్ కాలేజెస్ మాత్రమే మీరు యిందులో చూపించారు. ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో, ఆర్థిక వివరణలో సిబ్బంది జీతాల నిమిత్తం 2.00 లక్షల రూపాయలు దాకా కావాలని అన్నారు. పైగా మీరు నిర్దుష్టమైన ఫిగర్ యివ్వలేదు. విద్యా విధానం ఏ విధంగా వుండాలి, ఎంత ఖర్చు అవుతుందనేది నిర్దుష్టంగా లేదు. డైరెక్టరేట్స్, ఉన్నత సాంకేతిక విద్య మండలులు మొదలగు వాటికి ఉద్యోగాలను కల్పించే ప్రాతిపదిక వున్నదే కానీ, దానిని సమన్వయపరచడానికి దీనిలో ప్రాతిపదిక లేదు. ఈ నాడు డైరెక్టరేట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లాంటివి వున్నాయి. మెడికల్ యూనివర్సిటీ పెట్టిన విధంగా ఒక టెక్నికల్ యూనివర్సిటీని పెట్టాలి. టెక్నికల్ యూనివర్సిటీ వుంటే విద్యార్థులకు మంచి ప్రోత్సాహకరంగా వుంటుంది. ఆ యూనివర్సిటీ ద్వారా విద్యార్థులను టెక్నికల్ ఎడ్యుకేషన్ వైపుకు మరలించి విద్య అయిపోయిన తరువాత, వారి యోగ్య

విద్యా వైపుణ్యంతో పనిని కల్పించకొని సాగుచేసే అవకాశాలు వుంటాయి. కాని కేవలం వృత్తిపరంగా విద్యను సమన్వయించాలని చూసే ఈనాడు విద్యార్థులలో వున్న అలజడి గమనిపోదు పరిస్థితి యిప్పటికే అల్లకల్లోలంగా వుంది. మీరు విద్యార్థులలో మరింత నిరాశ పెంచుతున్నారు, కాగితం మీద చూపించడానికి మాత్రమే అభివృద్ధి జరుగుతున్నది తప్ప, ఆచరణలో ఏమీ ఉద్ధరిస్తున్నది లేదు. ఇక్కడ పరిపాలనాధికారాలను ప్రభుత్వం యొక్క పరిషత్‌కు యిచ్చారు. ఇందులో 10 నుంచి 14 క్లాజులలో పాఠ్యపుస్తకాలను ముదలుపెట్టి పరీక్ష నిర్వహణ వరకు, అన్నిటినీ తమ గుప్పెటలో వుంచుకున్నారు. ఉన్నత విద్యా డైరెక్టరేట్, ఇంటర్ మీడియెట్ బోర్డు, మొదలయినవి అన్నీ కూడా నామమాత్రంగా నిధిలావస్థలో వుంచవలసిందే తప్ప పనివుండే విధంగా కనిపించడం లేదు. దాదాపు రెండు కోట్ల రూపాయల నుంచి 5 కోట్ల రూపాయలదాకా భారం దీనిమీద పడుతుంది. ఈ రోజు పరిషత్ నిర్మాణంలో ఎక్కువ చొరవ తీసుకున్నారు. గవర్నమెంట్‌కు ఎక్కువ అధికారాలు వుండే విధంగా పరిషత్ ద్వారా, మీ ద్వారా పనులు చేయడానికి వీలు కలిగిస్తున్నారు. అధ్యక్షా, ఉపాధ్యక్షుడిని ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. మరి కార్యదర్శులు అందరిని కూడా దీనిలో పెట్టారు. పైగా ఇంజనీరింగ్, వైద్య

11-25 a.m. శాఖలకు ప్రాతినిధ్యం వహించే వ్యక్తిని ప్రభుత్వం నియమించాలని అదే విధంగా ప్రముఖ విద్యావేత్తలతో మీరు ఇంతక్రితమే కమిటీని నియమించినప్పుడు - విశ్వ విద్యాలయాల వైస్‌ఛాన్సలర్స్ ముగ్గురు, విద్యాశాఖ అదనపు కార్యదర్శి-ఒక నివేదిక ఇవ్వమని కోరారు. ఇది ఎట్లా ఉంది అంటే ముఖ్యమంత్రిగారే స్వయంగా ఆదేశించారు. ఇప్పటికి ఉండే వైస్‌ఛాన్సలర్స్ వారికి ఉన్న ప్రతిపత్తిని కోల్పోతున్నారని, ఇంతవరకు ఉన్న పద్ధతి సమంజసముగా లేదని భావించే తరుణములో వారి చేత నివేదిక, పైగా నిన్ననే వైస్‌ఛాన్సలర్స్ వయస్సు 60 సంవత్సరాలు దాటి ఉండకూడదని బిల్ పాస్ చేసుకొన్న ఈ సభలో మరి దీనికి మాత్రం 62 సంవత్సరాలు ఉండవచ్చు అంటే ఇక్కడి సామ్యవాదమో? ప్రభుత్వోద్యోగులు 58 సంవత్సరాలు దాటితే వారికి మతిస్థిమితము సరిగా ఉండదని ఒకప్పుడు మీరే భావించారు. వైస్‌ఛాన్సలర్స్‌కు 60 సంవత్సరాలు మాత్రమే అంటున్నారు. మరి దీనిలో నియమించేటప్పుడు 62 సంవత్సరాలు అని మీరు విశ్వసిస్తున్నారు. ఈ విధముగా పొంతనలేని వయోపరిమితి పొందుపరుస్తున్నారు. ఈనాడు దేశములో ఉన్న నిరుద్యోగాన్ని, విద్యార్థుల అల్లకల్లోలాన్ని మనము సరిగా ఎదుర్కోవాలి. మీరు స్వతంత్ర ప్రతిపత్తిగా కేవలం చేసే దానికి కాదు, కేంద్రము కూడా ఉంది. కేంద్రము నుంచి దీనిని విడదీయలేదు. నవోదయ పథకాన్ని మీరు వ్యతిరేకిస్తూ వచ్చారు. కాని వారు అలా చేయలేదు. దక్షిణాది రాష్ట్రాల ఒక భావను క్రోడీకరించారు. అది తమిళం, తెలుగు మలయాళం, కన్నడం, - ఇలా ఒక భావను తీసుకొని వారు కూడా కంపల్సరీగా చేస్తున్నారు. అందువల్ల ఈ విద్యా విధానాన్ని దేశం మొత్తం మీద ఆయా ప్రదేశాలకు, ఆయా పరిస్థితులకు, ఈనాడు విద్యార్థి లోకములోని నిరుద్యోగాన్ని, అల్లకల్లోలాన్ని

తగ్గించి నేటి అవసరాలకు తగినటుగా చేయాలి. ఈ రోజు కాలేజీలలో సీట్సు దొరకడం లేదు. రిజర్వేషన్స్ అడ్డుగోడలు వల్ల నిజముగా ఎవరైతే అర్హులో ఎవరయితే విద్యను సముపార్జించి ఉత్తమ పౌరులుగా తయారు అవుతున్నారో అటువంటి వారికి అవకాశాలు లేవు. ఇలా ఎన్నో అడ్డంకులు వస్తూ ఉన్నందువల విద్యార్థి లోకములో అసంతృప్తి చెలరేగుతూ ఉంది. విద్య కేవలం ఉద్యోగాలు చేపట్టడం కొరకే గాదు. మీరు ఎన్నో బిల్లులు ప్రవేశపెట్టారు. దీని దృష్టిలో ఉంచుకొని టైమ్ ఇచ్చి చేస్తే బాగుంటుంది. ఈ నాడు విద్యా విధానానికి బాధకలుగా ఉండే దీనికి కేవలం ఒక్క రోజే ఇచ్చి. నిన్ననే పెట్టి ఈ రోజు నిర్ణయమంటే ఇది సమంజసం కాదు. పేపర్‌లో అందరికి తెలిపాము అన్నారు. ఆ నాడు ప్రజలు తమ దృష్టిని దీనిపై మళ్ళించలేదు. ఎమ్.ఎల్.ఏ.కు పంపినా అది అందరి దృష్టిని ఆకర్షించలేదు. అందువల్ల సెలక్టు కమిటీని వేసి దీనిలో సాధ్యాసాధ్యాలు విచారించి, ఆర్థికపరమైన అవసరాలను కుదుర్చుకొని, అప్పుడు దీనిని ఒక మంచి బిల్లుగా మనము చేస్తే తప్ప ఈ రోజు ఉన్న అవసరములను కూడా చూడాలి. కాలేజీలలో సీట్స్ ఉండడం లేదు. ప్రైవేటుగా పెట్టుకుంటామంటే వారిని డబ్బుకట్టమంటారు, స్థలం చూపించమంటారు. ఒక్కొక్క క్లాసులో 100, 150 మంది అంటున్నారు మరి దీనికి ఎక్కడ సమన్వయం? ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు పెడత్రోవన పట్టే విధముగా కాకుండా విద్యార్థులకు అనుకూలముగా విద్యను మార్చాలి, లేకపోతే నిరుద్యోగాన్ని పెంచినట్లు అవుతుంది. ఆ దారిన పోయినట్లయితే అనేక ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే విద్యార్థులలో అశాంతి చోటు చేసుకుంది. దీనికి అనుగుణముగా సాంకేతిక విద్యను ప్రోత్సాహించడం జరగాలి. మీరు మెడికల్, ఇంజనీరింగు విద్యనే కాకుండా టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను కూడా మారుతున్న కాలానికి అనుగుణముగా దీనిని కూడా ప్రమోట్ చేయండి. మొత్తం మీద విద్యార్థుల అవసరాలను తీర్చడములో పూర్తిగా ఏకీభవిస్తున్నాము అయితే దీనిని ఇంత త్వరగా అనూహ్యముగా ప్రవేశపెట్టడములో పూర్తిగా వ్యతిరేకిస్తూ సెలక్టు కమిటీకి పంపించి తరువాత ఒక సమగ్రమైన బిల్లుగా విద్యార్థి లోకానికి ఉపయోగపడేటట్లుగా చేయమని, దేశానికి, ఆంధ్రప్రదేశ్‌కి తగినట్లుగా చేయమని మాత్రం నేను కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు.—స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్సు అండ్ రీజన్స్‌లో ఫోర్ మేన్ కమిటీ అని ఉంది దానిని ఫైవ్ మేన్ కమిటీగా చదువుకోవాలని కోరుతున్నాను. ప్రొఫెసర్ కె. రామకృష్ణారావు, వైస్‌చాన్సలర్, ఆంధ్ర యూనివర్శిటీ, ప్రొఫెసర్ టి. నవనీతరావు, వైస్‌చాన్సలర్, ఉస్మానియా యూనివర్శిటీ, ప్రొఫెసర్ ఎమ్. అబెల్, వైస్‌చాన్సలర్,

(Sri G. Butchaiah Chowdary in the Chair)

శ్రీకృష్ణ దేవరాయ యూనివర్శిటీ, శ్రీ జి. లక్ష్మీనారాయణ, వైస్-ఛాన్సలర్, జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ, శ్రీ పి. ఆదినారాయణ, అడిషనల్ సెక్రటరీ ఎడ్యుకేషన్: వీరిని కూడ మెంబర్ కమిటీగా సెలక్టు చేసుకోమని కోరుతున్నాను.

11-30 a.m.

శ్రీ ఎస్. బి. చౌహాన్ (నిర్మల్): ఈ హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ ఏర్పాటు గురించి ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి ఈ బిల్లులో ఈ పరిషత్తు యొక్క నిర్మాణం భాగాన్ని గురించి ముందు నేను మాట్లాడదలచాను. ఈ పరిషత్తు, దీనికి ఉండే అధికారాలు వాటి మీద తరువాత మాట్లాడతాను. ముఖ్యముగా ఈ పరిషత్తు నిర్మాణములో క్రమముగా అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మూడవ నెంబరు నుండి అంటే పేజ్ 4 లో ఎ నుండి జి వరకు 9వ సంఖ్య వస్తున్నది. ఇక 10వ సంఖ్య 22వ పేజీలో ఒకటి పెట్టారు. ఇందులో ఎవరిని అయినా ఉన్నతమైన డాక్టర్స్ కానివ్వండి లేదా న్యాయవాదులు నుంచి కానివ్వండి ఉన్నత విద్యా స్థాయి కలిగిన వారిని ఎవరిని అయినా నామినేట్ చేసుకొని, అది ఒకటి పదవది పెట్టారు. ఇక ఈ 8వ నెంబరు నుండి 9వ నెంబరు దాకా అందరు కార్యదర్శులను లేదా ఉప కార్యదర్శులను అందరిని కూడా ప్రభుత్వం నామినేట్ చేసే దానిని ఇందులో పొందుపరిచారు. అయితే ఈ విధముగా ఈ పరిషత్తు నిర్మాణం, రాష్ట్రములో ఉన్నటువంటి విద్యా సంస్థలను, వాటి యొక్క అడ్మినిస్ట్రేషన్ విషయాలను నేను మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తేదలిచాను. ఈ వేళ నాకంటె ముందు మాట్లాడిన స్పీకర్స్ దీనిని పాయింట్ అవుట్ చేశారు. ఈవేళ యూనివర్శిటీలో అకడమిక్ కౌన్సిల్ ఉంది, అలాగే సిండికేట్ ఉంది ఈ రెండు కాకుండా వైస్ ఛాన్సలర్ అలాంటి యూనివర్శిటీలకు ఉండే నిర్మాణం అది అంతా కూడా ఈ కమిషనరేట్ కు లేకపోగా ఉండా అన్నట్లుగా మాత్రమే ఈ బిల్లులో ఉంది. డైరక్టర్ ఆఫ్ హాయ్యర్ ఎడ్యుకేషన్, డి.ఎస్.ఇ. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఉన్నాయి. ఈ అన్ని శాఖల నుంచి ఒక్కొక్క కార్యదర్శి, ఉప కార్యదర్శులకు తగిన స్థాయి కలిగిన వారిని ప్రభుత్వం నియమించేటువంటి వారిని ఇందులో చేర్చడం జరుగుతుందని ప్రభుత్వం చెపుతోంది. నా కంటె ముందు మాట్లాడిన స్పీకర్స్ కూడా చెప్పారు. నిన్ననే ఈ సభలో వైస్ ఛాన్సలర్ కు 60 సంవత్సరాల వయోపరిమితిని పెట్టినటువంటి బిల్లును పాస్ చేసుకొని ఈవేళ దీనిలో 62 సంవత్సరాలు నిండిన వారు ఉండవచ్చును అనేటటువంటిది పెట్టి వయోపరిమితి రాయితీ ఇచ్చారు. ఈ విధముగా రాయితీ ఇచ్చి ఈ కమిషనరేట్ కు చూపించే పద్ధతి ఈ నామినేట్ చేసే పద్ధతి ఏ విధంగా ఉంది అంటే గతములో ఉన్నటువంటి ఈ డైరక్టర్ ఆఫ్ హాయ్యర్ ఎడ్యుకేషన్, సెక్రటరీ ఎడ్యుకేషన్, సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వీరంతా కూడా ఈ ప్రభుత్వం, ముఖ్యముగా విద్యాశాఖ మంత్రి లేక ఇతర మంత్రులు చెప్పినట్లుగా తల ఊపేలాగ, గంగిరెద్దుల లాగ లేరు కాబట్టి వాటికి హాయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ ఏర్పాటు చేసి ఈ హాయ్యర్

ఎడ్యుకేషన్ కమిషనరేట్‌కి సభ్యులను అందరిని నామినేట్ చేసి, ఈ కమిషనరేట్‌లో వీరు ఏమైనా నిర్ణయాలు చేయడములో కాని ప్రభుత్వం సూచన చేసిన దానిని అది కనుక అంగీకరించకుంటే, అది తలఊపకుంటే దానిని మొట్టికాయ పెట్టే అధికారం ప్రభుత్వానికి ఉండాలనే క్లాజ్, ఆ సెంటెన్స్ కూడా ఇందులో పెట్టారు. ఈ విధంగా దీని యొక్క నిర్మాణం ఉంది. దీనికుండే అధికారాలున్నాయి. ఈ కమీషనరేట్ ఏర్పడడం వల్ల డైరెక్టర్ ఆఫ్ హాయ్యర్ ఎడ్యుకేషన్‌లో, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్‌లో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌లో ఉన్నటువంటి డైరెక్టర్లకి, సెక్రటరీకి అదే అధికారాలు. గతంలో వారు చేస్తున్న వాటికి సంబంధించి, ఇక్కడ క్లాజులు పెట్టారు. ఈ పరిషత్ ఏర్పాటు చేసిన దానిలో విద్యా చట్టం, 22వ పేజీలోని 9వ విభాగం. ఉపవిభాగం

11-35 a. m.

(1) (3) లో పరిషత్తుని ఏర్పాటు చేసిన తేదీ సుచి 1971, ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియెట్ చట్టంలోనూ, 1982, ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టంలోనూ ఏమి ఉన్నప్పటికిని, ఉన్నత విద్యా శాఖ డైరెక్టరు, ఇంటర్మీడియెట్ విద్యామండలి కార్యదర్శి పరిషత్ పరిపాలన నియంత్రణ క్రింద పని చేయాలి అని వుంది. ఇక ప్రభుత్వం కార్యదర్శిని నియమిస్తారు. పరిషత్ ప్రభుత్వ పూర్వామోదంతో ఎప్పటికప్పుడు, అట్టి అధికారులను, ఉద్యోగులను. నియమించవచ్చును అని వుంది. ఈ విద్యా సంస్థల గురించి, ఎడ్యుకేషన్, అడ్మినిస్ట్రేషన్ గురించి ఒక విషయం తమ దృష్టికి తెస్తున్నాను. గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా, విద్యా విషయంలో అడ్మినిస్ట్రేషన్‌లో మార్పులు తెస్తూనే ఉన్నారు. మొదట్లో 12వ క్లాసుండేది. దానిని మార్చి ఇంటర్మీడియెట్ అన్నారు. అది తీసేసి మరొకటి- ఈ రకంగా ఇష్టం వచ్చినట్లు మార్చడం జరుగుతోంది. అదేరకంగా ఈ ప్రభుత్వం తమ ఇష్టం వచ్చినట్లు కమిషనరేట్‌ని పెట్టడంవల్ల, డైరెక్టర్ ఆఫ్ హాయ్యర్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియెట్ బోర్డు సెక్రెటరీ ఎక్కడైనా ప్రభుత్వ కళాశాలలు ప్రారంభించవచ్చు అనే అధికారం లేకుండా చేశారు. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియెట్ సెక్రెటరీకానీ డైరెక్టర్ ఆఫ్ హాయ్యర్ ఎడ్యుకేషన్ కానీ బదిలీల విషయంలో, ఇతరత్రా, అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాలలో అనామకులుగా ఉండి, ప్రభుత్వం చెప్పినట్లు, వారు నామినేట్ చేసిన కమీషనరేట్ సభ్యులు చెప్పినట్లు వినాలనే విధంగా ఉంది. మంత్రిగారికి గత సంవత్సరం నుంచీ చెబుతున్నాను. నా నియోజక వర్గం దేవరకొండలో జూనియర్ కాలేజీలో ఇంగ్లీషు లెక్చరర్ గత ఎకడమిక్ ఇయర్ నుండి లేడు. విద్యార్థులు ఎట్లా పరీక్షలు వ్రాస్తారు అని మంత్రిగారికి చెప్పడం జరిగింది. మొన్నమొన్ననే వేస్తామన్నారు. కాని నెలరోజులయినా ఇంకా వేయలేదు. బదిలీలు చాలా జరిగాయి ఈ రకంగా బదిలీలు, నియామకాల విషయంలో డైరెక్టర్ ఆఫ్ హాయ్యర్ ఎడ్యుకేషన్, సెక్రెటరీ, ఇంటర్మీడియెట్ బోర్డు అనామకులుగా ఉండే విధంగా, ప్రభుత్వం తన ఇష్టం వచ్చిన వారిని చేర్చుకొనేట్లుగా ఉంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఒక్కటి కూడా ప్రారంభించడం లేదని చెబుతూ, హాయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ అధికారాలు సర్వం దాని

చేతిలో ఉంటాయి కనుక, ప్రయివేటు విద్యా సంస్థలు, [illegible] కొనవలెనని అనుకుంటే, విద్యా వ్యాపారులు [illegible] కాలేజీలు [illegible], వీడియోల ద్వారా [illegible], ఇంకో [illegible] ఉంటే, [illegible], సినిమా థియేటర్ల లాగా నిర్వహించుకునే [illegible]టుందని, ప్రైవేటు విద్యా వ్యాపారాన్ని, పైకి చెప్పకపోయినా, [illegible] ప్రోత్సహిస్తున్నట్లుగా వుందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు, విద్యాశాఖ మంత్రిగారు అనేక సార్లు పత్రికల ద్వారా ప్రకటనల [illegible] జరిగింది. యావత్ రాష్ట్రంలో హాయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ పేరుతో అడ్మినిస్ట్రేషన్‌లో ముఖ్యంగా [illegible]లలో అధికమయిన ప్రయివేటు వాటికి [illegible] ఇవ్వడాని, తమ ఏజెంట్లని, సన్నిహితులను, ఇష్టులను, ఇష్టారాజ్యంగా ఉంచుకోడానికి, కార్యకర్తలను, సహాయ [illegible] అర్హత లేకున్నా దానికి [illegible]మైన వారిని నియమించవచ్చును అని పాయింట్ పెట్టారు. ఇష్టం వచ్చిన వారిని, తమకు అర్హత ఉందంటూ వచ్చే వారిని, గంగిరెద్దులాగా తలవూపే వారిని ఉపయోగించుకోడానికి పెట్టారనే విషయం స్పష్టం అవుతోంది. నాకు ఒకటి గుర్తు వస్తున్నది. "శ్రీకృష్ణుడు తన వద్దకు ముందుగా వచ్చిన దుర్యోధనుడిని చూడకుండా, తరువాత వచ్చి, కాళ్ళ వద్ద కూర్చున్న అర్జునుడిని ముందుగా చూసినందువల్ల, ముందు అర్జునుడిని చూసాను కనుక ముందు చెప్పే అవకాశం అతడికే అన్నట్లుంది. ప్రభుత్వం తమ ఇష్టారాజ్యంగా, స్వేచ్ఛగా జరుపుకోడానికే ఈ హాయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనరేట్‌ని తెస్తున్నది కనుక విస్తరంగా పరిశీలించడానికిగాను సెలెక్టు కమిటీకి రెఫర్ చేస్తే బాగుంటుందని సూచన చేస్తూ, నాకు అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

Dr. Mohd. Vizarat Rasool Khan (Asifnagar):—Sir, this Bill is contradictory to the provisions of the Constitution of India. Section 20 of Andhra Pradesh Education Act says that no Educational Institution can be established without prior permission of the Government. Article 30 (1) of the Constitution says- "All minorities, whether based on religion or language, shall have the right to establish and administer Educational Institutions of their choice." It is very clearly stated that we can establish and administer educational institutions of our choice. The State Governments of Tamil Nadu and Karnataka are very clear about this There is no need to take prior permission for establishing minority institutions there. There is lot of difference, particularly in this respect between Andhra Pradesh and Tamilnadu and Karnataka. My suggestion is that this Bill should be amended suitably.

Secondly, you have established College Service Commission recently. In that it is very clear that minority educational Institutions should be excluded from the College Service Commission. According to Rule 2 (h) of the Bill 'Private College' means a college imparting

education or training estab'ished and administered or maintained by any person or body of persons, whether incorporled or not, or any local authority and recognised as such by Government but does not include a college,—

(i) es'ablished and administered or maintained by the Central Government or the State Government:

(ii) established and administered or maintained by any University by law; and

(iii) giving, providing or imparting only religious instruction, but not any other instruction.

My suggestion is that this Government should exclude the minority educational ins'itutions. This is to be amended suitably otherwise, if anybody goes to a Court of law, it will be struk down by the Court.

(3) Recently, Minority Service Commission was set up wherein no member belonging to minority community was included. I have suggested to the Minister concerned to include one member from minority community so that there will be representation of the minorities on the Board.

(4) When you are considering the applications, you have given 18% for O.Cs and 12% for minorties Out of 6 crores of people in Andhra Pradesh, 1,80,00,000 people are forward and minority commpnities. According to this percentage of representation should be allowed.

My suggestion, in view of the above, is that the Bill should be amended suitably, minority institutions should be excluded and it should be referred to a Select Committee.

(శ్రీ) మహమ్మద్ జానీ :—అధ్యక్షా, ఈ సభలో అనేక మంది దీని మీద మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా వీరయ్య చౌదరి గారు నూతనమయిన విద్యా విధానాన్ని, బ్రతకడానికి కావలసిన నూతన విద్యా విధానాన్ని తీసుకురావడం కోసం, ఉద్దేశించబడింది ఈ బిల్లు అని చెప్పడం జరిగింది. ఉద్దేశం అయితే దీనిలో ఉండవచ్చు కానీ, నూతనమయిన, సమాజంలో బ్రతకడానికి కావలసిన విద్యా విధానానికి దోహదం చేసే పరిస్థితులలో లేదు ఈ బిల్లు. ద్రోహం చేస్తే చేస్తుందేమో కాని దోహదం మాత్రం చేయదు అని మనవి చేస్తున్నాను. 1986 సంవత్సరానికల్లా ఈ దేశంలో ఉన్న అందరికి ప్రాథమిక విద్య ఇవ్వాలనీ, అదే ఈ దేశం యొక్క, ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ప్రణాళికలలో చెప్పు కొన్నాము. విధానాలలో చెప్పుకున్నాము. మనం 1986లో ఉన్నాం. 11-45 a.m.

రాబోయే 10 సంవత్సరాలలో అందరికీ ప్రాథమిక విద్య చెప్పవలసిన అవసరం ఉంది. దానికి తీసుకోవలసిన కార్యక్రమాలున్నాయి. అలాంటప్పుడు మనం పర్సంటేజి చూస్తే ప్రాథమిక విద్య, అక్షరాస్యత ఎంత ఉన్నది ఈ రాష్ట్రంలో అని చూస్తే 31 శాతం మించి లేదు. ఇంకా 69 శాతం ప్రాథమిక విద్య ఈ రాష్ట్రంలో చేకూర్చవలసిన అవసరం ఉంది. ప్రజానీకానికి కావలసిన వసతులు కల్పించవలసిన అవసరం ఉన్నప్పుడు, దానికి కావలసిన కార్యక్రమాలకు బదులు, ప్రభుత్వం ఈ బిల్లును ప్రతిపాదించడంలో ఉద్దేశం ఏమిటో తెలియడం లేదు. పని కల్పించే విద్యా విధానం దీనిలో లేదు. ప్రాథమిక విద్యకు ముందు ప్రణాళిక వేసుకొని ఆ తరువాత పని కల్పించే విద్యా విధానం యొక్క అవసరం ఉత్పన్నం అవుతుంది. దీనిలో మౌలికంగా ప్రభుత్వం యొక్క ఉద్దేశం ఎలా కనబడుతోంది అంటే, మొత్తం ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని రకాల విద్యార్థులను తమ గుప్పిట్లో పెట్టుకొనే విధంగా ఈ కమీషనరేట్ ఏర్పాటు చేసారనే అనుమానం వస్తున్నది. స్కూల్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషనూ మొత్తం కంట్రోలు చేసే ఒక సంస్థను మీరు కమీషనరేట్ పేరుతో తీసుకున్నారు. దానికి అనుమతి పద్ధతి పెడుతున్నారంటే, మీకు కావలసిన వ్యక్తిని నామినేట్ చేసుకోవడానికి ఉద్దేశించబడింది అనే అనుమానం మాకు వస్తున్నది. విద్యాపరంగా ఏ శాఖలోనయినాసరే రెడ్ టేపిజమ్, అఫీసర్ల యొక్క జాప్యం జరుగుతున్నది, చిత్తశుద్ధితో తీసుకొన్న కార్యక్రమాలను అమలు చేయలేని పరిస్థితిలో ఉన్నారు. దీనికి ఉదాహరణగా 1985లో ఫిబ్రవరి 22న డి.ఇ.ఓ. గుంటూరు నుంచి ఒక ఉత్తరం వచ్చింది. ఈ సెక్రటేరియట్ నుంచి ఇప్పటివరకూ దాని మీద చిన్న క్లారిఫికేషన్ ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. ఏ మోస్తరుగా రెడ్ టేపిజం జరుగుతున్నదో ఈ విద్యాశాఖలో గమనించవలసిందిగా ఈ ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. దీనిని కంట్రోలు చేస్తూ కమీషనరేట్, డైరెక్టరేట్స్, సంస్కరణ కమిటీలు ఉండాలి తప్ప, లేకపోతే పనిచేయవు అని ఈ సందర్భంలో చెప్పక తప్పదు. అందుకని ఈ నామినేషన్ పద్ధతులను వదులుకోండి. విద్యావిధానంలో అటానమస్ బాడీస్ ఉన్నాయి. మన దేశంలో అనేక మతాలకు, భాషలకు సంబంధించిన ప్రజలున్నారు. విద్యలో కూడా తదనుగుణంగా మార్పులు తేవాలి. మైనారిటీస్‌కు ప్రత్యేకమయిన పరిస్థితులు ఉంటాయి. ఆ వర్గాలకు సంబంధించినవి ఉంటాయి కాబట్టి మొత్తంమీద అనుమానాలకు ఆస్కారం లేకుండా మౌలికమయిన ప్రయోజనమయిన ఉద్దేశం దీనిలో ఉండాలి. టెక్నికల్ ఎడ్యుకేషన్ ద్వారా ధనార్జన చేకూర్చే విధంగా దీనిలో ప్రతిపాదనలు కల్పిస్తారా ? కేవలం ప్రచారంకోసం, జనాన్ని ఆకర్షించుకోవడం కోసం చెప్పడం తప్ప వాస్తవంగా అందరికీ పని కల్పించే విద్య మాత్రం దీని ఉద్దేశం కాదు. దానికి ఒక సమగ్రమయిన ఆలోచన, సృజనాత్మకమయిన ఆలోచన కావాలి. ఈ సందర్భంగా ఉన్న ఎడ్యుకేషన్ సిస్టాన్ని మొత్తం మార్చవలసిన పరిస్థితులున్నాయి. విశ్వవిద్యాలయాలలో ఇప్పటివరకూ ఏదో కొద్దో గొప్పో స్వతంత్ర ప్రతిపత్తి ఉందని

నమ్ముతున్నాను. దానిని సాధించేలా ఒక కోర్సును, ప్లాన్‌ను బోధన చేయని అధికారులను నియమించి, ఈ కమీషనరేట్ తీసుకుంటే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించాలి. విశ్వవిద్యాలయాలకున్న హక్కులను హరించకుండా, ఈ కమీషనరేట్ చేస్తే మాకు అభ్యంతరం లేదు. అయితే మౌలికమయిన ఉద్దేశాన్ని, ధనార్జనకోసం పని కల్పించడానికి ఇది ఉండాలి దాని కోసం ఆలోచించాలి. ప్రత్యేకంగా దీని బిల్లు కార్యక్రమం తీసుకురావలసిన అవసరం ఉంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా అభిప్రాయాలు చెప్పారు. ఈ యొక్క కమీషనరేట్ పద్ధతి, హైయర్ ఎడ్యుకేషన్ పెట్టాలని ప్రభుత్వం ఎప్పటినుంచో ప్రయత్నం చేస్తున్నది. ఫైవ్ మెంబర్ కమిటీ ఒకటి అపాయింట్ చేయడం జరిగింది వారు ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు సభ్యులందరికీ ఇచ్చాము. ప్రిన్సిపాల్స్ కాన్ఫరెన్సు, వైస్ ఛాన్సలర్స్ కాన్ఫరెన్సు కలిపి, వారి అభిప్రాయం తీసుకొన్నాము. వారి అభిప్రాయాలు తీసుకొన్న తరువాత, ఉన్నత విద్యను స్వయం ప్రతిపత్తిగల సంస్థకు అప్పచెప్పాలని, ఎటువంటి రాజకీయాలకు చోటు ఉండ కూడదని మా అభిప్రాయం. దాంలో 34 కాలేజెస్ ఉన్నాయి. కాలేజీలు ఉన్నచోటనే అన్నాయి. లేని చోట లేవు, అన్నిచోట్ల విస్తరింప చేయాలని ప్రభుత్వ లక్ష్యం. ఉన్నత విద్య అందరికీ కలిగించాలని అనుకొంటున్నాం. స్టాటిస్టిక్స్ ప్రకారం అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో ఉన్నత విద్య కోసం రు. 120 కోట్లు ఖర్చు పెడుతున్నాం కర్నాటకలో రు. 20 కోట్లు బీహార్‌లో రు. 3.8 కోట్లు ఖర్చుపెడుతున్నారు. వాళ్ల ఎడ్యుకేషన్ బడ్జెటులో కంటే మనది రు 20 శాతం ఎక్కువ ఉంది. గుజరాత్ రూ 8.5 కోట్లు ఖర్చు పెడుతున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అట్లాగే మంత్రిగారు ఏ రాష్ట్రంలో ఎంతమంది విద్యార్థులు హైయ్యర్ ఎడ్యుకేషన్ చదివేవారు ఉన్నారో వివరించాలి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :— కేరళలో రూ. 10.6 కోట్లు మహారాష్ట్ర రు. 13.3 కోట్లు ఈ విధంగా ఖర్చు పెడుతున్నారు సమగ్రంగా డెవలప్ చేయాలనే ఉద్దేశంతో ఉన్నత విద్యా పరిషత్తును ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఏర్పాటు చేసాము. దీనిలో 12 మంది సభ్యులుంటారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఉంటారు. 4 వైస్ ఛాన్సలర్స్, యూనివర్సిటీస్‌కు సంబంధించిన వారు ఒకరు, ఇద్దరు ప్రొఫెసర్లు ఉంటారు. ఇండస్ట్రీస్ కామర్స్‌కు సంబంధించిన ఒక సభ్యుడు, ఇంజనీరింగు లీగల్ అండ్ మెడికల్ కు సంబంధించిన ఒక వ్యక్తి, ఒక ఎమినిటీస్ ఎడ్యుకేషనిస్టు, ఇలా అందరినీ ఈ కమిటి కమీషనరేట్‌లో సభ్యులుగా ఉంచడం జరిగింది. అదే విధంగా మూడు ఏళ్లు టర్మ్ పెట్టడం జరిగింది. 62 సంవత్సరములకు మించి ఉండకూడదు అంటే ఏజ్ ఎట్ ది టైం ఆఫ్ అపాయింట్‌మెంటు యూనివర్సిటీ వైస్‌చాన్సలర్‌కు 60 సంవత్సరములుంటే, 63 సంవత్సరములు వచ్చేదాకా ఉంటారు. ఇక్కడ వన్ ఇయర్ తగ్గించాము, 62

సంవత్సరములకు మించిన వారిని వైస్ ఛాన్సలర్లుగా గానీ, ఎస్. [illegible]గా గానీ, మెంబర్లుగా కానీ, కంటిన్యూ చేయకూడదు. అంటే దీని దానికి పెద్ద తేడా లేదు. వైస్ ఛాన్సలర్ సంవత్సరం ఎక్కువ ఉండడానికి అవకాశం ఉన్నది. అక్కడ 62 సంవత్సరములకు ఆటోమాటిక్ గా రిటైరయిపోతారు, అని తెలియజేస్తున్నాను, డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, సెక్రటరీ ఇంటర్ మీడియట్ బోర్డు మీరందరూ ఈ కమీషనరేట్ యొక్క ఆదేశాలు పాటిస్తారు. కమీషనరేట్ ఇచ్చిన ఆదేశాలను వాళ్లు అమలు చేస్తారు. వృత్తి విద్యా కోర్సులను ప్రవేశ పెట్టవలసిన అవసరం ఉంది. టెక్నికల్ ఎడ్యుకేషన్ కు డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కు లాబ్ ఫెసిలిటీస్ వాడుకోలేకపోతున్నారు. ఇంజనీరింగు కాలేజెస్ కు పాలిటెక్నిక్, ఐ.టి.ఐ. కాలేజెస్ కు, మామూలు కాలేజెస్ కు మధ్య ఎలాంటి కోఆర్డినేషన్ లేదు. అక్కడ అలాంటి సమన్వయం ఏర్పాటు చేయడానికి వీలవుతుంది. కాబట్టి ఒక్క కమీషనరేట్ క్రింద మూడు సంస్థలూ కూడా ఉంటాయి. మనకు మెకాలే ప్రవేశ పెట్టిన విద్యా విధానమే ఉంది. బి.ఎ.,బి.కాం.లకు ఏమి ఉపయోగం లేకుండా పోయింది అందువల్ల వృత్తి విద్యలు ప్రవేశ పెట్టాలి
11-55 a.m. అనుకొన్నాము. ఈ సంస్థ వుంటుంది కాబట్టి మొట్టమొదటిగా కో-ఆర్డినేట్ చేస్తూ అక్కడవున్న ఫెసిలిటీస్ కూడా మామూలు కాలేజీలలో అమలుపరచడానికి వీలుపడుతుంది. ఇప్పుడు హైదరాబాద్ లో ప్రతి కాలేజిలోను లాబ్ లు, కంప్యూటర్స్ మొదలైనవి పెట్టాలంటే వీలుపడదు. అందువలన ఇవన్నీ ఒకే చోట పెట్టామంటే స్టూడెంట్స్ నేర్చుకొనే దానికి వీలుపడుతుంది. కోటాన కోట్ల రూపాయలు కావలసివస్తుంది కాబట్టి ఎక్కువ మందికి అవకాశాలు కల్పించడానికి వీలుపడుతుంది. అందువలన ఈ సమన్వయ సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమీషనరేట్ కు ఎడ్యుకేషన్ కు కావలసిన దీర్ఘకాలిక ప్రణాళికను తయారు చేయడానికి కానీ, ప్రైవేట్ కాలేజీలలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ యివ్వడానికి కానీ, క్రొత్త కాలేజీలను స్థాపించడానికి కానీ వీలుపడుతుంది. మొట్టమొదటినుంచి కాలేజీల స్థాపనలో రాజకీయ నాయకుల ప్రమేయం వున్నందువలన, ఒక్కొక్క గ్రామములో రెండేసి గ్రూపులున్నందువలన, ఒక్కొక్క గ్రూపుకు ఒక్కొక్క కాలేజీ చొప్పున రెండు కాలేజీలు యిచ్చిన ఆనవాయితీలున్నాయి. అందువలన మనకయితే రాజకీయాలకు సంబంధం వున్నది. కాబట్టి 10 మందిని కాదనే శక్తి లేదు. కనుక ఈ కమీషనరేట్ అయితే దీనిని క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఇప్పటికీ కొన్ని పెద్ద, పెద్ద పట్టణాలలో కాలేజీలు లేవు. అలాంటి డిస్పారిటీస్ పోవడానికి వున్నత విద్యనయినా సరే రాజకీయాలకు అతీతంగా పెట్టాలనే లక్ష్యాన్ని, ధ్యేయాన్ని ప్రభుత్వం పెట్టుకొన్నది. ఎక్కడ ఏమి అవసరముంటుందో అక్కడ నీడ్స్ నుబట్టి కాలేజీలను స్థాపించేదానికి కమీషనరేట్ కు వీలుపడుతుంది నిజంగా కొన్ని కాలేజీలను ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లేనందువలన మామూలు ఇళ్లలో పెడుతున్నారు. డిగ్రీ కాలేజీలకు అర్థం పర్థం లేకుండా పోతున్నది. అందువలన

మనం ఏదో రద్దు చేసామని అంటే దానికి రాజకీయ నాయకులు రావడం, మనవి చేసుకోవడం, స్టేలు యివ్వడం జరిగిపోతూవున్నది. అదే కమీషనరేట్ అయితే నిష్పక్షపాతంగా కొన్ని గైడ్ లైన్స్ ఫిక్స్ చేసుకొని ఈ విధంగా వుంటేనే కాలేజీలు వుంటాయి, లేకపోతే లేదని చెప్పడానికి వాళ్లకు అధికారం వుంటుంది. స్వేచ్ఛ వుంటుంది. మేమని కాదు, అదే ఎవ్వరున్నా ఇక్కడ ఆ పని చేయలేదు.

శ్రీ ఎ. ధర్మారావు :— ప్రభుత్వం ఏదో రూల్స్ పెట్టారు. కాబట్టి అవసరమైన చోట కాలేజీలు పెట్టడానికి గవర్నమెంట్ ముందుకు వస్తుందా, లేకపోతే ఈ కమీషనరేట్ పెడుతుందా ? ఏదో ఒకటి ఇందులో పొందుపరచాలి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :— కమీషనరేట్ అయినా, గవర్నమెంట్ అయినా పెడుతుంది. ఇక్కడ గవర్నమెంట్ అనే కాదు. ప్రవేట్ వ్యక్తులు వచ్చినా ఇవ్వవచ్చు. మంచి సంస్థలుంటే ప్రవేట్ వాళ్లను అనుమానించవలసిన పని లేదు. కొన్ని బ్రహ్మాండంగా స్టాబిష్ చేసే ప్రవేట్ కాలేజీలున్నాయి. ప్రవేట్ వాళ్లందరు పొరపాటు చేస్తారని చెప్పాడానికి వీలు లేదు. కాబట్టి గవర్నమెంటే పెట్టాలని లేదు. మంచి సంస్థ ఏదయినా ముందుకు వచ్చి కాలేజీ పెడతామని అంటే బిల్డింగ్లు, లాబ్ లు వుంటే వారికి పర్మిషన్ యివ్వడానికి వెనుకాడము. ఎవరూ రానప్పుడు గవర్నమెంటే పెడుతుంది. అదే విధంగా మనం రిసోర్సెస్ మొబలైజేషన్ చేస్తామని చెప్పాము. ఇది అందరికీ తెలిసిందే. మనం ఇంజన్స్ తయారు చేసున్నాము. ఇండస్ట్రీస్ వాళ్లు, వీళ్లు వాడుకొంటున్నారు. ఎవరయితే ఒకరి తెలివితేటలను వాడుకోబోతున్నారో వాళ్ల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసుకోడానికి వీలుపడుతుంది. ఇది కార్పోరేషన్ కాబట్టి బ్యాంకులనుంచి, ఎల్. ఐ. సి. ల నుంచి లోన్లు తీసుకొని కాలేజీలు కన్స్ట్రక్ట్ చేయడానికి వీలుపడుతుంది. మన గవర్నమెంట్ కయితే వాళ్లు లోన్స్ యివ్వరు. ఎందుకంటే ఇంకా సెంట్రల్ గవర్నమెంట్ వారు దీనిని డెవలప్ మెంటల్ డిపార్ట్ మెంట్ గా గుర్తించలేదు. కాలేజీ కన్స్ట్రక్షన్ కు కానీ, లాబ్ ఎక్వ్యూప్ మెంట్స్ కు కానీ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ వారు యివ్వలేదు. కాబట్టి కార్పోరేట్ కార్పోరేషన్ చేసామంటే కావలసిన ప్రావిజన్స్ పెట్టుకోడానికి వీలుపడుతుంది. విజయవాడలో చదువుతున్న స్టూడెంట్స్ ఏదో వాళ్ల తండ్రి ట్రాన్స్ ఫర్ మీద హైదరాబాద్ వస్తే ఆ స్టూడెంట్ను ఇక్కడ మనం కాలేజీలో చేర్చుకోలేని పరిస్థితిలో వున్నాము. కాబట్టి కామన్ కోర్స్ ఆఫ్ సిలబస్ బి. ఎ., బి. ఎస్. సి., బి. కాం. లో వుంటే బాగుంటుందనే వుద్దేశ్యంతో దీనిని తయారు చేయడానికి వీలుపడుతుంది. రాష్ట్రమంతటా బి. ఎ., బి. ఎస్. సి., బి. కాం. మొబిలిటీకూడా వీలుపడుతుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎగ్జామినేషన్ రిఫార్మ్స్ కానీ, ఎంట్రెన్స్ టెస్టులు కానీ స్కాలర్ షిప్ లు ఇవ్వడంలో కానీ నిష్పక్షపాతంగా అమలుచేయడానికి వీలుంటుంది. ఇప్పుడయితే స్కాలర్ షిప్స్ వున్నవాడికి అందడం లేదు, లేని వాడికి అందుతున్నాయి. అవసరమున్న పేద వ్యక్తులను ఆదుకోవలసిన అవసరమున్నది. అలాంటి వారికి సహాయం చేయడానికి

ఈ కమీషనరేట్ వీలుపడుతుంది. టెక్స్ట్ బుక్స్ ప్రింటింగ్ కానీ, రెఫరెన్స్ బుక్స్ ప్రింటింగ్ కానీ, నాన్ టీచింగ్ పే స్కేల్స్ నిర్ణయించడం కానీ ఈ కమీషనరేట్ చూస్తుంది. ప్రైవేట్ కాలేజీలలో వున్న టీచర్స్ బదిలీలు లేకుండా రిటైర్ అయ్యే వరకు అక్కడే వుంటారు. గవర్నమెంట్ టీచర్స్‌కు మాత్రం బదిలీలు వుంటాయి. కాబట్టి అక్కడ వెస్టెడ్ ఇంటరెస్ట్ డెవలప్ అవుతుంది. అందువలన వాళ్లను కూడా బదిలీ చేస్తే విద్యా విధానం బాగుపడుతున్నదని కాలేజీ టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ పెట్టాము. అది ఎవరు చేస్తారని కొంత మంది సభ్యులు అడిగారు. ఇది కమీషనరేట్ చేయవలసిన పనిలేదు, వాళ్లు డైరెక్టరును ఆదేశించవచ్చు. ప్రైవేట్ కాలేజీ టీచర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేసేదానికి ఈ కమీషనరేట్ బిల్లు ద్వారా అధికారం ఇచ్చామని తెలియజేస్తున్నాను. మామూలుగా పాఠాలు చెప్పడమే గాకుండా చదువుకొనేటప్పుడే వాళ్ల స్వంతం కోసం కొంత ధనార్జన సంపాదించుకొనే వుపాధికల్పనావకాశాలు కూడా ఈ కమీషనరేట్ చేసే వీలుంటుంది. మామూలుగా మధ్యాహ్నం వరకు కాలేజీలు పెట్టి, మధ్యాహ్నం నుంచి అడల్ట్ ఎడ్యుకేషన సెంటర్స్, నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ సెంటర్స్ స్టూడెంట్స్‌కు అప్పచెప్పితే వారికి ఉపాధి కల్పించినట్లు, వారికి పని వచ్చినట్లుగా వుంటుంది. మొదట 1956వ సంవత్సరంలో 83 లక్షల రూపాయల బడ్జెట్ పెట్టి వుంటే ఇప్పటికి దాదాపు 120 కోట్ల రూపాయలకు పెరిగింది. హయ్యర్ ఎడ్యుకేషన్‌కు బడ్జెట్ దాదాపు 100 రెట్లకన్నా ఎక్కువ పెరిగింది. ఇంకా కొన్ని అవసరాలు మనం తీర్చలేక వున్నాము. ఇప్పుడు ఒక్కొక్క వూరిలో రెండు, మూడు కాలేజీలు వుంటే అక్కడ 10 మంది స్టూడెంట్స్ కూడా వుండడం లేదు. 854 కాలేజీలను సమగ్రంగా ఏర్పాటు చేస్తే ఇంకా ఖచ్చితంగా ఒక లక్షా, రెండు లక్షల మందికి విద్య ఇచ్చే అవకాశం వుంది. కాబట్టి దీనిని ఏర్పాటు చేసే దానికి వీలుపడుతుంది. ప్రవేట్ కాలేజీలలో ఒక యూనిట్ పెట్టాము. కొన్ని కాలేజీలలో వర్క్ లేకపోయినా కూడా టీచర్స్‌ను అక్కడనే పెట్టవలసి వస్తున్నది. కొన్ని కాలేజీలలో 10 మంది 20 మంది ఎక్సెస్ స్టాఫ్ వున్నారు. ఎందుకంటే వాళ్లకు ట్రాన్స్‌ఫర్స్ వుండవు. రెండు సంవత్సరము లయిన తరువాత వాళ్లు పర్మనెంట్ అవుతారు. వాళ్లకు వూరికే జీతాలు ఇస్తున్నాము. అదనంగా 854 కాలేజీలు వుంటే ఇప్పుడున్న ఈ ఎగ్జిస్టింగ్ స్టాఫ్‌తో ఇంకా 50 కాలేజీలను కొత్తగా ఏర్పాటు చేసుకొనే అవకాశమున్నది. అందుకే ఈ ప్రొవిజన్ పెట్టడం జరిగింది.

12-00Noon యూనివర్శిటీ స్వేచ్ఛ అని ధర్మారావుగారు చెప్పారు. యూనివర్శిటీ స్వేచ్ఛను ఏమీ హరించడం లేదు. కాకుండాపోతే అక్కడ యూనివర్శిటీ వాళ్లనే 4, 5 గురు మెజారిటీ మెంబర్లను, మంచి విద్యావేత్తలను కమీషనరేట్‌లో పెడుతున్నాము. కాబట్టి అలాంటి అనుమానం పడవలసిన అవసరంలేదు. యూనివర్శిటీ మీద గవర్నమెంటుకు వున్న అధికారం కమీషనరేట్‌కు ఇస్తున్నాం అంతకన్నా మించి యూనివర్శిటీల మీద మనం కంట్రోల్ ఏమీ చేయడం లేదు.

ఈ బిల్లులు పెట్టే అధికారం గవర్నమెంటుకు వుంది. ఆ అధికారాన్ని ఈ కమీషనరేట్ కు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము.

పనికిరాని విద్యావిధానం అని రాజేశ్వరరావుగారు చెప్పారు. మేము కూడా నూరు శాతం ఒప్పుకొన్నాము. కాబట్టి మొత్తం ఈ సెకండరీ స్థాయి నుంచి వృత్తి విద్యాకోర్సులు ప్రవేశపెట్టాలనుకున్నాము. 10 కోట్ల రూపాయల ఖర్చుతో 841 పాఠశాలలు ఇప్పుడు పెట్టాము. 5,500 హైస్కూల్స్ వుంటే అన్ని స్కూళ్లలోను, జూనియర్ ఇంటర్‌లో కానీ డిగ్రీ కాలేజీలో కానీ వృత్తి విద్యాకోర్సులు ప్రవేశపెట్టి వాళ్లు చదువుకొన్న తరువాత వాళ్ల వుపాధి వాళ్లు సంపాదించుకొనే తెలివితేటలు ఇవ్వవలసిన అవసరం వున్నది. ఇక్కడ ఏవిధంగా నిరుద్యోగాన్ని నిర్మూలిస్తారని రాఘవరెడ్డిగారు అడిగారు. త్రీ స్కీమ్స్ అన్నారు. అవి ఇందులో పొందుపరచలేదన్నారు. మామూలుగా కమిటీవారు రెకమెండ్ చేసిన త్రీ స్కీమ్స్‌లో మొదటి స్కీమ్ మెరిటోరియల్ స్టూడెంట్స్‌కు. బీదవాళ్లకు గవర్నమెంట్ సబ్సిడైజ్ చేయాలి. రెండవ స్కీమ్ డబ్బులు పెట్టుకోగలిగిన వాళ్లకు సెల్ఫ్ సపోర్టింగ్ కాలేజీలు యివ్వాలి. మూడవ స్కీమ్ ఇలాటి కాలేజీలకు పోలేని వారికి కరస్పాండెంట్ కోర్సులద్వారా కానీ, ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్స్ ద్వారా కానీ చదువు పూర్తి చేసుకోవచ్చని సలహా యిచ్చారు. రెకమెండ్ చేసే వరకే కమిటీ పని. ఏవిధంగా చేయాలనేది కమీషనరేట్ నిర్ణయించుకొంటుంది.

మైనారిటీస్ ఇన్‌స్టిట్యూషన్స్ అని ముకరముద్దీన్‌గారు చెప్పారు. ఈ ఇన్‌స్టిట్యూషన్స్ పెట్టుకొనే దానికి వాళ్లు కమీషనరేట్‌కు అర్జీ పెట్టుకొంటే వాళ్లు ఇస్తారు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు.

Sri Md. Mukrramuddin —Sir, I request that one of the member on this Board should be from Minority Community.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:— అది పరిశీలిస్తాము. దాని తరువాత రాంభూపాల్ చౌదరిగారు కో ఆర్డినేషన్ అనే ఆలోచన ఒకటి చెప్పారు. దీని కొరకు కమీషనరేట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. వాళ్లు గైడ్‌లైన్స్ ఇచ్చి చేస్తారు. మెయిన్ పాలసీస్ ఫిక్స్ చేస్తారు. అడ్మినిస్ట్రేషన్ అంతా డి. హెచ్. ఇ., డి. ఎస్. ఇ., చేసుకొంటారు. కాబట్టి ఆ విధంగా చేయవలసిన అవసరం లేదు. ఈ డి.ఎస్.ఇ. కమీషనరేట్‌కు సబార్డినేట్ కాదు. కాబట్టి వాళ్ల ఇష్టం వచ్చినట్లు వాళ్లు యాక్ట్ చేసుకోవచ్చు. ఆ గైడ్ లైన్స్ ప్రకారం డి. హెచ్. ఇ. పని చేస్తుందని చెబుతున్నాను. గోపాలకృష్ణగారు, సుబ్బారెడ్డిగారు 60, 68 సంవత్సరాల వయస్సు గురించి చెప్పారు. 63 సంవత్సరాల వరకు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌గా వుంటారు. ఇక్కడ ఇప్పుడు 62 సంవత్సరాలకు మించి వుండకూడదన్నారు. అంటే ఇక్కడ ఒక్క సంవత్సరం తక్కువ. కాబట్టి దానికి, దీనికి పెద్ద వివాదం లేదని తెలియజేస్తున్నాను. దీనిని చాలా మంది సభ్యులు సెలెక్ట్ కమిటీకి పంపించాలి, అంటున్నారు. త్వరగా

అకడమిక్ ఇయర్ ప్రారంభమవుతుంది. కాబట్టి ఈ ఇయర్ ప్రారంభంలోనే కమిషనరేట్‌ను ఏర్పాటు చేసుకొంటే వాళ్ళు ముందుగా 1986-87 ప్లాన్‌ను నిర్ణయించుకొంటారు. కాబట్టి దీనిని సెలెక్ట్ కమిటీకి పంపవలసిన అవసరం లేకుండా గౌరవ సభ్యులు ఆమోదించాలని కోరుకొంటున్నాను.

12.05 p.m. శ్రీ ఎన్. రాఘవరెడ్డి — అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ - కమీషనరేట్ అంటే యిది రాజకీయ పక్షపాతంగా వుండదు; ఇప్పుడు వున్న డైరెక్టొరేట్‌లో యిలాంటి రాజకీయాలు వున్నాయి; అందులో వుండడానికి వీలు లేదు, ఎందుకంటే యిది ఎన్నుకోబడుతుంది, కమిషనరేట్ అయితే, ఉద్యోగ ధర్మంగా వుండే వారు, అందుకని వారు పొలిటిక్స్ పై చెయ్యరు - అనే అభిప్రాయమేమో మంత్రిగారికి; నాకు అర్థం కాలేదు. కాని, మంత్రిగారు రాజకీయవాది, మీరు నామినేట్ చేసే వారు ముడేళ్లు వుండి పోయేవారు. వారికి రాజకీయాలుగాక మరేమి పని చేస్తాయి. అలాగు డైరెక్టొరేట్ చేస్తే ఏదయినా చెయ్యాలి ఎందుకంటే - ఉద్యోగధర్మమున్నది వారికి వుంటుంది ఈ మంత్రి పోయి యింకో మంత్రి వచ్చినా లాకి కట్టుబడి వుండవలసి వుంటుంది అక్కడ. అప్పుడు నిష్పక్షపాతంగా వుండడానికి అవకాశం వుంటుంది. కాని, నిష్పక్షపాతంగా వుండడానికి, పొలిటిక్స్ లేకుండా వుండడానికి కమిషనరేట్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం సమంజసంగా లేదు. అది మంత్రిగారు పునరాలోచించుకుంటే మంచిది అట్లానే, యూనివర్శిటీ అటానమీ దీనివలన దెబ్బతినదు - అని చెప్పారు. అసలు, యూనివర్శిటీ అటానమీకి మేమెందుకు ప్రాధాన్యత యిచ్చాము..... మీరు ఒక పాలసీ నిర్ణయించి, యీ గైడ్ లైన్స్‌లో విద్య వుండాలని మీరు అన్న తరువాత, దాని ప్రకారంగా వారు నడిపించుకుంటూ పోవలసి వుంటుంది. ఎన్నో రంగాలలో రిసెర్చికి సంబంధించి ఫండ్స్ సెంట్రల్ గవర్నమెంటు నుంచి, వేరియస్ ఇన్‌స్టిట్యూషన్సు నుండి, ఇతర దేశాలనుంచి కూడా తెచ్చుకోవడానికి అవకాశం వుంటుంది. దానికిగాను, కమిషనరేట్‌కు వచ్చి మళ్లీ పోవాలంటే .. యిక్కడ పర్మిషన్ తీసుకుని ఆ తరువాత వారిని నిర్ణయించుకోమంటే, అది ఎట్లా వుంటుంది ? కాస్త ఆలోచించమని నేను చెబుతున్నాను. ఇటువంటి సమస్యలు కూడా దీనిలో ఎన్నో వున్నాయి. ప్రతిదీ దీనిని అడిగి నిర్ణయించాలి అంటున్నారు. ఇదెట్లా వుందంటే —

దైవాధీనం జగత్సర్వం
మంత్రాధీనం దైవతం
తన్మంత్రం బ్రాహ్మణాధీనం
బ్రాహ్మణా; మమ దేవతా;

అని పూర్వం శ్లోకం వుంది. అంటే— భగవంతుని స్వాధీనంలో జగత్తంతా వుంటుంది; భగవంతుడు మంత్రాల అధీనంలో వుంటాడు, ఆ మంత్రం బ్రాహ్మణాధీనంలో వుంటుంది; కనుక బ్రాహ్మణే నా దేవుడు, పొమ్మన్నాడు అది ఇదివరకు శ్లోకం, ఆ ప్రకారంగానే యిక్కడ మీరేమంటున్నారు ? గవర్నమెంటు

నిర్ణయించిన గైడ్‌లైన్స్‌లో కమిషనరేట్ నడుస్తుంది; కమిషనరేట్ యూనివర్శిటీస్‌కు గైడ్‌లైన్స్ నిర్ణయిస్తుంది. ప్రతిదీ కమిషనరేట్ నిర్ణయిస్తుంది. ఆ తరువాత మొత్తం మీ చేతుల్లో వుంటుంది. మీ చేతుల్లో వుండడమేగాక, ఒక స్టెప్ తక్కువ అవుతుందితప్ప, తక్కువ అయ్యే పరిస్థితి లేదు, పని తక్కువ అయ్యే, సులభమయ్యే పద్ధతి యిందులో నాకేమీ కనబడడం లేదు. రెండవది—అసలు పేదవానికి విద్య నేర్పరా ? విద్య పెద్ద వారికేనా నేర్పేది ? అని నేను ఒక ప్రశ్న అడిగాను. క్రింద, కావలసిన వసతులు లేని, పంతుళ్ళు లేని అప్పర్ ప్రైమరి స్కూల్సు పెట్టి, అక్కడ చదువుకుని వచ్చిన వారిని మీరు కాంపిటీటివ్ ఎగ్జామినేషన్సులో నిలబడమంటున్నారు, పేదవాణ్ణి, ఇది పేద వారికి సాధ్యమేనా ? అని నా ప్రశ్న, పేదవాడు కాంపిటేటివ్ ఎగ్జామినేషన్సులో సెలెక్టు అయ్యే పరిస్థితే లేదు. పట్టణాలలోవుండి, ట్యూషన్స్ చదువుకుని, కాన్వెంటులో, పబ్లిక్ స్కూల్సులో చదువుకున్న వారికి యీ విద్య అందుబాటులోకి మీరు వుంచుతున్నారు అట్లనే, వారికి పోటీ చేసే వారెవరంటే—ఫీజులు ఎక్కువ చెల్లించి చదువుకునే వారే వీరికి పోటీగా వస్తారు. ఇక, వారు మీరు పెట్టే టి.వి. ద్వారా నేర్చుకోవడానికి పోవాలి, ఆ టి.వి. కూడా అక్కడొకటి ఇక్కడొకటి పెట్టినా, అవి చెడిపోయి, బాగుచేసే పరిస్థితి లేక, అవి కూడా అందుబాటులో వుండవు. అందువలన, ఆ కాస్త సౌకర్యం కూడా వాడికి వుండని పరిస్థితి వస్తుంది. ఇవాళ్ల కూడా నూటికి 51 మంది బిలో ది పావర్టీ లైన్ వున్నారని మనం రాసుకుంటున్నాం. ఆ జనం యొక్క పరిస్థితి ఏమిటి ? అని నేను అడిగాను. వారికేమీ అందుబాటులో లేవు. ఇంక, వాడు చదువుకు కూడా నోచుకోడానికి వీల్లేదా ? అని నేను ప్రశ్నిస్తున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :—అధ్యక్షా, మెంబర్సును మూడేళ్లకు మనం నియమించిన తరువాత వారిని తొలగించే అధికారం లేదు. వారేదైనా పొరపాటు చేస్తే హైకోర్టు జడ్జి ద్వారా ఎంక్వయిరీ చేసే పరిస్థితి వుంది కాబట్టి వారికి పుల్ అటానమీ వుంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మూడేళ్ళు అతను మీ దయాదాక్షిణ్యాలపై బ్రతకాలి కాబట్టి, మీకు అనుకూలంగా వుంటే మూడేళ్ళ తరువాత తిరిగి నేను వస్తాననే ఆశ ఆయనకు వుంటుంది. డైరెక్టరుకు ఇటువంటి ఆశ వుండదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :—మూడేళ్ళు కాకపోతే యింకే విధంగా పెడతాం, వైస్ ఛాన్సలర్ కూడా మూడేళ్ళే, జీవితాంతం వుంచుతామంటే వాళ్ళు నియంతలు అయిపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ఎన్నిక కాబడిన ప్రభుత్వం నియమిస్తున్నది కాబట్టి అన్ని కార్పొరేషన్సులో కూడా అదే విధంగా వుంది కాబట్టి యిదే విధంగా చేస్తున్నాం. ఇదేమీ కొత్తగా తీసుకొచ్చి పెట్టింది కాదు. రెండవది, యూనివర్శిటీస్ కొత్తగా ఏవైనా కోర్సులు ప్రారంభించ దలచుకుంటే యిప్పుడు గవర్నమెంటు పర్మిషన్ తీసుకోవాలి. అక్కడ

జీతభత్యాలు ఎక్కువ అవుతాయి కాబట్టి, మన బడ్జెట్‌ను దృష్టిలో వుంచుకొని మనం పర్మిషన్ యిస్తాము. ఎవరైనా శాసనసభ పాస్ చేసిన బడ్జెట్‌కు లోబడి పర్మిషన్ యివ్వవలసి వుంటుంది. లేకపోతే, పర్మిషన్ లేకుండా యూనివర్సిటీస్ కోర్సులు ప్రారంభిస్తే ఒక్కొక్క యూనివర్సిటీకి వంద కోట్లు ఖర్చవుతుంది. అంత డబ్బు ఎవరిస్తారు? మూడవది పేదవారికి విద్య ఎలా అన్నారు. పేదవారికి సంబంధించి రిజర్వేషన్సు పెట్టాము, వారికి విద్య అందజేయాలనే వుద్దేశంతోనే ప్రభుత్వం ఆయా నిర్ణీత ప్రమాణాల ప్రకారం. కేటగిరీస్ ప్రకారం రిజర్వేషన్సు ఏర్పాటు చేసింది, దాని ప్రకారం వారికి సీట్లు యివ్వడం జరుగుతున్నది.

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, మన ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు ప్రవేశ పెట్టిన బిల్లుకు సంబంధించి వారిని అభినందిద్దామనే అనుకున్నాము. సెలెక్టు కమిటీకి పంపితే, తగువిధంగా మోడిఫై చేసి, పర్ఫెక్టుగా చెయ్యవచ్చుననే ఆలోచనతో పెద్దలు, మేము నిర్ణయం చేసుకున్నాం. కాని, యిప్పుడు వారి ధోరణి చూస్తుంటే వారి పద్ధతికి అడ్డు తగిలదలుచుకోలేదు. అధ్యక్షా, విద్య గురించి శాసనసభలోగాని, పార్లమెంటులోగాని అందరూ తీసుకునే శ్రద్ధ పత్రికలద్వారా, రేడియో ద్వారా, అన్ని రకాలుగా కూడా మనం విని సంతోషిస్తున్నాం. కాని, నేను గతంలో కూడా యీ మంత్రిగారికి, యిదే సభలో చెప్పి వున్నాను. దయచేసి, యీ ఎడ్యుకేషన్ పాలసీలో, డిసిప్లిన్ అనే దానికి ప్రాధాన్యత యిచ్చి ప్రత్యేక మైన చర్యలు తీసుకోవాలనే ఆలోచన మీకు వుందా? అని నేను అడిగితే-ఆయన నవ్వుతూ, తప్పకుండా శ్రద్ధ తీసుకుంటామని చెప్పడం జరిగింది నేను ఆ విషయం చాలా ఆందోళనతో అడిగాను, కాని దానిని ఆయన అంత సీరియస్‌గా తీసుకుంటారని అనుకోలేదు. ఎందుకంటే-మన దేశం సైక్లోన్ వలన, డ్రౌట్ వలన పాడయిపోతుందని చెబితే. నమ్మేవాడిని కాదు, నేను, కొంత మాత్రమే దానివలన ఎఫెక్టు అవుతుంది. కాని, ఇన్ డిసిప్లిన్ వలన దేశమంతా తగలబడిపోతుందని నాకు భయం వుంది. కాబట్టి, దాని గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. ఇవాళ విద్యా సంస్థలలో కంప్యూటర్ కోర్సులని, ఆ కోర్సులని, యీ కోర్సులని కొత్తగా అనేక కోర్సులు పెడుతున్నారు. ఫిఫ్త్ స్టాండర్డు నుంచి కూడా డిసిప్లిన్ కు సంబంధించి అటువంటి కోర్సు ఏర్పాటు చెయ్యవలసివుంది. దేశమంతా అన్నదమ్ములుగా. కులాలకుమతాలకు అతీతంగా అంతా కలిసిమెలిసి వుండేట్టుగా, ఒక ఇంటి గ్రేటెడ్ దృక్పథం అలవడే విధంగా అది ఏర్పాటు చెయ్యవలసి వుంది. పూర్వం బ్రిటిష్ వారు కూడా ఐ. సి. ఎస్. కాండిడేట్స్‌ను సెలెక్టు చేసేప్పుడు వారి కుటుంబాల గురించి, తండ్రి త్రాగుతాడా? తన్నింగా? లంచాలు తీసుకునేవాడా? మొదలైన వివరాలు సేకరించేవారు. అలాగే, ఇటువంటి కోర్సు ఏర్పాటుచేసి, దానికి ప్రయారిటీ యిచ్చి, యీవిధంగా సెలెక్టు చేస్తే, వారికి తరిఫీదు యిస్తే రేపు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెం కూడా సాల్వ్ అవుతుంది. ఇవాళ పంజాబు సమస్య చూస్తున్నాం. నిజానికి అది అంత పెద్ద సమస్య అవునో, కాదో, కాని పెద్ద యాక్షను

తయారుచేసుకుని, ప్రమాదం వస్తుందేమోనని తయారవుతున్నాం. కాని, బేసిక్‌గా, యిటువంటి పరిస్థితి రాకుండా వుండడానికి మనం తీసుకోవలసిన శ్రద్ధ ఏమిటి అనే ఆలోచన కావాలి. ఇవాళ పొలిటికల్ ఇన్‌డిసిప్లిన్ ఎంతగా వుందో కూడా మనం చూస్తున్నాం. కనీసం, యివాళ తీర్చి దిద్దబడుతున్న పిల్లల భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని అయినా, వారయినా దేశానికి ఉపయోగపడే విధంగా సుశిక్షితులు అయ్యే విధానం గురించి ఆలోచించవలసి వుంది. మనం, మన తరం ఎంతవరకు మారతామో ఆ భగవంతునికే తెలియాలి. కనీసం ఇప్పటి పిల్లల భవిష్యత్తునయినా సక్రమంగా తీర్చి దిద్దడానికి ప్రయత్నించాలి. విద్యామంత్రిగారు విద్య గురించి కృషి చేస్తున్నారు. మరి, ఆయన వంతులనో, మరెందువల్లనో గాని కృషి చేస్తున్నారు, డిసిప్లిన్ గురించి క్లాసులో ఒక ముఖ్యమైన కార్యక్రమంగా తీసుకుంటాగని, దానివలన దేశానికి, సమాజానికి ఎంతో న్యాయం జరుగుతుందనే విశ్వాసం నాకు వుంది. దాని గురించి ఏమైనా సమాధానం చెబుతారా అని వారిని అడుగుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— అధ్యక్షా, డిసిప్లిన్ కూడా కమిషనరేట్ చూడవలసిన బాధ్యత. కమిషనరేట్ ఆఫ్ హాయ్యర్ ఎడ్యుకేషన్‌కు టీచర్స్‌కు, స్టూడెంట్స్‌కు కూడా డిసిప్లిన్‌కు సంబంధించి బాధ్యత అప్పచెప్పబడుతుంది. 12-15 p. m.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, దాదాపుగా మా ప్రతిపక్షాల విమర్శలను సమీక్షించినట్లయితే ఈ కమిషనరేట్ అనే బిల్లు ద్వారా మీరు విద్యాసంస్థలు అన్నింటిపైనా అధికారాన్ని ప్రభుత్వం యొక్క గుప్పెట్లో కేంద్రీకరించడానికి ఉపయోగపడుతుంది తప్ప మీరు చెబుతున్నటువంటి వృత్తి విద్యకు ఉపయోగపడదు అని మా విమర్శ. ఇంత పెద్ద బిల్లులో మీరు చెప్పినటువంటి ప్రధాన ఉద్దేశం అయిన వృత్తి విద్య, ఉపాధి కల్పన అనే దాని గురించి ఒక క్లాజ్ కూడా లేదు, డైరెక్షన్ కూడా లేదు. అలాంటి ఉద్దేశ రాహిత్యం అయిన, కేవలం అధికారాన్ని, అడ్మినిస్ట్రేటివ్ యంత్రాంగాన్ని చేతుల్లో పెట్టుకునే పద్ధతిలో బిల్లును తయారు చేశారు. మీ ఉద్దేశాన్ని గురించి మరొక బిల్లు పెడతారా ? మాకు దీన్ని గురించి విశ్వాసం ఏమిటి ?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— అధ్యక్షా, ఇక్కడ ఈ కమిషనరేట్ విధానంలోనే చెప్పాము, వారు సిలబస్ తయారీలోనే వృత్తి విద్యా కోర్సులు వస్తాయి. స్పెసిఫిక్‌గా చెప్పవలసిన అవసరం లేదు. సిలబస్ తయారు చేసుకోవడానికి స్వేచ్ఛను యిస్తున్నాము. చెప్పకూడదనే ఉద్దేశం మాకు లేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— ఫలానా రకమైన వృత్తి విద్య అని చట్టంలో ఎక్కడా చెప్పలేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— అధ్యక్షా, పరిస్థితులను బట్టి ప్రాంతాలను బట్టి వృత్తి విద్యను తయారు చేస్తారు. సిలబస్‌లో అన్నీ వస్తాయి.

Dr. Vizarat Rasool Khan:—Sir, I have made a request, through you, to the Minister that ' minority institutions' should be kept outside the purview of this Bill. He may add, "Such of the minority institutions which are not taking grant in aid are kept outside the purview of this Bill".

Telugu Desham Government is doing all these things against Constitutional gurantees. the minarity institutions should be excluded when they are not receiving grant--in--aid.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:— అధ్యక్షా, మైనారిటీ యిన్‌స్టిట్యూషన్స్ అధికారాలు ఏమి తీసివేయలేదు. వారు మైనారిటీ యిన్‌స్టిట్యూషన్స్ పెట్టుకోవాలంటే యిప్పుడు గవర్నమెంట్‌కు అప్లయ్ చేసుకుంటారు. దానికి బదులుగా యికముందు కమిషనరేట్‌కు అప్లయ్ చేసుకోవచ్చు. మేము మైనారిటీ యిన్‌స్టిట్యూట్స్ మీద ప్రత్యేక నిబంధనలు పెట్టలేదు. గవర్నమెంట్‌కు వుండే అధికారాలు కమిషనరేట్‌కు యిస్తున్నాము.

Dr. Vizarat Rasool Khan:—This T D P Government is against minorities ; it is going against Constitution.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:—అధ్యక్షా, ఈ ప్రభుత్వం మైనారిటీలకు వ్యతిరేకం కాదు. మైనారిటీలకు కావలసిన అవకాశాలు కల్పిస్తున్నారు. అందరికీ సమగ్రంగా సిలబస్ వుండాలని చేస్తున్నాము. మేము, సర్వీస్ కమిషన్ పెట్టినప్పుడు, అపాయింట్‌మెంట్స్ మీయిష్టంవచ్చినట్లు చేసుకోండని అన్నాము. విద్యావిధానంలో కూడా ఫ్రీడం అంటే ఎలా?

Marjorie Mrs. M. Godfrey (Nominated):— I want one clarification: whether all the professional colleges also would come under this commissionerate of education? If not, it should be clearly spelt out, in the Bill.

Constitution gives gurantee to minorities. There are good Colleges run by them. Permission should not be withheld on filmsy grounds. If there is anything wrong, grant may be withheld. They must be given full freedom so that children are brought up in a proper way and good education is imparted.

Sri G. Muddu Krishnama Naidu:—We are giving aid even to the minority institutions.

Dr. Vizarat Rasool Khan:-I can give details of one institution which is a minority institution, which has not been given permission, since two years.

శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా, అంతా వింటూ వుంటే, ప్రొద్దున నుండి హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ మీద వింటూ వుంటే, మంత్రిగారు చెబుతున్న సమాధానాలు వింటూ వుంటే, నాలాంటి వారికి ఒకటే అర్థం అవుతున్నది. అది ఏమంటే ఈ హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ సిస్టంలో వున్న సెక్రటరీ, డైరెక్టర్, టెక్నికల్ డైరెక్టర్, వీరు అందరినీ చీల్చి, అంటే వీళ్లందరినీ కమిషనరేట్ కంట్రోల్‌లో పెట్టుకొని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడానికి మాత్రమే ఉపయోగపడేటటువంటి పద్ధతిలో కనబడుతోంది. అధ్యక్షా, ఎందువల్లనంటే....

(ఇంటరప్షన్స్)

ఈ బిల్లులో స్పష్టంగా అన్నారు – క్లాజ్ 9 లోని సబ్ క్లాజ్ (1) లో

"Cl. 9 (1) says :

The Director of Higher Education, the Secretary Board of Intermediate Education Director Technical Education - all these will function under the administrative control of the commissionerate అన్నారు అంటే అర్థం ఏమిటండి? కేవలం ప్రభుత్వం నియమించిన వ్యక్తులు కమిషనరేట్‌లో వుండి, వారి కంట్రోల్‌లో, వారి గుత్తాధిపత్యం క్రిందికి ఎడ్యుకేషన్ వస్తుంది. ఇప్పటికే హైస్కూల్‌లో చదువుకోవడానికి పోయే విద్యార్థుల పాఠ్య పుస్తకాలలో తెలుగుదేశానికి సంబంధించిన గేయాలు వ్రాయబడ్డాయి. రేపు ఎడ్యుకేషన్ ఎలా వుంటుందంటే యన్. టి. రామారావు గారి స్తోత్రపాఠాలు మిగిలిపోయే పరిస్థితి వస్తున్నది. కేవలం అలాంటి వాని నిర్మాణం కోసమే, గుప్పెట్లో పెట్టుకోవడానికే కమిషనరేట్ చేస్తున్నారు అనే విషయం స్పష్టం అవుతున్నది. యీ బిల్లు యొక్క ముఖ్య వుద్దేశాలు స్పష్టీకరణ కావలసిన 12-25 p.m. అవసరం వుంది ఇంత పెద్ద బిల్లును పెడుతున్నారు. ఇప్పటికే డబ్బు లేదంటున్నారు. కమీషనరేటు పెట్టి బిల్డింగ్స్, ఆఫీసులు అన్ని ఏర్పాటు చేయడానికి ఖర్చు ఎక్కడి నుండి పెడుతున్నారు? డబ్బు ఎట్లా సమకూరుస్తారు? బిల్లులో చెప్పిన దానిని బట్టి ప్రభుత్వ చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుంది. కమీషనరేట్‌ను ఏర్పాటు చేస్తున్నాము, దానికి అయ్యే ఖర్చు రెండు లక్షలు అవుతుందని అంచనా అన్నారు. ఖచ్చితంగా ఎంత అవుతుందనేది తెలియదని బిల్లులో నే వ్రాశారు. నాకు అర్థం కావడం లేదు. కమీషనరేట్‌ను ఏర్పాటు చేయాలంటున్నారు, దానికి అవసరమయ్యే సొమ్ము ఎంతో తెలియదట. లాస్ట్‌లో యింకొకటి అన్నారు. పరిషత్తు చేపట్టనున్న కార్యక్రమాలపై వాస్తవంగా అయ్యే ఖర్చును కూడ సరిగా లెక్క కట్టడం సాధ్యం కాదు అని. అంటే పరిషత్తు ఏమి ఫంక్షన్ చేయాలో తెలియకుండా బిల్లు ఎందుకు చెప్పండి. ఆ కమీషనరేట్ ఏమి ఫంక్షను చేయాలో, ఎలాంటి ప్రోగ్రాములు తీసుకోవాలో స్పష్టీకరణ లేకుండా యిక్కడ ఆమోదం పొందిన తర్వాత అప్పుడు ఖర్చుల అంచనా వేస్తామంటే, 20 కోట్లు అవుతుందో, 30 కోట్లు అవుతుందో వంద కోట్లు అవుతుందో

ఎంత అవుతుందో రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వానికి తెలియని పరిస్థితిలో బిల్లును ప్రవేశపెట్టి సభ యొక్క ఆమోదం కావాలని అడగడం అన్యాయంగా వుంది. అందుకని యిది సెలక్టు కమిటీకి పోవాలి, అక్కడ కూలంకుషంగా చర్చ జరగాలి, ఆ చర్చ జరిగిన తర్వాత నిర్ణయము తీసుకోవాలని సభ ద్వారా స్పష్టం చేస్తున్నాను. నేను అడిగింది స్పష్టంగా వుంది. ఇక్కడ బిల్లులో చెప్పారు, పరిషత్తుకు కావలసిన యితర మినిస్టీరియల్ సిబ్బందికి ఖచ్చితంగా అయ్యే ఖర్చులు అంచనా వేయడం యీ దశలో సాధ్యం కాదు అని. ఈ దశలో కమీషనరేట్‌ను పెట్టడానికి ఎట్లా సాధ్యం అవుతుంది? భవిష్యత్తులో ఏర్పాటు చేసేదానికి ఎడిషనల్ సిబ్బందిని నియమించిన తరువాత వాస్తవంగా అయ్యే ఖర్చు లెక్క కట్టడానికి వీలు అవుతుంది అంటే ఇప్పుడు బిల్లు ఎందుకు? అంచనా లేదు, పరిషత్తు చేపట్టనున్న కార్యక్రమాలపై వాస్తవంగా అయ్యే ఖర్చు కూడ సరిగా లెక్క కట్టడం సాధ్యం కాదన్నప్పుడు ఎందుకు యీ బిల్లు అని అడుగుతున్నాను.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు విద్య నిరుద్యోగానికి దారి తీస్తున్నది. అందువల్ల వృత్తిపరమైనటువంటి విద్య అవసరము. టెక్నికల్ యూనివర్శిటీ పెట్టి దాని ద్వారా ఐ టి ఐ లను పాలిటెక్నిక్స్‌ను, వృత్తి విద్యను ప్రోత్సహించే విధంగా చేసేదానిపైన విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఆధారపడి వుంటుంది. అవి అన్ని క్రోడీకరించడానికి ప్రయత్నం చేసినంతమాత్రాన నిరుద్యోగం పోదు. దీనిలో ధనార్జన, విద్యార్జన అని పెట్టారు. విద్యార్థులు వారి కాళ్ల మీద వారు నిలబడాలంటే వృత్తి విద్య కావాలి. అందుకని టెక్నికల్ యూనివర్శిటీని పెట్టి దీనిని దాని పరిధిలోకి తెస్తారా?

12-30 p.m. శ్రీ యం. కె. చౌహాన్ :- అధ్యక్షా, ప్రభుత్వం, ప్రభుత్వ కళాశాలలను ప్రారంభించడానికి సిద్ధముగా లేదు, ప్రయివేటు విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారా అని నేను ప్రశ్న వేశాను. మంత్రిగారి నుండి సమాధానం రాలేదు. 4 లక్షల కంటే పైగా చెల్లించడానికి సిద్ధంగా వున్నప్పటికి పెద్దపల్లిలో డిగ్రీ కాలేజీ పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. అలాగే బెల్లంపల్లిలో కూడ 4 లక్షల కంట్రిబ్యూషను యివ్వడానికి సిద్ధంగా వున్నప్పటికి దాని గురించి ప్రభుత్వం సిద్ధంగా లేదు. ప్రభుత్వకళాశాలలను పెడుతారా లేదా అంటే దానికి సమాధానం రాలేదు. రెండవది, ఈ కమీషనరేట్‌లో అందరు ఎక్స్‌పెర్ట్సు, ఆఫీసర్సు వుంటారని మంత్రిగారు అన్నారు. కాబట్టి దీని మీద ప్రభుత్వ డామినేషను వుండదు అన్నారు. కాని బిల్లులోని 24 పేజీలో చెప్పింది చూడండి ఎప్పటికప్పుడు జారీ చేసే సాధారణ మార్గదర్శక సూత్రాలను పాటించాలి అన్నారు. అంటే ప్రభుత్వం జారీ చేస్తుంది. రెండవది, ప్రభుత్వానికి పరిషత్తుకు వివాదం ఏర్పడితే ప్రభుత్వం నిర్ణయం అంతిమమైనదిగా వుండాలన్నారు. అంటే నిర్ణయాధికారం ప్రభుత్వానికి వుంది. వారికే వుంటుందని హౌస్‌లో మంత్రిగారు చెబుతున్నారు, గాని బిల్లులో ప్రభుత్వానికి వుంది అని వుంది. మంత్రిగారు లీగల్‌గా ఎస్.సి., బి.సి., ఎస్.టి.లకు సౌకర్యాలు కల్పిస్తామంటున్నారు, ప్రభుత్వ కళాశాలలు ప్రారంభించనప్పుడు ఎట్లా కల్పిస్తారు?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :—కమీషనరేట్ అంటే—డైరక్టరు ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, డైరక్టరు, టెక్నికల్ ఎడ్యుకేషను, యింటర్మీడియేట్ బోర్డు సెక్రటరీ, కమీషనరేట్‌లో పని చేస్తారు ఏదో కొద్ది స్టాఫ్ జీతభత్యాలకు రెండు లక్షలు అవుతుంది, యింకా ఎక్కువ యాక్టివిటీస్ వస్తే ఒక సెక్షను వస్తే అప్పుడు ఎక్కువ అవుతుందని అన్నాము. రెండు లక్షల కంటే మించననుకుంటున్నాము. రెండవది, సుబ్బారెడ్డిగారు టెక్నికల్ యూనివర్శిటి అన్నారు. ఆల్రెడీ పెట్టాము. జె.యన్.టి.యు సి. వుంది. పాలిటెక్నిక్స్, ఐ.టి.ఐలు, యింజనీరింగ్ కాలేజీలు అన్ని కవరు చేస్తూ వాటిని సమన్వయం చేస్తుందని చెప్పాము. చౌహాన్ గారు చెప్పినట్లుగా ప్రయివేటు కళాశాలలకు అప్పజెప్పాలని వుద్దేశం లేదు మంచి సంస్థ వస్తే యిస్తాము. లేకపోతే ప్రభుత్వం నడుపుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర :—ఈ హయ్యర్ ఎడ్యుకేషను కమీషనరేట్ అయిన తరువాత సిలబస్‌లో మార్పులు తీసుకురాబోతున్నారా? అది మంత్రిగారు చెప్ప లేదు. ఏడవ తరగతి సిలబస్ మార్పులు తీసుకువచ్చినట్లుగా ఎన్.టి.ఆర్. స్తోత్రాలు పెట్టబోతున్నారా? లేకపోతే ఏమి చేస్తున్నారో తెలియడం లేదు. ఇది కేవలం తెలుగు దేశమ్, ఎన్.టి.ఆర్ స్తోత్రాలతో తన గుప్పిట్లో పెట్టుకోవడానికి, వారి మనుష్యులను కమీషనరేట్‌లో పెట్టుకోవడానికి, ఎడ్యుకేషనను నాశనం చేయడానికి చేసిన ఆలోచన మాత్రమే. అందుకని దీనిని సెలక్ట్ కమిటీకి పంపించాలని కోరుతున్నాను.

Sri Mohd. Mukarramuddin :—Sir, only the branch of education which is left out–is Director of Education. Will there be any separate Commissionerate ?

శ్రీ ఎ. ధర్మారావు:—అధ్యక్షా, ప్రైవేటు కాలేజీ టీచర్సును ఒక కాలేజీ నుండి మరో కాలేజీకి ట్రాన్స్‌ఫరు చేయడానికి కమీషనరేట్‌కు అధికారం కల్పించారు ఇదివరకు అటువంటి పవరు ప్రభుత్వానికి లేదు. స్టాట్యూట్ ద్వారా యీ కమీషనరేట్‌కు కల్పిస్తున్నారు. దానివల్ల ప్రయోజనం కంటే అనవసరమైన యిబ్బంది ఎక్కువ అవుతుంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో కాలేజీ టీచర్స్ స్ట్రయిక్ చేయడంవల్ల వారికి ప్రభుత్వానికి రిలేషన్సు స్ట్రయిన్ కావడం వల్ల వారిని విక్టిమైజ్ చేయడానికి యీ ప్రొవిజనును పెట్టినట్లు కనబడుతున్నది. అందుచేత యీ ప్రొవిజన్‌ను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. రెండవది, యూనివర్శిటీ పోస్టులను యీ కమీషనరేట్ సాంక్షను చేస్తేనే వేసుకోవాలనేది యూనివర్శిటీని చిన్నబుచ్చడం అవుతుంది. మినిష్టరుగారు మాట్లాడుతూ యూనివర్శిటీ బాధ్యత లేకుండా వందలాది పోస్టులను వేసుకుంటే డబ్బు ఎవరు యిస్తారంటున్నారు. అంత బాధ్యత లేనివారు యూనివర్శిటీలో వుంటారనుకోవడం చాలా పొరపాటు. వైస్‌ఛాన్సలర్సును గాని, సిండికేటు మెంబర్సును గాని అంత బాధ్యత లేని వారిని ప్రభుత్వం నియమిస్తుందని నేను అనుకోవడం లేదు. ప్రొఫెసర్సు అంత బాధ్యత లేకుండా వుంటారని అనుకోను. వారికంటే బాధ్యత కలిగిన

వారు మరొకరు వుంటారని నేను అనుకోవడం లేదు. చాలా బాధ్యతాయుతమైనటువంటి వారు యూనివర్శిటీలలో వుంటారు. వారి స్టేటస్‌ను చిన్నబుచ్చి వారి పైన సాంక్షను చేసి అథారిటీని పెట్టడం అంటే యూనివర్శిటీ స్టేటస్‌కే ప్రమాదకరమైన పరిస్థితిని కలుగజేస్తుంది అని మనవిచేస్తున్నాను. అలాగే కూడ యూనివర్శిటీ లపాగ వుంటున్న ఇన్‌స్పెక్ట్ చేయడం ఏమిటి? వాటిని చిన్నబుచ్చినట్లు అవుతుంది. దానికి నిర్ణయం చేయాలని మనవిచేస్తున్నాను. పోతే అందులో 13 మంది మెంబర్స్ ఎందుకు? అందరూ ఎడ్యుకేషనిస్టులే. స్పెషల్ ఎడ్యుకేషనిస్టు ఎందుకు? ఎక్కువ మెంబర్స్ అయితే పని తక్కువ అవుతుంది, ఖర్చు ఎక్కువ అవుతుంది. ఖర్చు తగ్గించడానికి త్వరగా డిసిషను తీసుకోవడానికి మెంబర్ల సంఖ్యను తగ్గించండి అనవసరమైన మెంబర్‌షిప్. అటువంటి స్థానాన్ని రెండు మూడుకు కుదిస్తే బెటర్‌గా వుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :— ప్రయివేటు కాలేజీ టీచర్లను కూడా ఒక కాలేజీ నుంచి యింకొక కాలేజీకి ట్రాన్స్‌ఫర్ చేసే అధికారాలను వినియోగిస్తారని అనుకుంటున్నారు. అది అన్యాయం. ప్రయివేటు కాలేజీల మీద మీకు అధికారం ఏమిటి? మీరు గైడ్‌లైన్సు ఏర్పాటు
12-35 p.m. చేయండి. ఈ విధంగా ట్రాన్స్‌ఫర్ చేయడం నియంతృత్వం అవుతుంది. టీచర్సు సమ్మె చేస్తే వారి ఇళ్ళ మీద దాడి చేశారు. ఈ వేళ ఎడ్యుకేషను మినిష్టరు గారికి ఎడ్యుకేషను డిపార్టుమెంటు మీద చాలా గ్రిప్ వుంది. ఆయన అంటే వాండల్ వుంది. అటువంటప్పుడు యింకా ఈ వగైరా ఎందుకు? ఎడ్యుకేషను బాగా నడవనీయండి. దానికి గైడ్‌లైన్సు ఫిక్స్ చేయండి. అనవసరంగా ఈ విధానంచే ఎడ్యుకేషను నాశనం చేయకండి. మీరు అధికారంలోకి వచ్చింది ఉన్న విలువలను కాపాడడానికి కాదా? ఎడ్యుకేషను చాలా ప్రధానమైనటువంటిది. ఉన్న విలువలకోసం పనిచేసే డిపార్టుమెంటు ఎడ్యుకేషను. అందుచేత అటువంటి ఎడ్యుకేషన్‌లో రాజకీయాలు తీసుకొనివచ్చి, తెలుగుదేశం పాటలు తీసుకొనివచ్చి పిల్లలను నాశనం చేయకండి. ఇప్పటికే మీరు ఇచ్చి డ్రెస్ ఇంట్రడ్యూస్ చేశారు. అది అన్యాయం. దయచేసి మంత్రిగారు దీనిని సమగ్రంగా చర్చించడానికి సెలక్టు కమిటీకి పంపాలి. దీనిని సెలక్టు కమిటీలో చర్చించే వరకు పాస్ చేయడం న్యాయంకాదు. ఇప్పటికే చాలా అధికారాలు ఉన్నాయి. డిపార్టుమెంటు అంతా మీ కంట్రోలులో వుంది. ఇప్పుడు మీరు ఈ బిల్లు పెట్టడం మంచిది కాదు.

శ్రీ ఎమ్. బి. చౌహాన్ : 9వ వ్యక్తి ఎవరు అనేది, 10వ వ్యక్తి ఎవరు అనేది 10వ పేజీలో చెప్పారు. ఇంజనీరింగూ, న్యాయ లేక వైద్య విద్యకు ప్రాతినిధ్యం వహించేందుకు విద్యా ప్రాతిపదికగా గల ఒక ప్రముఖ వ్యక్తిని ప్రభుత్వం నియమించవలెను అన్నారు. కాని ఒక అసిస్టెంటు సెక్రటరీ అసోసియేట్ సెక్రటరీనో ఎందుకు మెన్షన్ చేయలేదు? ప్రభుత్వం నియమించే వారు ఎవరైనా వారు అన్నారు. అది ఎందుకు పెట్టారు? 8, 9 తగ్గించి 7 తోనే ఎందుకు చేయకూడదు. అనధికార వ్యక్తి ఎందుకు? ఆయన ఎవరు?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :— శ్రీ ధర్మారావుగారు, నరసింహారెడ్డిగారు మాట్లాడుతూ ప్రయివేటు కాలేజీ టీచర్సును ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేయాలని అన్నారు. వారిమీద కక్షసాధింపు చర్యగా చేస్తున్నామని అన్నారు. ఎవరిమీద కక్షసాధింపు ఏమీ లేదు. ఎవరిమీద కక్షసాధింపు చర్యలు తీసుకోవలసిన అవసరం లేదు. మనమంతా నిమిత్తమాత్రులం. ఈ రోజున మనం ఉండవచ్చు. రేపు ఇంకొకరు రావచ్చు. మంచి విద్యను యివ్వాలనేదే ప్రభుత్వ లక్ష్యం. వారు ఎక్కువ కాలం అక్కడే ఉంటే వెస్టెడ్ ఇంట్రెస్ట్సు ఉంటాయి కనుక అక్కడ మంచి విద్యా విధానం కుంటు పడుతుందనే ఉద్దేశంతో ప్రయివేటు కాలేజీ టీచర్సును కూడా ట్రాన్స్‌ఫర్ చేయాలని అన్నాము. ప్రయివేటు కాలేజీలకు ఎయిడ్ ఇస్తున్నాము. వారి జీతభత్యాలు ప్రభుత్వం పూర్తిగా భరిస్తున్నది. కనుక వారిని ట్రాన్స్‌ఫర్ చేయడంలో తప్పేమీ లేదని అనుకొంటున్నాను.

శ్రీ నాయిని నరసింహారెడ్డి :— ప్రయివేటు కాలేజీలను మీరు టేకోవర్ చేయండి.

శ్రీ జి ముద్దు కృష్ణమనాయుడు :— టేకోవర్ చేయవలసిన అవసరం లేదు.

( ఇంట్రప్షన్స )

యూనివర్సిటీల అటానమీని తీసివేయడం లేదు. ఇప్పుడు గవర్నమెంటుకు ఏవైతే అధికారాలు ఉన్నాయో అవి ఆ కమీషనరేట్‌కు యిచ్చాము. మంచి వైస్ ఛాన్సలర్సు యూనివర్సిటీలను బాగా మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. శ్రీ చౌహాన్ గారు మాట్లాడుతూ ఇంజనీరింగు, న్యాయ లేక వైద్య విద్యకు ప్రాతినిధ్యం వహించేందుకు విద్యా ప్రాతిపదికగాగల ఒక ప్రముఖ వ్యక్తిని ప్రభుత్వం ఎందుకు నియమించాలని అన్నారు. వారు కమీషనరేట్‌లో ఉంటే మంచి సలహాలు ఇస్తారని, అందువల్ల వారిని నియమించాలని ప్రభుత్వం భావించింది.

**Chairman** :—The Question is:

"That the Andhra Pradesh Commissionerate of Higher Education Bill, 1986 be taken into consideration."

(Pause)

**The Motion was adopted and the Bill was considered.**

CLAUSES 2 & 3

**Chairman**:—There are no amendments to Clauses 2 and 3.

The question is:

"That Clauses 2 and 3 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 2 and 3 were added to the Bill.

## CLAUSE 4

Chairman:—There are four amendments to Clause 4.

Sri N Raghava Reddy: Sir, I beg to move the following amendments to Clause 4.

"In item (iii) of sub-clause (1) of Clause 4 for "Ten" substitute "Fourteen".

"For sub-clause (3) (d) of Clause 4, substitute the following:-

Four Vice-Chancellors/Deans of the Faculties by rotation from among the different Universities as suggested by the Academic Councils of the respective Universities."

"In sub-clause (3) of Clause 4 insert the words "Or agriculture" between the words "Or Medical" and "Education".

"Add the following as sub-clause (3) (h) of Clause 4.

Four Teacher representatives out of whom two from the Universities, one from the Government and Private Degree Colleges and one from the Junior Colleges to be elected by the Members of the Academic Councils of all the Universities in the State."

Chairman:- Amendments moved.

The Question is:

"In item (iii) of sub-Clause (1) of Clause 4, for "Ten"- substitute "Fourteen".

The Amendment was negatived.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— 10 మంది అని మీరు పెట్టారు. 10 మందికి బదులు 14 మంది అని చెప్పాను. అన్ని ప్రాంతాలు వారే నిర్ణయించాలని అన్నారు కనుక ఎకడమిక్ కౌన్సిలు ఎన్నుకునే విధంగా ఉంటే మంచిది. ఎకడమిక్ కౌన్సిలు సూచనల మేరకు వారిలోనుంచి నలుగురిని యూనివర్శిటీల నుంచి రొటేషను సిస్టములో పెట్టండి. అది ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిని అయినా అంగీకరించండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :— మనం నియమించేప్పుడు వివిధ యూనివర్శిటీలకు మనం రొటేషను పద్ధతి యిస్తాము. అంతేగాని దానికి ఎలక్షను జరపడం బాగుండదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ప్రభుత్వం నియమించే ప్రముఖ విద్యావేత్తలై ఉండాలని చెప్పారు. ఎ. విద్యాశాఖలోని ప్రభుత్వ కార్యదర్శి లేక ఆ శాఖలోని ఉపకార్యదర్శి హోదాకు తగ్గని ప్రభుత్వ నామినీ, పదవి రీత్యా, బి. కార్మిక, ఉపాధికల్పన, పౌష్టికాహార, సాంకేతిక విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి లేక ఆ శాఖలోని ఉపకార్యదర్శి హోదాకు తగ్గని ప్రభుత్వ నామినీ, పదవిరీత్యా, సి. ఆర్థిక ప్రణాళిక (ఆర్థిక విభాగం) శాఖ ప్రభుత్వ కార్యదర్శి లేక ఆ శాఖలోని ఉపకార్యదర్శి హోదాకు తగ్గని ప్రభుత్వ నామినీ, పదవిరీత్యా, డి. రాష్ట్రంలోని ఏవేని విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్లకు లేక ఉపాధ్యక్షులకు ప్రాతినిధ్యం వహించే నలుగురిని ప్రభుత్వం నియమించాలని అన్నారు. ఎందుకు ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :— వివిధ ప్రాంతాలకు, వివిధ సబ్జక్టుల కోసం వారిని నియమిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మీరు నియమించేప్పుడు అక్కడున్నటువంటి డీన్సు, వైస్‌ఛాన్సలర్సు నుంచి నియమిస్తే బాగుంటుందని చెప్పాను. దానిలో నష్టం ఏమిటి ? అందులో ప్రభుత్వానికి ఇబ్బంది ఏమిటి ? ఈ పద్ధతులలో పెడితే ప్రభుత్వానికి ఏమైనా ఇబ్బంది ఉందా ? అట్లాగే వాణిజ్య పరిశ్రమల నుంచి ప్రాతినిధ్యం అన్నారు. వారిని నామినేట్ చేస్తామని అన్నారు. అట్లాగే ఇంజనీరింగు, న్యాయ లేక వైద్య విద్యకు ప్రాతినిధ్యం అన్నారు. మన రాష్ట్రంలో 80 శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. వారినుంచి ఒక్కరిని కూడా తీసుకోవడం లేదు. ఇటువంటివి కొన్ని ఉండడానికి అవకాశం ఉంటుంది కనుక దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు:-ఎలక్షను వీలుపడదు-నియమించేప్పుడు వేరు వేరు రంగాల నుంచి నియమించడం జరుగుతుంది. 12-45 p.m.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-డివిజన్ ప్రెస్ చేస్తున్నాము.

The House divided thus:—

| | | |
|---|---|---|
| Ayes | .. | 26 |
| Noes | .. | 87 |
| Neutrals | .. | Nil. |

The Amendment was declared lost.

Chairman:-The question is:

"For sub-clause (3) (d) of Clause 4, substitute the following:-

"Four Vice-Chancellors/Deans of the Faculties by rotation from among the different Universities as suggested by the Academic Councils of the respective Universities."

(Pause)

The Amendment was negatived.

Chairman:--The Question is:

"that in sub-clause (3) of Clause 4 insert the words "Or agriculture" between the words "Or Medical" and "Education".

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఎగ్రికల్చర్ ను సంబంధించిన వాటిని ఒకటైనా పెట్టమనండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు:--- ఎగ్రికల్చర్ ను ఎగ్రికల్చరల్ యూనివర్శిటీ ప్రత్యేకంగా ఉంది. అందులో అవసరం లేదు.

The amendment was negatived.

Chairman:—The question is :

"that Add the following as sub-clause (3) (h) of Clause 4:

"Four teacher representatives out of whom two from the Universities, one from the Government and Private Degree Colleges and one from the Junior Colleges to be elected by the Members of the Academic Councils of all the Universities in the State."

(Pause)

The amendment was negatived.

Chairman:—The question is :

"that Clause 4, do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 4 was added to the Bill.

CLAUSES 5 to 10

Chairman:—The question is :

"that Clauses 5 to 10 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 5 to 10 were added to the Bill.

CLAUSE 11

Chairman:—There are six amendments to Clause 11.

Sri N. Raghava Reddy :— Sir, I beg to move the following amendments :

"In sub-clause (1) (b) of clause 11 for the words "to Universities and" substitute "Government and"

"In sub-clause (1) (c) of Clause 11, insert the words "but including the courses offered by the Universities" after "Colleges" and subject to general guidelines."

"Delete (1) (i)"

"In sub-clause (1) (n) of clause 11 for the words " General guidelines issued by the Government from time to time" substitute "U. G. C. stipulations."

"Delete sub-clause (1) (o) of clause 11."

"In sub-clause (2) of Clause 11, delete the words "University or."

Chairman:—Amendments moved.

Chairman:—The question is :

"that in sub-clause (1) (c) of clause 11 insert the words "But including the courses offered by the Universities" after "Colleges" and subject to general guidelines."

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఈ కోర్సులు యూనివర్శిటీలను నిర్ణయించుకోనివ్వండి. కమీషనరేట్ కు ఉన్న స్టాఫ్ తక్కువ – రూ. 2 లక్షల గ్రాంటులో వారు ఏమి చేస్తారు? కోర్సు ఓపెన్ చేయడానికి మీ దగ్గరకు రావాలంటే యూనివర్శిటీ హక్కులు హరించడం అవుతుంది. డెమోక్రసి అంతం చేయడం అవుతుంది మొత్తం మా చేతిలోనే ఉండాలనే మమకారంతో ఇలా చేస్తున్నారు.

The Amendment was negatived.

Chairman:—The question is :

"that – Delete (1) (i)."

(Pause)

The Amendment was negatived.

Chairman:—The Question is :

"that in Sub-clause (1) (n) of Clause 11 for the words "General Guidelines issued by the Government from time to time" substitute "U. G. C. stipulations."

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—శాసన సభ యూనివర్శిటీలకు గ్రాంట్సు ఇస్తుంది- కమీషనరేట్ ఇవ్వడం ఏమిటి? వీరు గ్రాంట్సు రిలీజ్ చేయడంలో అర్థం ఏమి ఉంది? వారు సెంటర్ నుంచి ఇతర దేశాల నుంచి కూడా పొందే అవకాశం ఉంది – కమీషనరేట్ ద్వారా అవన్నీ పోగొట్టే అవకాశం ఉంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- హయ్యర్ ఎడ్యుకేషన్ బడ్జెట్ అంతా ఇకముందు కమీషనరేట్ కు వస్తుంది. యు. జి. సి. అనుసరిస్తున్న పద్ధతే ఇక్కడ అనుసరిస్తున్నాము.

The Amendment was negatived.

Chairman:—The question is :

"that Delete sub-clause (1)(a) of Clause 11."

(Pause)

The Amendment was negatived.

Sri Mohd. Mukarramuddin:—They cannot impose any restriction on the creation of new posts, financial management and starting of new higher educational institutions. That cannot be done in view of the provisions of Art. 30 (1). That is violative of the Fundamental Rights. Therefore, I request that it should be very specifically excluded.

Dr. Mohd. Vizaarat Rasool Khan:—Let them spell out whether the Telugu Desam Government is curbing the minority rights or they are in favour of minorities. This is violating the minority rights.

12-55 p.m. Chairman:—The Question is:

"that In Sub-clause (1) (b) of clause 11 for the words" To Universities and" substitute "Government and"

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- ఇక్కడ సమస్య యేమిటంటే యు.జి.సి.కి గైడ్ లైన్స్ గవర్నమెంటు యిస్తుందని అంటున్నారు. దీనిని ఉంచుతారా? యు.జి.సి. స్కేల్స్ యిదివరకు అమలుజరుపుతున్నవి అని అయినా ఉంచుతారా? తీసివేస్తారా? చెప్పండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఇప్పుడుండే స్కేల్స్ యెవరూ తీయరు తర్వాత వచ్చేవి వారే నిర్ణయించుకుంటారు.

The Amendment was negatived.

Sri Mohd. Mukarramuddin:—Sir, in sub-clause (2) of Clause 11, it is said that "Notwithstanding anything contained in any law relating to Universities in the State, the Board of Intermediate Education Act, 1971 and the Andhra Pradesh Education Act, 1982, every University or College including a Private College in the State shall obtain the prior approval of the Commissionerate.."

With regard to this, I submit that so far as minority institutions are concerned, they have a fundamental right under Article 31 of the Constitution of India. This clause so far as it relates to minority institutions will be violative of Article 31 of the Constitution.

Chairman:—The Question is:

That "In Sub-clause (2) of Clause 11, delete the words "University or".

(pause)

The Amendment was negatived.

Sri Mohd. Mukarramuddin:—Sri, the minority institutions have a fundamental rights under Article 31 of the Constitution to establish and administer any institution of their choice. Now, this very section, says that the minority institutions should take permission from the Commissionerate with regard to the creation of any new posts, financial management and starting of new higher educational institutions etc.,–and this again made subject to the permission of the general guide lines issued by the Government. This would be violative of the Article 31 of the Constitution of India.

Therefore, I would request this August House to see that this would not apply to those who are governed by Article 31. They should be specifically excluded, i.e., those institutions which are governed by article 31 of the Constitution.

Dr. Mohd. Vizarat Rasool Khan:—Sir, Keeping in view the Article 31 of the Constitution of India, the Act was made and it is very clear about the minority educational institutions. Even in Karnataka and Tamilnadu, it is very clear that there is no need for taking permission of the Government but in Andhra Pradesh, under Education Act, 1982, it is said that prior permission is needed. So, I suggest that this should be amended in the interest of the minority institutions. The Telugu Desam Government was talking about betterment of minorities. So, atleast it should do this favour. We are not asking them to do this favour but justice should be done to minorities, because the Constitution has given us that right.

Sri G. Muddu Krishnama Naidu:—Sir, even now for starting minority educational institutions, they have to obtain permission of the Government. Now that power is given to the Commissionerate. According to the Act, whatever be the rights which the minority institutions have, according to the needs, permission will be given.

Chairman:—The amendments were already negatived. It is over.

(అంతరాయము)

12-55 p. m. శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— ఇప్పుడు ప్రయివేటు కళాశాలల్లో ఉన్న లెక్చరర్లను ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం కమిషనరేట్‌కు యివ్వడం ఏమిటి?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, తమరు ఒక గౌరవ సభ్యుడు రెయిజ్ చేసినప్పుడు, రాఘవరెడ్డిగారికి క్లారిఫికేషన్‌కు అవకాశం కల్పిస్తున్నారు. కాని ముస్లిమ్ వారు కాని, కాంగ్రెసు వారు లేచి అటువంటి ఇబ్బందులు రెయిజ్ చేస్తే క్లారిఫికేషన్‌కు అవకాశం యివ్వకపోతే ఎట్లా? కేవలం ఒకరిమీద ప్రేమ చూపిస్తున్నారు. మిగతా వారి మీద లేదు.

(ఇంటరప్షన్స్)

చైర్మన్ :— బాగారెడ్డి గారు — యిప్పుడు మజ్లిస్ సభ్యులు ముకరముద్దీన్ గారు, విజారత్ రసూల్ ఖాన్ గారు అడిగినదానికి మంత్రిగారు ఆన్సర్ చేయడం జరిగింది, వారు రెయిజ్ చేసిన పాయింట్‌కు జవాబు చెప్పినారు. ఇంతకుముందు గవర్నమెంటు పర్మిషన్ ఏదైతే తీసుకుంటున్నదో, అది కమిషనరేట్‌కు అప్పగించినామని వారు చెప్పడం జరిగింది.

శ్రీ ఎం. బాగారెడ్డి :— తమరు తీసుకున్న నిర్ణయం అందరికీ సమానంగా ఉండాలి. ఇక్కడ మా పార్టీ వారు కాని నేను కాని టైము వృథా చేయదలచు లేదు. మాకు క్లారిఫికేషన్‌కు అవకాశం యివ్వకపోతే యెట్లా?.....

శ్రీ మహమ్మద్ జానీ :— మేము క్లారిఫికేషన్ అడిగితే ఎలా చేయకపోతే ఏమిటి?

చైర్మన్ :— దానిని మినిష్టరుగారు క్లియర్ చేసినారు.

శ్రీ మహమ్మద్ జానీ :— అడిగేది ఒకటి అయితే వారు చెప్పేది యింకొకటి అని అనుమానం వచ్చింది. దానిని క్లియర్ చేయాలి. మైనారిటీ ఇనిస్టిట్యూట్స్‌లో రాజ్యాంగంలోని 31 వ అధికరణం క్రింద ఆ యినిస్టిట్యూట్స్‌లో పని చేసే పోస్టులు క్రియేట్ చేసే అధికారం కలిగి ఉంది. ఇది రాజ్యాంగం ప్రసాదించింది. గవర్నమెంటు వారు పోస్టులు కావాలని పర్మిషన్ అడిగి తీసుకొని చేయడం యిది రాజ్యాంగ ఉల్లంఘనం. దీనిని తొలగించాలని కోరుతున్నాను.

(యింటరప్షన్)

శ్రీ వి. రంగారావు: ఇది రాజ్యాంగ ఉల్లంఘనం ఏట్లా అవుతుంది.....

చైర్మన్ : — శ్రీ రంగారావు గారు కూర్చోండి....

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :— కూర్చోండి. వడ్డి రంగారావుగారూ, మీరు ఏ పార్టీలో ఉండేది మాకు బాగా తెలుసు.

(Interruption)

شری محمد امان اللہ خان :- آج ایوان میں جب مائنارٹیز کے تعلق سے خاص کر مسلمانوں کے مسائل آتے ہیں تو اس پر غور کرنے کی کوئی ضرورت محسوس نہیں کرتے - ہمیں آرٹیکل ۳۰ ( الف ) کے تحت ہمیں اجازت دی ہے کہ ہم اپنے خانگی مدارس چلا سکتے ہیں - جب دستور اجازت دیتا ہے تو تلگو دیشم حکومت ترمیم لا کر مائناریٹیز کو جو دستوری حق حاصل ہے اسکو ختم کردینا چاہتی ہے - جو سراسر دستور کے خلاف ہے - ہمارے چیف منسٹر صاحب جب اسمبلی نہیں چلتی اس وقت جمہوریت کی بات کرتے ہیں اور جب اسمبلی چلتی ہے تو نئے نئے غیردستوری بل لاتے ہیں - آپ بتائیے کمشنریٹ کی کیا ضرورت ہے جبکہ ڈائرکٹر آف ھائر ایجوکیشن ، ڈائرکٹر آف ٹکنیکل ایجوکیشن اور سکریٹریز ہیں - اس کے باوجود آندھرا پردیش کی سرکار کو کیا ضرورت ہے کہ ایک نئے آفیسر کو لائے - کیوں کہ آپ میجارٹی میں ہیں اس لئے یہ بل منظور کرلے سکے ہیں ؟ ٹھیک ہے آپ کو عوام کے سامنے جواب دینا ہوگا - لیکن اس تعلق سے مسلمان تو احتجاج کرینگے - اس میں سے مائناریٹیز کو نکال دینا چاہئے نہیں تو ہم اسمبلی نہیں چلنے دینگے - اسمبلی میں ہم چار ایم - ایل - ایز ہوئے تو کیا ہوا ہم ضرور احتجاج کرینگے -

Dr. Mohd. Vizarat Rasool Khan :—Sir, according to Art. 30 (1), all minorities, whether based on religion or language, shall have the right to establish and administer educational intitutions of their choice.

Chairman :—The law will take its own course.

Dr. Mohd. Vizarat Rasool Khan :—The Constitution is there. The Government is going against the Constitution.

Sri Mohd. Mukarramuddin :—According to Sec. 20 of the Education Act, for starting any educational institutions, permission has to be obtained. This is something new.

Dr. Mohd. Vizarat Rasool Rhan :—I cannot follow as to why the Telugu Desam Government is taking this type of attitude as far as the minorities are concerned. What do they want? Do they want our people to be 'pandabbawalas' and 'rickshaw pullers'? I have seen the photograph of Chief Mi ister with a Muslim rickshaw puller.

Chairman :—The question relating to the legislative competence of the Assembly, which may often involve much difficulty and complexity, should not be summarily settled by the Chair on a point of order. In fact, the Federal Court has been established for the very purpose of dealing with these questions and the Chair really has not the facilities or the time and the material on which to come to a

satisfactory conclusion on a point of this character so as to be able to hold finally whether the Assembly should or should not consider a particular legislative proposal. I, therefore, hold that this is not a question which should be settled by a ruling of the Chair on a point of order.

Sri Mohd. Mukarramuddin :—You have read some authority. I am very sorry to say that this provision is unconstitutional because of the fact that Art. 30 (1) provides certain special rights to the minorities and certain other classes of persons. The minorities should be excluded from the purview of this Bill. This is what I am demanding the Government. Let the Minister reply. It is not for the Chair to decide.

చైర్మన్ :— కోర్టుకు వెళ్ళడానికి అవకాశం ఉంది.

Dr. Mohd. Vizarat Rasool Khan :—Why should we go to the court? Why should you decide?

Sri Mohd. Mukarramuddin :—Let the Minister reply.

1-05 p.m. శ్రీ వడ్డి రంగారావు:— ఇంతదాక గౌరవ సభ్యులు అమానుల్లాఖాన్ XXX నన్ను అన్నారు. ఆ మాట అనడానికి ఆయన ఎవరు? ఆ మాట ఎందుకు అన్నారు.

శ్రీ అమానుల్లాఖాన్:— మీరు యువజనలో జనతా పార్టీలో ఉన్నారు XXX

శ్రీ వడ్డి రంగారావు:— ఆ మాటను రికార్డ్సునుంచి తొలగించాలి అధ్యక్షా, ఆయనెవరు నన్ను ఆ మాట అనడానికి....

చైర్మన్:— అమానుల్లాఖాన్ గారు రంగారావుగారిని ఉద్దేశించి అన్న మాటలు ఎక్స్‌పంజ్ చేయడం జరిగింది.

శ్రీ నాయని నర్సింహారెడ్డి:— అది ఏమీ అన్‌పార్లమెంటరీ కాదు. XXX అన్‌పార్లమెంటరీయా? ఎందుకు రికార్డ్సు నుంచి తొలగించాలి?

10-00 a. చైర్మన్ :— అమానుల్లాఖాన్ గారు రంగారావుగారిని XXX సంబోధించడం జరిగింది.

శ్రీ యం. బాగారెడ్డి:— అధ్యక్షా, తమరు అనుమతించారు. ఎమెండుమెంటు మూవ్ చేసినారా? — పాయింటు ఆఫ్ ఆర్డరు రైజ్ చేసినారా?—అది ఇంపార్టెంటు కాదు. ఇందులో టెక్నికాలిటీస్‌లోకి పోవలసిన అవసరం లేదు. అది లా యొక్క స్క్రూటినీ. నిలుస్తుందా? లేదా అనేది అక్కడ తేలుతుంది. కానిస్టిట్యూషను రూల్సుకు ఫేవరుగా ఉందా? లీగల్ ప్రొవిజన్సు ఏమైనా

XXX Expunged as Ordered by the Chair.

యిబ్బందులు కలిగిస్తుందా లేదా చూడవలసిన విషయం. మంత్రిగారిని కోరేది ఏమిటంటే ప్రభుత్వము ఎమెండుమెంటు సభ్యులు తెచ్చి ఏమైనా విషయం అడగవచ్చు. మీరు అట్లాగ చేయవద్దని, చెబితే తెలిసి కూడా మేము చేస్తాము, కావాలంటె కోర్టుకు వెళ్లవచ్చు, కోర్టు కొట్టివేస్తుందని అని చెబితే ఎట్లాగు? ఈ ప్రొవిజను మీరు కన్సిడరు చేయాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:— కోర్టుకు పోవచ్చునని నేను అనలేదు.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి:— అధ్యక్షుల వారు అన్నారు....

చైర్మను:— నేను చెప్పినది కోర్టుకు వెళ్ళవచ్చునని కాదు. నేను దాని వేలిడిటీ గురించి చెప్పాను.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి:— కోర్టు గురించి చెప్పారు. కోర్టు సంగతి అన్నారు.

Sri Mohd. Mukarramuddin:— What for we are here? We have to act in accordance with the Constitution. We have been elected by the people. Since I know law, I can say.

చైర్మన్:— దాని గురించి చర్చించడానికి కాంపిటెన్సీ గురించి చెప్పాను.

శ్రీ కె. బాపిరాజు:— అవసరం అనుకుంటే తమరు కోర్టుకు వెళ్లవచ్చును అనే మాట అన్నారు.

చైర్మను:— కాంపిటెన్సీ గురించి చెప్పాను. సభ్యులు రసూల్ ఖాన్ గారు రాజ్యాంగ విరుద్ధమని అంటే— దీని గురించి చర్చించాలి అంటే కాంపిటెన్సీ గురించి....

శ్రీ ముద్దుకృష్ణమనాయుడు :— రాజ్యాంగ విరుద్ధమేమీ లేదు. ఇపుడు 1-15 p.m.
కూడా 1982 యాక్టు ప్రకారం ఎవరయినాసరే, మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ట్ చేసుకోవాలంటే ప్రభుత్వ పర్మిషన్ తీసుకోవలసిన అవసరం వుంది. అప్పుడున్న ప్రభుత్వ అధికారాన్నే ఇపుడు పెట్టాము. కొత్త ఏమీ లేదు. మనము మైనారిటీ ఇన్‌స్టిట్యూట్స్‌కు గ్రాంట్ ఇన్ ఎయిడ్ యిచ్చేటప్పుడు, ఇచ్చేటటువంటి ఎయిడ్ ఎక్కడెక్కడ ఎట్లా ఖర్చు చేయాలో చెప్పే అధికారం ప్రభుత్వానికి వుంటుంది. ఎయిడెడ్ పోస్టులయితే, అవి కొత్తగా క్రియేట్ చేయబడి వుంటే వాటికి ప్రభుత్వము శాంక్షన్ చేయాలి ఇపుడు యాక్టు ప్రకారం ప్రభుత్వానికి ఏ అధికారముందో దాన్ని కంపేర్ చేస్తూ చేశాము ఇక్కడ, మైనారిటీలకు ఎన్నో పనులు చేయాలని ముఖ్యమంత్రిగారు అనుకున్నారు. కనుక పొరపాటు పడవలసిన అవసరం లేదు. ఈ రోజున్న యాక్టు ప్రకారం మైనారిటీస్ ఎవరయినా అవసరమనుకున్నప్పుడు ప్రభుత్వ పర్మిషన్ తీసుకొని ఇన్‌స్టిట్యూట్స్ రన్ చేసుకొనే అధికారముంది. ఆ అధికారాన్నే ఇపుడు పెట్టాము. కొత్తగా ఏమీ పెట్టలేదు.

Dr. Mohd. Vizarat Rasool Khan : Let them not repeat the mistake again.

Sri Mohd. Mukarramuddin : The provision is being enlarged. Section 20 of the Education Act says that it should be with the permission. Now this is enlarged and financial management and creation of new posts is also included. This is more than the Education Act.

శ్రీ నాయని నరసింహారెడ్డి:—మెజారిటీ సభ్యులు చాలా చేయాలని ముఖ్యమంత్రిగారు అన్నారని మంత్రిగారు అంటున్నారు. ఇప్పుడు గౌరవ సభ్యులు కర్నాటక, తమిళనాడు ప్రభుత్వాలు కోట్ చేశారు. అవి నాన్ కాంగ్రెసు ప్రభుత్వాలు. మీది కూడా నాన్ కాంగ్రెసు ప్రభుత్వమే. అక్కడ అవలంభించిన పద్ధతిని మీరు కూడా అవలంభించవచ్చు కదా? ఎందుకు అవలంభించ లేదు.

Sri Mohd. Mukarramuddin:-- Don't read from the precedents. You have to decide after hearing us.

Chairman:- It is the accepted practice in Lok Sabha that the Speaker does not give any ruling on a point of order raised whether a Bill is constitutionally within the legislative competence of the House or not. The House also does not take a decision on the specific question of *vires* of a Bill. It is open to the Members to express their views in the matter and to address arguments for and against the *vires* for the consideration of the House. The Member take this aspect into account in voting on the motion for leave to introduce the Bill or on the subsequent motions.

శ్రీ నాయని నరసింహారెడ్డి:—అది తెలుసు. నాన్ కాంగ్రెసు ప్రభుత్వాలు అవలంభించిన పద్ధతిని అవలంభించనందువల్ల..

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :—మన దగ్గరున్న యాక్టు ప్రకారం మనము చేశాము. అది మేము పరిశీలిస్తాము.

శ్రీ మొహమ్మద్ జానీ:— రాజ్యాంగములో వున్న చట్టాలను....

(ఇంటరప్షన్స్)

శ్రీ మొహమ్మద్ అమనుల్లా ఖాన్:—నాన్ కాంగ్రెసు ప్రభుత్వాలయిన తమిళనాడు, మెడికల్ కాలేజీలను నడుపుకొనుటకు ముస్లిమ్‌లకు పర్మిషన్ ఇచ్చారు....

(ఇంటరప్షన్స్)

Sri G. Muddu Krishnma Naidu:—We will examin it.

Dr. Mohd. Vizarat Rasool Khan:—The Karnataka Government has opened Medical Colleges also If this Bill is passed I will not hesitate to say that the Telugu Desam Government is anti-Muslim.

Sri Mohd. Mukarramuddin:— Against this attitude of the Government, we are staging a walk out

(Sri Mohd. Mukarramuddin and other Hon. Members of M.I.M. Party staged a walk out).

Chairman:—Now the question is:

" That clause 11 do stand part of the Bill."

(pause)

The motion was adopted and clause II was added to the Bill.

CLAUSE 12

Sri N. Raghava Reddy:—Sir, I beg to move:

"That in sub-clause (1) of clause 12 delete the words 'University and".

Chairman:—Amendment moved.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, యిప్పుడు ప్రభుత్వానికి యెన్నో విధాల డెమాక్రటిక్‌గా చెప్పినా కూడా యే మాత్రం చెవిని పట్టించుకోకుండా దీనిని వ్యతిరేకించినారు. కాబట్టి దీనికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డిగారు సభ నుంచి వాకౌట్ చేయడం జరిగింది).

Chairman:—Now the question is:

"That in sub-clause (1) of clause 12 delete the words 'University and."

(pause)

The amendment was lost.

(pause)

Chairman:—Now the question is:

"That clause 12 do stand part of the Bill."

(pause)

The motion was adopted and clause 12 was added to the Bill.

CLAUSE 13

Sri N. Raghava Reddy:—Sir, I beg to move:

"That for clause 13 substitute the following:

'The Commissionarate shall explain such assistance for improving the teaching standards and financial posit on and tender such advice for improving and toning up of the examination system to the Universit es as felt needed by the Commissionarate."

Chairman: Amendment moved. Now the question is :

"That for clause 13 subs itute the following:

The Commissionarate shall explain such assistance for improving the teaching standards and financial position and tender such advice for improving and toning up of the examination system to the Universities as felt needed by the Commissionarate."

(pause)

The amendment was negatived.

Chairman: Now the question is:

'That clause 13 do stand part of the Bill"

(pause)

The motion was adopted and clause 13 was added to the Bill.

CLAUSES 14 AND 15

Chairman:—Now the question is :

"That clauses 14 and 15 do stand part of the Bill."

(pause)

The motion was adopted and clauses 14 and 15 were added to the Bill.

CLAUSE 16

Sri N. Raghava Reddy :—Sir, I beg to move :

For clause 16 substitute the following:

"In the discharge of the office functions under this Act, the Commisionarate shall formulate such policias as it deems necessary, keeping the interests and needs of higher education in the State. However, the Government can tender such advice as it deems fit, which shall also be taken into consideration by the Commissionarate,

while formulating its policies in the field of higher education. The Government shall extends such help as sought for by the Commissionarate for implementing policies so formulated in the field of higher education."

Chairman :—Amendment moved.

Now the question is :

"For clause 16 substitute the following:

'In the discharge of the office functions under this Act, the Commissionarate shall formulate such policies as it deems necessary, keeping the interests and needs of higher education in the State. However, the Government can tender such advice as it deems fit, which shall also be taken into consideration by the Commissionarate, while formulating its policies in the field of higher education. The Government shall extend such help as sought for by the Commissionarate for implementing policies so formulated in the field of higher education."

(pause)

The amendment was negatived.

Chairman:—Now the question is :

"That clause 16 do stand part of the Bill."

(pause)

The motion was adopted and clause 16 was added to the Bill.

Clauses 17 to 19, 1, Encating Formula and Long Title

Chairman:—There are no amendments to clauses 17 to 19, clause 1 Enacting Formula and Long Title.

Now the question is :

"That clauses 17 to 19, clause 1, Encating Formula and Long Title do stand part of the Bill."

(pause)

The motion was adopted and clauses 17 to 19, clause 1' Enacting Formula and Long Title were added to the Bill.

Sri G. Muddu Krishnama Naidu :—Sir, I beg to move:

"That the Andhra Pradesh Commissionarate of Higher Education Bill, 1986 be passed."

Chairman :—Motion moved.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— చాలా సుదీర్ఘంగా చర్చించాము. సవరణలను కూడా చాలా బాగా చర్చించినప్పటికి కూడా, సవరణల విషయంలో కూడా ఒక సవరణపైన కూడా అంగీకారం కుదరకపోవడం విచారకరము. అత్యాచారం. నేను మనవి చేసినటుగా ఈ నూతన విద్యా విధానానికి సంబంధించిన ఈ బిల్లు, యావత్ శాసనసభ ఏక కంఠముతో ఆమోదించవలసిన విషయం. అటువంటి విషయాన్ని ఎందుకో మన విద్యా శాఖవారి పొరపాటో లేక ప్రభుత్వ తొందరపాటో - ఈ విద్యా విధానాన్ని ఈ పద్ధతిలో నడపడానికి సిద్ధం కావడంవల్లనో ప్రతిపక్షాలు ఆమోదించకపోవడం, దాన్ని సపోర్టు చేయకపోవడం చాలా విచారకరమైన పరిస్థితికి తీసుకొని రాబడింది. దీనికి బాధ్యత ప్రభుత్వానిదే. లేకపోతే దీనియొక్క ఉద్దేశముతో ఏ గౌరవ సభ్యుడు కూడా వ్యతిరేకించకూడదు. కమీషనరేట్ అని ఒక దాన్ని తీసుకొని వచ్చి, ఇది సర్వరోగ నివారిణియని చెప్పి, విద్యార్థులను పాదమంటే అది పొందలేక వ్యతిరేకిస్తున్నందుకు నేను విచారిస్తున్నాను. ఈ బిల్లు ఉన్నత విద్యకు సంబంధించింది కాబట్టి, మైనారిటీ సమస్య చర్చలో వచ్చింది కాబట్టి, దక్కన్ మెడికల్ కాలేజీ విద్యార్థులనందరిని మరల ఏదో అబ్‌సార్బు చేయడానికి అవకాశము కల్పించినట్లుగా క్రిష్టియన్ మెడికల్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులను కూడా అబ్‌సార్బ్ చేయండి. వారు ఏ పొరపాటుగాని దుర్మార్గం పని గాని చేయలేదు. వాళ్ళు అమాయకులు. వాళ్ళనందరిని ప్రభుత్వము ఉదార దృక్పథముతో, మొత్తం రాజ్యాంగ బద్ధమైన, సిద్ధాంత బద్ధమైన తేడాలు ఎలా వున్నప్పటికీ, ఎక్కడ 1–25 p.m. వాదించినప్పటికీ, ఏ వేదిక మీద చర్చించినప్పటికీ వాస్తవం మాత్రం మిగిలిపోతుంది. వాళ్ళు మొత్తం 70—75 మంది వున్నారు. ఆ విద్యార్థినీ విద్యార్థుల యొక్క దయనీయ పరిస్థితి ఇప్పుడు ఏమిటని చెప్పడానికి వీలు లేదు. వారి ప్రస్తుత పరిస్థితిని సానుభూతితో బాధ్యతతో ఆలోచన చేసి వాళ్ళనందరినీ అబ్‌సార్బ్ చేయాలని విద్యా శాఖా మంత్రిగారిని ప్రత్యేకంగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఈ బిల్లు ప్రవేశపెట్టిన తీరు అన్‌డెమోక్రటిక్‌గానే ఉంది. ఈ పాలకవర్గానికి ఒక జబ్బు ఉంది. ప్రజాస్వామ్యాన్ని స్ట్రెంగ్‌దెన్ చేయాలి అని కాకుండా ఆదరాబదరాగా తొందరగా పాస్ చేయాలనే తొందర పడుతున్నది. డెమొక్రసీని స్ట్రెంగ్‌దెన్ చేసేటుగా కాకుండా నిన్న ప్రవేశపెట్టి ఈరోజు పాస్ కావాలని చెప్పి మేము కామా ఫుల్‌స్టాపు కూడా మార్చడానికి సిద్ధముగా లేను అని ఎడ్యుకేషన్ మినిష్టరుగారు తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళు అన్నట్లు ఉన్నారు. మా మాటలకు మీరు నవ్వుకుంటున్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే నవ్వింది. అది నవ్వినప్పుడు చూశాము. తరువాత అది పోయినప్పుడూ చూశాము. ఈ దేశం మనందరినీ గమనిస్తూ ఉంది. మీరు శాసన సభకు పూర్తిగా వివరించి దాని ద్వారా ప్రజలకు వివరించడానికి మీకు ధైర్యం లేదు అని చెప్పవలసి వస్తుంది. తగిన సమయం ఇచ్చి బాగా చర్చించి చేయడానికి ఎందుకు మీకు ఇబ్బంది వచ్చిందో తెలియదు. దీనివల్ల మీరు చెడు సాంప్రదాయాన్ని సృష్టించినవారవుతారు. ఈ బిల్లును మీరు ప్రవేశపెట్టినప్పటి

నుంచి ముగించేదాకా చేసిన పద్ధతిని మేము నిరసిస్తున్నాము. దక్కన్ మెడికల్ కాలేజీ విద్యార్థులకు చేసినట్లే క్రిస్టియన్ కాలేజి విద్యార్థుల విషయం కూడా పరిశీలించమని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఈ ఎడ్యుకేషన్ మంత్రిగారు ఈ బిల్లుకి నాంది వైస్-ఛాన్సలర్ కాన్ఫరెన్సు అని చెప్పి అక్కడ నుంచే ఈ బిల్లుని తీసుకు వచ్చారు. ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదు. అందుకొరకే యూనివర్సిటీకి ఉండేటటువంటి అటానమిని తీసివేయడానికి హైకోర్టు ఎలక్షన్స్ పెట్టాలని సెనేట్ కి సిండికేట్ కి ఎలక్షన్స్ జరపాలని ఏక్టు పాస్ చేసింది. వాటిని కాదని చెప్పి ఎక్కడైతే కొద్దో గొప్పో ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్య పద్ధతి నడుస్తున్నదో దానిని కూడా నిర్వీర్యము చేయడానికి ఎకడమిక్ కౌన్సిలుని నిర్వీర్యం చేయడానికి ఈ బిల్లు తీసుకువస్తున్నారు. యూనివర్సిటీకి ఉండే ప్రత్యేకమైన ప్రతిపత్తిని వీరికబంధ హస్తాలలోనికి తీసుకురావడానికి ఈ బిల్లు ఉపయోగపడుతుంది కాబట్టి దీనిని మేము నిరసిస్తున్నాము. వ్యతిరేస్తున్నాము.

శ్రీ నాయని నరసింహారెడ్డి:—ఈ బిల్లు గురించి మేము చాల ఆశించాము. మంత్రిగారు ఆ సంస్థలో అనుభవం ఉన్నటువంటి వ్యక్తి. ఆయన మంత్రి అయినాడు. ఏదో ఉన్నతమైన విలువలను కాపాడే పద్ధతి తీసుకువస్తాడు అని ఆశించాము. ఆశాభంగం అయింది. ఈ బిల్లు ద్వారా మీరు కొత్త పెత్తందారీ పద్ధతిని అవలంభిస్తున్నారు. విద్యా సంస్థల ఆధిపత్యాన్ని చేతిలో పెట్టుకోవాలనుకుంటున్నారు ఈ బిల్లు ద్వారా అన్ని అధికారాలు చేపట్టాలనుకుంటున్నారు. ప్రయివేటు కాలేజీల మీద కూడా మీరు పెత్తనం చెలాయించాలనుకుంటున్నారు అది తప్పుడు పద్ధతి. డెమోక్రాటిక్‌గా ఎలక్టు అయి డిమొక్రసి నుంచి వచ్చే మీరు డెమోక్రసీని నాశనం చేయబూనడం చాలా అన్యాయం. వినాశకాలే విపరీత బుద్ధి: అన్నట్లు ఉన్నది. మైనారిటీస్ గురించి మీరు చాలా చెబుతున్నారు. కాని ముస్లిమ్ మెడికల్ కాలేజి గురించి అనవసరంగా వారికి విద్యార్థులకు ఇబ్బంది కలిగించారు. కోర్టుకి పంపించారు. సరే విద్యార్థులకు అవకాశం ఇచ్చారనుకోండి. అదే విధంగా మరి క్రిస్టియన్ మైనారిటీ కాలేజికి కూడా న్యాయం చేయండి. మైనారిటీస్‌ని మీ వెంట పెట్టుకోండి, మైనారిటీస్‌ని దూరము చేసుకోండి. ఈ తప్పుడు పద్ధతులను వదులుకోండి అని కోరుతున్నాము. మైనారిటీస్ విద్యార్థులను కాపాడాలని కోరుతున్నాము. మీకు మెజారిటీ ఉందని తక్కువ మంది అపోజిషన్‌లో ఉన్నారని హేళన చేస్తున్నారు, పాండవులు కూడా ఉన్నది ఐదుగురే. కౌరవులు వంద మంది. అయితే ఏమయిందో చూడండి, అట్లా అపోజిషన్‌ని తక్కువ అంచనా వేయవద్దు. మీ మెజారిటీ ఐదు సంవత్సరాలకే. తరువాత మిమ్మల్ని ప్రజలు నిరసిస్తారు. మా పార్టీ తరఫున మేము ఈ బిల్లును అపోజ్ చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

1-30 p.m. Dr. Mohd. Vizaraj Rasool Khan : Sir, with deep sorry, I request the Hon'ble Speaker to think twice that this type of Bill, whatever is introduced, is contradictory to Constitution. Since the coming of this Telugu Desam Government in 1983, a lot of problems the minorities are facing. The Telugu Desam Government is dead against the minorities. We cannot establish our Educational Institutions. We cannot do justice. When we are giving the best type of education, the Telugu Desam Government is cancelling the permission to the Colleges. We regret and not hesitate to say that the Telugu Desam Government is communal and anti Muslim. Sorry.

శ్రీ మహమ్మద్ జానీ: ఎన్నో సార్లు ఈ శాసన సభలో పెట్టిన బిల్లుల మంచి చెడులను చర్చించి అనేక బిల్లులను సపోర్టు చేయడం జరిగింది. అనేక సందర్భాలలో వారు బిల్లులు ప్రవేశ పెట్టినప్పుడు వారి ఉద్దేశాన్ని మేము సపోర్టు చేయడం జరిగింది. కాని ఈ బిల్లు లోపభూయిష్టమైనదిగా ఉంది. కాన్‌స్టిట్యూషన్‌కు వ్యతిరేకంగా ఉంది. కాన్‌స్టిట్యూషన్‌ని పై చెక్ చేస్తున్నది; మరొకసారి ఆలోచించండి అని చెబితే ఆలోచించే పరిస్థితిలో మంత్రిగారు లేకపోవడం చాల శోచనీయం. దక్కన్ మెడికల్ కాలేజీ విద్యార్థులకు ఇచ్చినట్లు క్రిష్టియన్ మెడికల్ కాలేజీ విద్యార్థులకు కూడా న్యాయం చేయాలని కోరుతున్నాను. ఈ బిల్లుని సమగ్రంగా మనమంతా చర్చించి పాస్ చేస్తే పాలసీగా ఉంటుంది, మంచిగా ఉంటుంది, ప్రజాస్వామ్యానికి మేము భాగస్వాములము అవుతాము అని భావించేవాము. ఇంకొకసారి మీరు ఎన్నో ఆలోచన చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. మా పార్టీ తరపున మేము ఈ బిల్లుని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. ఈ విధంగా పొందుపరుస్తున్నామని చెప్పి ఒక సమగ్రమైన బిల్లు ప్రవేశ పెడితే దానిని అలవరచి, దానిని అమలు చేయడానికి సిద్ధపడేవాడిని. కాని అది చేయడం లేదు. అది మీ మనస్సులో ఉంది. మనస్సులో ఉన్నట్లు ఆబ్జెక్ట్స్‌లో చెప్పారు. ఈ బిల్లులో ఆవగింజ అంత కూడా నూతన విద్యా విధానానికి అవసరమైన టెక్నికల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏవైతే ఉండాలో, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏవైతే ఉండాలో వాటిని మీరు విశదీకరించి చెప్పడానికి మీకు ధైర్యం చాల లేదు. మీకు ఇంకా ఆలోచన ఉంది కాని ఇంకా మీరు నిర్దిష్టమైన రూపాన్ని తయారు చేయలేదు. మీకు మంచి అభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక చిన్న బిల్లు తీసుకొని వచ్చి కమిషనరేట్ వచ్చిన వెంటనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని అంటే నేను దానిని అంగీకరించడానికి వీలులేదు. కమిషనరేట్ వల్ల కొత్తగా సమస్యలు ఉత్పన్నం కావచ్చు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి మంచివాడు ఉంటే లేక విద్యామంత్రి మంచివాడు ఉంటే కొన్ని మంచి పనులు జరుగవచ్చు. వారికి విద్యపట్ల నూతన దృక్పథం లేకపోతే ప్రోగ్రెసివ్ ఐడియాలతో అభిప్రాయాలు లేకపోతే ఏమి జరుగుతుంది? ఇప్పుడు ఏమి జరిగింది? ఇప్పుడు విశ్వవిద్యాలయాలన్నింటికీ వైస్ ఛాన్సలరు

నామినేట్ చేయబడుతున్నారు. సిండికేట్సు నామినేట్ చేయబడుతున్నారు. అంటే ఏమిటి అధికారాలన్నీ కేంద్రీకరించబడ్డాయి. ఎగ్జిక్యూటీవ్ చేతులలోకి లాగబడ్డాయి. వాటికి అటానమీ లేదు. డైరక్టరేట్ గవర్నమెంటు క్రింద ఉంది. సెక్రటేరియట్ గవర్నమెంటుక్రింద ఉంది. అది సహజం. దానికి బదులు కమీషనరేట్ అని పెట్టారు. కమీషనరేట్ అధ్యక్షుడిని తప్ప మిగిలిన వారందరిని గవర్నమెంటు నామినేట్ చేస్తుంది. ఇదివరకు గవర్నమెంటు ఉద్యోగులుగా ఉన్నవారే సెక్రటరీస్‌గా ఉంటారు. కొంతమందిని నామినేట్ చేస్తారు అధ్యక్షుడు, ఉపాధ్యక్షునిగా. నామినేషనుద్వారా ప్రభుత్వమే ఒక యంత్రాంగాన్ని క్రియేట్ చేస్తున్నది. మీకు డైరక్టరేట్ లేదా, సెక్రటేరియట్ లేదా? వారు డైరక్టరేట్ పైన అడ్మినిస్ట్రేషన్ కంట్రోలు కలిగి ఉంటారు, ఎడ్మినిస్ట్రేషన్ కాదు, ఎకడమిక్ కంట్రోలు కూడా కలిగి ఉంటారు. ఫైనాన్షియల్ విషయంలో కంట్రోలు చేయవలసి ఉంటుంది. యూనివర్శిటీలను ఇన్‌స్పెక్టు చేసే అధికారాలు ఉన్నాయి. విద్యాసంస్థలన్నింటిపైన డైరక్టరేట్ ఉండగా ఇప్పుడు ఈ కమీషనరేట్ అజమాయిషీ క్రింద చేయడానికి ప్రభుత్వం తెచ్చింది. ప్రభుత్వానికి ఇప్పుడున్నటువంటి అధికారాలు చాలవని, అధికారాలు విడివిడిగా ఉన్నాయని, విడివిడిగా చెలామని చేయడానికి ఇబ్బందికరంగా ఉందని ఒక ప్రాగ్మాటిక్ ఎప్రొప్రోచ్‌తో మొత్తం విద్యా సంస్థలను–యూనివర్శిటీలతో సహా–కంట్రోల్ చేయడానికి డైరెక్టివ్స్ ఇవ్వడానికి ప్రభుత్వం ఒక కమీషనరేట్ పెట్టిందనేది స్పష్టంగా అర్థం అవుతుంది. మీరు ఏ చిత్తశుద్ధితో విద్యావిధానం గురించి మాట్లాడారో అది స్పందించడం లేదు. అది ఈ బిల్లుయొక్క సెక్షన్సులో కనిపించడం లేదు. మీరు కేవలం యూనివర్శిటీల అటానమీలను దిగమ్రింగడానికి, ఉన్న డైరక్టరేట్‌తో పాటు ఇంకొక కమీషనరేట్ పెట్టడానికి, ద్వంద్వ పరిపాలన పెట్టడానికి, మంత్రులయొక్క పవిత్రత శోక్యం అన్ని సందర్భాలలో కనిపించడానికి చేస్తున్నారు తప్ప విద్యావిధానంలో మార్పుకు చేస్తున్నట్లు కనిపించడం లేదు. నేను చాలా బాధతో చెబుతున్నాను. మీరు ఉద్దేశం చెప్పడం కాదు, మీరు సృష్టించిన ఆయుధంతో మీరు సాధించినది ఏమిటి? ఈ బలహీనతలు ఉండడంవల్ల ఇది డయార్కి కలిగిస్తున్నదని, విశ్వ విద్యాలయాలయొక్క నామమాత్రమైనటువంటి అటానమీని దిగమ్రింగుతుందని, ఆధునిక విద్యావిధానాన్ని ఆచరణలో పెట్టడానికి సరిపోయే యంత్రం కాదని మనవి చేస్తున్నాను. ఇది ప్రభుత్వంయొక్క జోక్యానికి పైనుంచి క్రిందివరకు అవకాశాలు కల్పిస్తుంది కాని విద్యావిధానం మార్చేటటువంటి సంతృప్తికరమైన బిల్లు కాదని మనవిచేస్తున్నాను. కనుక ఈ బిల్లు మీ ఉద్దేశాన్ని సాధించేదికాదు. మీ మనసులో ఉన్నప్పటికీ ప్రజలు అపార్థం చేసుకొని ఈ బిల్లుద్వారా ఇదివరకు ఉన్న బానిస విద్యను కంటిన్యూ చేస్తూ దానిని పూర్తిగా కేంద్రీకృతంచేసి ప్రభుత్వ చేతులలో పెట్టే ప్రయత్నం తప్ప ఇంకొకటి కాదని చెప్పి అనుకునే విధంగా ఉంది. నేను సూత్రప్రాయంగా ఉద్దేశాన్ని బలపరస్తూ ఈ బిల్లుయొక్క విధానాన్ని, ఈ బిల్లుయొక్క నిర్వచనాన్ని, బిల్లులో ఉన్న సెక్షన్సుయొక్క పద్ధతులను వ్యతిరేకిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Chairman :—The question is :

"That the Andhra Pradesh Commissionerate of Higher Education Bill, 1986 be passed."

The motion was adopted and the Bill was passed.

The House stands adjourned to meet again at 8-30 a.m. on 28th July, 1986.

(The House then stands adjourned till half past eight O' Clock on the Twenty-eighth day of Nineteen Eighty Six.)

x x x x